కె.మోర్‌గారి ఆయుర్వేద మహాభృంగరాజ తైలము
వెంట్రుకలనురాలనీయదు తలబాధలను నివారించును

ఆంధ్రపత్రిక

1895 నుంచి నిర్దుష్టమైన వజ్రములకొరకు
సురాజ్‌మల్స్
313, ESPLANADE, MADRAS-1

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 317 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 22-2-1958 Reg. No. M. 1118 8 పుటలు 7 నయాపైసలు

సర్వీస్ కమిషన్ నిర్ణయాలపై శాసనసభలో ప్రశ్నలు

భీమాసంస్థపెట్టుబడులపై ప్రభుత్వ విధానం

పార్లమెంటుకు సమర్పిస్తామని ప్రధాని నెహ్రూ వాగ్దానం

నెహ్రూ తీర్మానానికి లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: భవిష్యత్తులో పెట్టుబడులకు సంబంధించి ప్రభుత్వం ఒక విధానాన్ని రూపొందిస్తుందనీ, దానిని పార్లమెంటుకు నివేదిస్తామనీ చాగ్లానంఘ నివేదికపై లోక్‌సభలో జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ హామీ ఇచ్చారు. ఈ నివేదికపై శ్రీ నెహ్రూ ప్రతిపాదించిన తీర్మానాన్ని అత్యధికబలంతో లోక్‌సభ నేడు ఆమోదించింది.

ముంద్రా వాటాల బేరానికి కారకులైన ఉద్యోగులపై తగు చర్యలు జరుపుతామనీ, ఈ బేరం సాధారణ వ్యాపార పద్ధతుల్లో జరగలేదని ప్రభుత్వం భావిస్తోందనీ, భీమాసంస్థవంటి స్వతంత్ర సంస్థల ఏర్పాటులో చాగ్లా సంఘం చేసిన సూచనలను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తుందనీ శ్రీ నెహ్రూ ఈ తీర్మానంలో స్పష్టంచేశారు.

జాతీయ భీమాసంస్థ ప్రారంభంనాటికి అంతకంటే పెరిగిన పెట్టుబడుల విషయమై నివారణ జరపాలనీ, భీమాసంస్థవంటి స్వతంత్ర సంస్థల, ప్రభుత్వ సంస్థల నిర్వహణను పర్యవేక్షించేందుకు ఒక పార్లమెంటరీ స్థాయీ సంఘాన్ని ఏర్పాటుచేయాలని ప్రతిపక్షం ప్రతిపాదించిన సవరణ 60-208 ఓట్లు తేడాతో వీగిపోయింది.

జెస్సప్స్, రిథర్‌సన్ అండ్ క్రుడాస్ వంటి కంపెనీలలో జీవిత భీమాసంస్థ ద్వారా వాటాలు కొని, వీటి నిర్వహణలో అధిక బాధ్యతను ప్రభుత్వం వహించాలన్న సూచన చాలా బాగుందని శ్రీ నెహ్రూ అన్నారు.

(ఈ తీర్మానంపై జరిగిన చర్చ వేరుగా ప్రచురితమైంది. సం॥)

చర్చకు సమాధానం ఇస్తూ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు. "ఈ బేరానికి సంబంధించిన విషయంపై పూర్తిగాను, నిష్కపటంగాను చర్చ జరగడం చాలా బాగుంది. ముంద్రా చెడ్డదనీ, ఈ విషయం ప్రభుత్వంలోని వారికి, భీమాసంస్థకు, ప్రజలకు తెలుసునీ, అలాంటి సమయంలో ఈ బేరం ఎందుకనీ చాలామంది సభ్యులు అన్నారు. ఈ ప్రశ్నకు కొంతవరకూ సమాధానం ఇచ్చేందుకు ప్రయత్నిస్తాను. ఈ బేరానికి సంబంధించి అర్థంకాని విషయాలు ఎన్నో ఉన్నాయి. నిష్కపటంగా చెప్పాలంటే ఈ బేరం జరిగిన విధానం నాకేమీ అర్థంకాలేదు. ఈ బేరం మంచిది కాదన్న చాగ్లా సంఘం తీర్పును ఈ తీర్మానం ఆమోదిస్తోంది. శ్రీ ముంద్రా అవాంఛనీయమైన ప్రవర్తనగలవాడే కావచ్చు. కాని అంతమాత్రంచేత ఆయనకు ఆ సత్కీర్తి కంపెనీలతో వ్యవహరించకుండా ఉండవలసిన అవసరంలేదు. వచ్చిన చిక్కు అంతా ఇతర విషయాలవలనే శ్రీ ముంద్రాతో వ్యవహరిస్తున్నప్పుడు మరీ జాగ్రత్తగా ఉండాలి."

డాంగేసూచనకు హర్షం

"జెస్సప్స్ కంపెనీని ప్రభుత్వం స్వాధీనం చేసికోవాలని శ్రీ డాంగే సూచించారు; ఇదిపరిశీలన యోగ్యమైన సూచన మన దేశంలో జెస్సప్స్, రిథర్‌సన్ అండ్ క్రుడాస్ కంపెనీలు చాలా మంచివి; పైగా ముఖ్యమైనవి. ఎందువల్లనంటే అవి మన ప్రణాళికను అమలు జరపడానికి అవసరమైన పనిచేస్తున్నాయి. ఈ కంపెనీల నిర్వహణలో డెబ్బు తగలకుండా చూడవలసిఉంది. వీటిపై క్రమంగా అధిక ఆధిపత్యం పొందాలి. వీటిని ఒక్కసారిగా జాతీయం చేయవచ్చు. కాని అందుకు పరిహారం చెల్లించాలి. ఇది కొంచెం భారంగా ఉంటుంది. కాబట్టి, అధిక వాటాలు కొనడం ద్వారా ఆధిపత్యం పొందాలన్న సూచన బాగుంది. ఐతే ఈ వాటాలకు చెల్లించే ధర సబబుగా ఉండాలి; ఇతర విషయాలనుకూడా పరిశీలించాలి. ఐతే ఈ కంపెనీలను జాతీయం చేస్తున్నట్లుగా నేనేమీ చెప్పడంలేదు. అసలు ఏమి చేయాన్నది వేరుగా నిర్ణయం కావాలి. వాటాలు కొని, ఆధిపత్యం పొందాలన్న సూచన బాగుంది అని మాత్రం నేను అంటున్నాను."

"పెట్టుబడులకు ఒక విధానంఅంటూ లేదని విమర్శించారు. కాని ఇది నిజం కాదు. అసలు విధానం అనేది ఏమీ లేకుండా పెట్టుబడులు పెట్టడంలేదు. క్రమంగా ఇది ఒక రూపాన్ని దాలుస్తోంది. స్వతంత్ర సంస్థలలో ప్రభుత్వ జోక్యం కూడదని శ్రీ చాగ్లా తెలి

(2 వ పుట చూడుడు)

హట్టా, సుకర్నోల సమావేశం

2 గంటల పాటు దీర్ఘ సంప్రదింపులు

జకర్తా, ఫిబ్రవరి 21: ఇండోనీషియాలో ఏర్పడిన తీవ్రపరిస్థితిపై అధ్యక్షుడు శ్రీ సుకర్నో మాజీ ఉపాధ్యక్షుడు డా॥ హట్టాతో నేడు రెండు గంటల పాటు సంప్రదింపులు జరిపారు. ప్రస్తుతం దేశాన్ని ఎదుర్కొంటున్న పరిస్థితులను గురించి తాము చర్చించినట్లు శ్రీ సుకర్నో తెలిపారు. శ్రీ హట్టా గృహంలో వీరి సమావేశం జరిగింది. ఈ చర్చల అనంతరం శ్రీ సుకర్నో నవ్వుతూ బయటకు వచ్చారు. శ్రీ హట్టాతో కరచాలనం చేశారు.

ఇంకా సంప్రదింపులు జరుగుతాయా అన్న ప్రశ్నకు వేచి చూడవలసిందని శ్రీ సుకర్నో సమాధానం ఇచ్చారు.

రాజ్యాంగ అధ్యక్షునిగా వ్యవహరించవలసిందనీ, తాము నిర్ణయాలు తీసికొనే కొద్దిరోజులలో ఈ విషయం తేలవలసి ఉన్నదనీ శ్రీ సుకర్నోను నుద్దేశించి తిరుగుబాటు ప్రభుత్వ అధీనంలోని పాదంగ్ రేడియో ప్రకటించింది.

రైల్వే ప్రమాదాలపై లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: రైలు ప్రమాదాలపై చర్చ జరపటానికి త్వరలో ఒక తేదీ నిర్ణయిస్తానని, లోక్‌సభ సభాపతి శ్రీ మావలంకర్ అనంతశయనం అయ్యంగార్ చెప్పారు.

రైలు ప్రమాదాల విచారణ సంఘ నివేదిక ఆధారంగా యీ చర్చ జరుగుతుంది.

ఈజిప్టుపై సమితికి సూడాన్ ఫిర్యాదు

ఇథియోపియారాజు మధ్యవర్తిత్వానికి సూడాన్ వైముఖ్యం

న్యూయార్క్, ఫిబ్రవరి 21: ఈజిప్టుతో తమకు గల వివాదాన్ని పరిశీలించేందుకు భద్రతామండలి సమావేశాన్ని తక్షణమే ఏర్పాటుచేయవలసిందని సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్‌ను సూడాన్ కోరింది. ఈ సూడాన్ ఫిర్యాదును పరిశీలించేందుకు మండలి రేపు (భారత కాలమానం ప్రకారం రాత్రి 1-30) సమావేశం ఔతోంది.

ఈజిప్టు సూడాన్‌లమధ్య సరిహద్దు వివాదాన్నిగురించి మధ్యవర్తిత్వం నెరపుతానని ఇథియోపియారాజు తెలిపారనీ, కాని ఈ సూచనను సూడాన్ ఎలాంటి కారణాలు చెప్పకుండా నిరాకరించిందనీ ఈజిప్టు విదేశాంగశాఖ ప్రతినిధి నిన్న కైరోలో తెలిపారు.

సమితిలోని సూడాన్ శాశ్వత ప్రతినిధి యాకూబ్ ఓస్మాన్ సమితి కార్యదర్శి హామర్‌షెల్డ్‌ను కలిసికొని మండలి సమావేశాన్ని ఏర్పాటుచేయాలన్న లేఖను అందజేశారు. ఈ మాసం మండలి అధ్యక్షుడు శ్రీ సాబాలేవ్‌నుకూడా ఈయన కలిసికొంటారు. తమదేశంపై ఈజిప్టు జరిపిన "దురాక్రమణ"ను నిలిపివేసేందుకు మండలి తన పలుకుబడిని వినియోగించాలనీ, "శాంతికాముక దేశం"గా మండలికి తాము అభ్యర్థన చేస్తున్నామనీ సూడాన్ లేఖలో పేర్కొన్నారు. ఈ సరిహద్దు ప్రాంతంలో అసంఖ్యాకంగా ఈజిప్టు సైన్యాలను ఏర్పాటుచేస్తున్నదనీ, ఇది అక్రమమనీకూడా ఈ లేఖలో తెలిపారు.

ఈ లేఖను ఖార్టూంలో సూడాన్ ప్రభుత్వము, ఢిల్లీలోని సూడాన్ రాయబారి కూడా ప్రకటించారు.

ఇథియోపియాచక్రవర్తి హెయిలీసెలాసీ వివాదగ్రస్త ప్రాంతంలో ఉభయులూ ఎన్నికలు జరపరాదని సూచించినట్లు ఈజిప్టు విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు.

ఈజిప్టు దక్షిణ సరిహద్దులలో ఈజిప్టు సైన్యాలున్నాయనీ, ఇవి తమ ప్రాంతంలో ప్రవేశిస్తున్నాయని సూడాన్ చేసిన ఆరోపణను ఈజిప్టు ప్రభుత్వ ప్రతినిధి ఖండించారు. సరిహద్దు రక్షణదళాలు మాత్రమే అక్కడ ఉన్నాయనీ, అవి పదేండ్లుగా అక్కడే ఉంటున్నాయనీ కూడా ఈయన తెలిపారు.

సమితికి ఫిర్యాదు చేసే ముందు ఇలాంటి వివాదాలను పరిష్కరించే అరబ్ మండలిని కూడా సూడాన్ నిష్పక్షపాతం చేసిందని కైరోలో భావిస్తున్నారు. అధ్వాన్నపు పరిస్థితి ఏర్పడకుండా ఉండేందుకుగాను ఈ ప్రాంతంలో జనవాక్య నిర్వహణను ఈజిప్టు వాయిదా వేసి ఉండేదన్నారు.

మధ్యవర్తిత్వంపై నిర్ణయం చేసే ముందు ఈ వివాదాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్నానని అరబ్ మండలి కార్యదర్శి మహమ్మద్ అబ్దర్ ఖాలేక్ తెలిపారు.

ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్‌లోను మంత్రులతోను ఈ వివాదాన్ని గురించి చర్చించేందుకు కైరోకు వచ్చిన సూడాన్ విదేశాంగమంత్రి నిన్నరాత్రి స్వదేశానికి బయలు దేరారు.

సూడాన్ హద్దులో 50 మంది ఈజిప్టియనుల అరెస్టు

ఖార్టూం, ఫిబ్రవరి 21: సూడాన్ సరిహద్దులోని వాడి హాల్ఫాపద్ద సూడాన్‌కు చెందిన భాగంలో ఏభై మంది ఈజిప్టువారిని అరెస్టు చేశారని సూడాన్ సాంఘిక వ్యవహారాలమంత్రి ప్రకటించారు. ప్రయాణానుమతి పత్రాలు లేకుండా వీరు రాత్రి వేళ నదినిదాటి, సూడాన్‌లో ప్రవేశించడానికి ప్రయత్నించారని కూడా ఆయన తెలిపారు.

ఉద్యోగాలు నిరాకరిస్తే కారణాలు చెప్పించాలని సభ్యుల పట్టుదల

పరిశీలిస్తామని ముఖ్యమంత్రి హామీ

హైదరాబాదు, ఫిబ్రవరి 20: "ఆంధ్ర ప్రాంతంలో గుమాస్తా ఉద్యోగాలకు 1955 లో 6,064 మంది అభ్యర్థులు పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు హాజరైనారు; పరీక్ష ఋసుంగా వారివద్ద మొత్తం రు. 59,230 వసూలుచేశారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులలో మొత్తం 2,709 మందిని ఉద్యోగాలకు అర్హులుగా సర్వీస్ కమిషన్ ఎన్నిక చేసింది. 1-7-'57 వరకూ ఏయేశాఖలలో ఎంతెంతమందిని నియమించినదీ సమగ్రమైన సమాచారం అందగానే సభ్యులకు తెలియజేస్తాము"అని ఇవాళ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎ. నారాయణప్ప అడిగినప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సమాధానం చెప్పారు.

శ్రీ లచ్చన్న: కారణాలు చెప్పకుండా కొంతమంది అభ్యర్థులను తోసివేసి మరికొంతమందిని ఉద్యోగార్థులుగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్ణయిస్తోంది. ఉద్యోగ నియామకాలకు అర్హులుకారని నిర్ణయించడానికి కారణాలను పబ్లిక్ సర్వీస్ కమిషన్ వివరించే ఏర్పాటు చేస్తారా?

ముఖ్యమంత్రి: పేలాది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. సాధారణంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదిస్తూంటుంది. అనవసరమైనచోట్ల [illegible] కారణాలను వారిని అడగవచ్చు. వారి సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించవచ్చు. లేదా తోసివేయవచ్చు.

శ్రీ లచ్చన్న: ఉద్యోగార్థులుగా ఎన్నిక చెయ్యకపోవడానికి కారణాలను చెప్పకపోవడానికి కారణాలను చెప్పకపోవడానికి ఇదివరలో అడిగిన సందర్భాలు ఉన్నవా?

జ: రెండు సందర్భాలలో అడిగాము. మున్సిఫ్‌ల నియామకం సందర్భంలో అడిగాము. వేలకొలదీఉండే గుమాస్తాల నియామకం సందర్భంలో అట్లా అడిగే అవకాశంలేదు. తప్పు చేశారని తెలిస్తే అడుగుతాము. లేకపోతే అనవసరం. అవసరమైన సందర్భాలలో జోక్యం కలుగజేసుకుంటాము.

శ్రీ కోదండరామయ్య: ఎక్కువమందిని పరీక్షలకు పిలుస్తున్నారు. కొద్దిమందినే ఎన్నిక చేస్తున్నారు. ఎంతమందికి ఉద్యోగాలుంటవో, కొంచెం ఇంచుమించుగా అంతమందినే పరీక్షలకు పిలుస్తారా?

జ: అటువంటి నిబంధన ఏర్పాటు చెయ్యడానికి వీలుకాదు. దరఖాస్తులను అదుపులోపెట్టడం మంచిది కాదు. కొన్ని నిబంధనలున్నందువలనే దరఖాస్తులు అయిదారు వేలదాకానే ఉంటున్నవి. లేకపోతే అరవై డెబ్బై వేలదాకా ఉండేవి.

శ్రీ చంగల్వరాయనాయుడు: పరీక్షలలో ఉత్తీర్ణులయ్యే వారిపేర్లను ప్రకటిస్తే బాగుంటుంది. లేకపోతే ఉత్తీర్ణులయినవారుకూడా మళ్ళీ పరీక్షలకు హాజరుఅవుతున్నారు.

జ: ఉద్యోగార్థులుగా ఎన్నిక చేసిన అభ్యర్థులకు తెలియచేస్తారు. ఖాళీలు వచ్చినప్పుడు వారికి తెలియచేస్తారు. ఉత్తీర్ణులయినా ఉద్యోగం రాకపోవచ్చు. గుమాస్తా ఉద్యోగానికి పనికిరాని నిరాకరించినవారు డెప్యూటీ కలెక్టర్లు ఉద్యోగాలకు, సబ్ ఇన్‌స్పెక్టరు ఉద్యోగానికి పనికిరాని నిరాకరించిన అభ్యర్థులు డివిజనల్ పోలీసుగానో ఎన్నిక కావచ్చు.

శ్రీ అయ్యపురెడ్డి: కూర్కుల ప్రకారం ముందువెనుకల క్రోణిని నిర్ణయించి, అవచ్చిన కూర్కులప్రకారం ఉద్యోగాలను కేటాయిస్తే బాగుంటుంది. పరీక్షలోజాన ఏదైనా కారణంవల్ల పరీక్షగా రాయలేకపోయిన అభ్యర్థి అనర్హుడని తోసివెయ్యకుండా మూఖిక పరీక్షలు పెట్టి (స్వయంగా అభ్యర్థులు అధికారులను కలుసుకునే పద్ధతి) ఉద్యోగాలకు అభ్యర్థులను నిర్ణయించే పద్ధతి బాగుంటుందేమో ఆలోచిస్తారా?

జ: పెద్ద ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు ఉన్నవి. పేలాదిగాఉండే గుమాస్తాల ఉద్యోగాలకు ఆ పద్ధతి సాధ్యంకాదు.

శ్రీ లచ్చన్న: నూటికి 70 సందర్భాలలో అభ్యర్థులను నిరాకరిస్తున్నారు. అప్పూసప్పూ చేసుకుని రాని ఉద్యోగాలకోసం చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆయా ప్రాంతాలలోని కేంద్రాలలో ఈ పరీక్షలను ఏర్పాటు చేయిస్తారా? అభ్యర్థుల నిర్ణయంలో అన్యాయాలు జరుగుతున్నపనే అభ్యర్థులకు ఆ స్కోరు లేకుండా యే అభ్యర్థిని ఎందుకు నిరాకరిస్తున్నారో వివరంగా కారణాలను వ్రాసే ఏర్పాటు చేస్తారా?

జ:- ప్రాంతీయంగా పరీక్షలు ఇప్పుడు జరుగుతూనే ఉన్నవి. అన్యాయం జరిగిన సందర్భాలలో కారణాలను తెలుసుకునే అధికారం ప్రభుత్వానికి ఇప్పుడు ఉన్నది. కారణాలను తెలియచెయ్యడానికి వీలవుతుందో కాదో పరిశీలన చేయిస్తాము.

శ్రీ వేమయ్య:- ఇంటర్వ్యూలు అవసరం లేకుండా, ఇంటర్వ్యూలలో తెలుసుకునే అంశాలను కాగితాలపై వ్రాసే పద్ధతిలో తెలుసుకునే ఏర్పాటు చేయిస్తారా?

జ:- ఇంటర్వ్యూ ఉండితీరాలి. ఇంటర్వ్యూ ఉంటే శ్రీ వేమయ్యలాంటి వారికి అవకాశం ఉండక పోవచ్చు. ఒకరు ఇంటర్వ్యూ కావాలంటారు. ఒకరు వద్దుఅంటారు. అవసరమైన సందర్భాలలో ఇంటర్వ్యూ ఉంటుంది.

శ్రీ ఆంతోనిరెడ్డి:- అనంతపురం వారిని అదిలాబాదు జిల్లాకూ, ఒకరోస్తా వారిని మరో కోస్తాకూ వెయ్యకుండా ఎక్కడివారికి అక్కడే ఉద్యోగాలు లభించేట్లు చూస్తారా?

జ:- కింది ఉద్యోగుల సందర్భంలో ఎక్కడివారిని అక్కడే నియమిస్తున్నాము. పరిపాలనా సౌకర్యం, అవసరాల దృష్ట్యా గౌరవ సభ్యుని సూచనను [illegible]

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జ్యోతిష్కుడు

హైదరాబాదు, ఫిబ్రవరి 21: అధికారికంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ జ్యోతిష్కుని నియమించలేదని ఇవాళ్ళ శాసనసభలో శ్రీ ఎ. సి. శేషాద్రి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి డాక్టరు ఎ. సంజీవరెడ్డి సమాధానం చెప్పారు. అనధికారికంగా శ్రీ కళా వెంకట్రావు ప్రభుత్వ జ్యోతిష్కులని ఛలోక్తిగా ముఖ్యమంత్రి అన్నారు.

తెలంగాణా ప్రాంతంలో దావాలరుసుం హెచ్చింపు

ప్రతిపక్షీయులతో పాటు కాంగ్రెసు సభ్యుల నిశిత విమర్శ

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 21: ఆంధ్రలో అమలులో ఉన్న న్యాయస్థానాల వ్యాజ్యాల ఋసుం, దావాల విలువ చట్టాన్ని (ఆంధ్రప్రదేశ్ సవరణ) తెలంగాణా ప్రాంతానికి వర్తింపజేసే బిల్లునూ, బిల్లును ప్రతిపాదిస్తూ న్యాయశాఖ మంత్రి చేసిన ప్రసంగాన్ని సభలోని ఉభయపక్షాల సభ్యులూ, ముఖ్యంగా తెలంగాణా శాసనసభ్యులు నిశితంగా విమర్శించారు. ఈ సవరణ బిల్లును చట్టంగా శాసనసభ ఇవాళ్ళ ఆమోదించింది.

ఆజాద్‌కు ప్రమాదస్థితి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: మౌలానా అబుల్ కలాంఆజాద్ ఆరోగ్య పరిస్థితిలో ఉదయం కొంత అభివృద్ధి కనిపించినా, సాయంత్రం మళ్లీ విషమించింది. డాక్టరు బి. సి. రాయ్ ప్రత్యేక విమానంలో [illegible] మళ్లీ వచ్చారు. ఆజాద్‌ను పరీక్షించి ప్రమాదంగా ఉన్నట్లు వైద్యులు ప్రకటించారు.

19 వ తేదీనుంచి ఆయనకు ప్రాణవాయువు ఇస్తున్నారు.

దేశంలో అన్ని ప్రాంతాలనుంచీ ఆయన ఆరోగ్యాభివృద్ధి ఆకాంక్షిస్తూ తంతి వార్తలు వస్తున్నాయి.

రాష్ట్రపతి రాజేంద్రప్రసాదు, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ మొదలైనవారు మౌలానా ఆజాద్‌ను సందర్శించారు.

సభకు సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రాంతంలో అమలులో ఉంటున్న న్యాయస్థానాల వ్యాజ్యాల ఋసుం, దావాలవిలువచట్టాన్ని తెలంగాణాకు వర్తింపచేయడంతోపాటు, తెలంగాణాలో ఇంతవరకూ అమలులో ఉంటున్న హైదరాబాదు దావాల విలువ చట్టానికిబదులు ఈ సవరణబిల్లు అమలులోకి వస్తుంది.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత 1956 లో అమలులోకివచ్చిన న్యాయ [illegible] చట్టం రాష్ట్రంలో అంతవరకూ అమలులో ఉంటూవచ్చిన హైదరాబాదు న్యాయస్థానాలఋసుం, దావాలవిలువచట్టాన్ని తెలంగాణా ప్రాంతంలోనూ అమలులోఉంటూ వచ్చినవి. వీటన్నిటికీ బదులు మొత్తం రాష్ట్రంఅంతటికీ వర్తించే ఒకేఒకచట్టాన్ని రూపొందించడానికి ఇంకాకొంత వ్యవధిపడుతుంది కనుక ఆంధ్రప్రాంతంలో అమలులో ఉన్న చట్టాలను తెలంగాణాకు కూడా వర్తింపచెయ్యడానికి ఈసవరణబిల్లుఅవసరమైనదని బిల్లును సభలో ప్రతిపాదిస్తూ న్యాయశాఖ మంత్రి శ్రీ గ్రంథి వెంకటరెడ్డి నాయుడు చెప్పారు. తెలంగాణాలో అమలులో ఉన్న న్యాయస్థానాల ఋసుం, దావాల విలువను ఈ బిల్లు సవరిస్తోంది కనుక దావాల మన ప్రభుత్వం తగ్గుతుంది కాబట్టి దీనిని చట్టంగా ఆమోదించడం తెలంగాణా ప్రజలకే ప్రయోజనకరమని కూడా మంత్రి అన్నారు.

బిల్లునూ, మంత్రి ప్రసంగాన్నీ సభలోని కాంగ్రెసు సభ్యులూ, తిప్పితరులూ కూడా నిశితంగా విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుంచీ, ఆంధ్రప్రాంతంలోని చట్టాలను తెలంగాణాకు వర్తింప చేయడం ద్వారా తెలంగాణా ప్రజలపై పన్నులభారం ఎక్కువ చెయ్యడానికి ప్రయత్నిస్తూండడం దురదృష్టమని శ్రీ గోపాలరావు ఎక్బోటే అన్నారు.

బిల్లును ప్రజాభిప్రాయానికి లేదా కనీసం పరిశీలక సంఘానికి నివేదించవలసినదిగా శ్రీయుతులు బషరతుల్లా, వావిలాల గోపాలకృష్ణయ్యగారు కోరగా సభ నిరాకరించింది.

మునగాల ఆసుపత్రికి 9 నెలలుగా వైద్యుడులేడు

పంపడానికి ఎవరూ లేరని శాసనసభలో మంత్రి జవాబు

హైదరాబాదు, ఫిబ్రవరి 20: కృష్ణాజిల్లా మునగాలలోని ప్రభుత్వ ఆసుపత్రి 1957 మేనుంచీ డాక్టరు లేకుండానే పనిచేస్తోందని ఇవాళ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సంక్షేమశాఖమంత్రి శ్రీ డి. సంజీవయ్య చెప్పారు.

శ్రీ ఎమ్. రాజారాం అడిగిన ప్రశ్నకు మంత్రి ఇట్లా సమాధానం చెప్పారు: "అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మొత్తం 90 మంది ఉద్యోగులున్నారు. అవసర సమయాలలో పంపించేందుకు ప్రత్యేకంగా ఆ ఆసుపత్రిలో వైద్యులులేరు. 1956-57 లో ఆ ఆసుపత్రిలో మందులకోసం రు 67,104 వెచ్చించారు; 1957-58లో మందులకోసం రు 64 వేలు కేటాయించారు."

తగినంతమంది నర్సులు ఏ ఆసుపత్రికీ లభించడంలేదని ఈ ఇబ్బంది ఒక్క అనంతపురం ఆసుపత్రికి మాత్రమే సంబంధించినది కాదనీ ఈ సందర్భంలో వచ్చిన ఇతర ప్రశ్నలకు మంత్రి జవాబు చెప్పారు.

1957 మే నుంచీ కృష్ణాజిల్లా మునగాలలోని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టరు లేకుండానే పనిచేస్తోందని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అడిగిన ప్రశ్నకు సంక్షేమశాఖమంత్రి సమాధానంగా ఇంకా ఇట్లా అన్నారు: "ప్రస్తుతం ఆలూరు ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టరు ప్రకాశరావును మునగాల ఆసుపత్రికి బదిలీచేశారు. కానీ ఇప్పటి ఉద్యోగంనుంచి ఆయనను విడుదల చేసేందుకు డాక్టరు లేకపోయినందున మునగాలకు డాక్టరు ప్రకాశరావు వెళ్ళడానికి వీలుకాకపోయింది. తగినంతమంది డాక్టర్లు దొరక్కపోవడం వల్ల ఆ ఆసుపత్రికి ప్రత్యేకంగా డాక్టరును నియమించే వీలులేకపోయింది."

శ్రీ వెంకటేశ్వర్లు:—ఆ వూళ్ళో డాక్టరుకు ఇల్లు లేనందున అక్కడికి వెళ్లడానికి ఏ డాక్టరూ ముందుకు రావడంలేదని ప్రభుత్వానికి తెలుసా?

స: అయితే చాలా ఊళ్ళల్లో వైద్యులకు ఇళ్ళులేవు. లేనిచోట్ల అద్దె ఇళ్లల్లో ఉంటున్నారు. ఇల్లులేనందువల్ల డాక్టరు రావటంలేదనడం సరికాదు.

డాక్టరు ఎ. బి. నాగేశ్వరరావు:—జిల్లాలో ఉన్న రిజర్వు డాక్టరుపైనా మునగాలకు పంపిస్తారా?

స: అనంతపురంలో విడిడాక్టరెవరూ లేరని చెప్పారు.

సభాపతి: మునగాలమాట చెప్పండి.

జ: జిల్లా ప్రధాన కేంద్రాలలో రిజర్వులో ఉండవలసినంతమంది వైద్యులు లభించడంలేదనే సందర్భంలోనే అనంతపురం సంగతి చెప్పాను.

డాక్టరు ఎ. బి. నాగేశ్వరరావు:—కృష్ణాజిల్లాలోకూడా రిజర్వులోడాక్టరు లేడా?

జ: దానికి నేను ఇప్పుడు సమాధానం చెప్పలేను.

ధాన్యాలపై అమ్మకంపన్ను

కేంద్రం సూచనకు రాష్ట్రప్రభుత్వ నిరాకరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 21: 1956 లో కేంద్రప్రభుత్వం అమలులోకి తెచ్చిన అంతర్ రాష్ట్ర అమ్మకంపన్ను చట్టంనుంచి ఆహార ధాన్యాలను మినహాయించవచ్చునని రాష్ట్రప్రభుత్వానికి భారతప్రభుత్వంసూచించింది. ఆ సూచనను రాష్ట్రప్రభుత్వం పరిశీలించి, ఇట్లా మినహాయిస్తే చాలా ఆదాయాన్ని కోల్పోవలసివస్తుందికనుక ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో ఆవిధంగా కేంద్రప్రభుత్వ అంతర్ రాష్ట్ర అమ్మకం పన్ను చట్టంనుంచి ఆహార ధాన్యాలను మినహాయించడానికి వీలు లేదని భారతప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం తెలియజేసింది.

ఇవాళ్ళ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎస్. వేమయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆర్థిక మంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి ఈ సంగతి చెప్పారు.

ఆహారధాన్యాలపై అమ్మకంపన్నును మినహాయిస్తే రు 1 కోటి 58 లక్షల ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోవలసి వస్తుందని ఈ సందర్భంలో వచ్చిన ఇతర ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు.

అవినీతి నిరోధకశాఖ

కిందటి సంవత్సరం మార్చికి పూర్వం అవినీతి నిరోధక శాఖ ప్రత్యేకంగా వుండేది. ఆ తరువాత ఈ శాఖ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అధీనంలో నేరపరిశోధక శాఖలో భాగంగా పనిచేస్తే వీలుగా ఉంటుందని ప్రభుత్వం భావించి, కిందటి ఏప్రిల్ తేదీనుంచీ అవినీతి నిరోధకశాఖను నేరపరిశోధక శాఖలు కలిపివేసిందని శ్రీ బి. వి. శివయ్య ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు. చాలా ఖర్చవుతుంది కనుక ప్రత్యేకంగా అవినీతి నిరోధకశాఖను ఏర్పాటు చేయడం అనవసరమని ఇతర ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

అంధ్ర ప్రభుత్వ అప్పు 135½ కోట్లు

సాలీనా 7½ కోట్లు వడ్డీ చెల్లింపు

హైదరాబాదు, ఫిబ్రవరి 21: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 1956-57 ఆఖరుకురు 135.39 కోట్ల అప్పుఉన్నదని శాసనసభలోనిన్న శ్రీ ఎస్. వేమయ్యఅడిగినప్రశ్నకుఆర్థికమంత్రిడాక్టరుబెజవాడ గోపాలరెడ్డి సమాధానం చెప్పారు. ఈ అప్పునూనాదా, పింఛన్లతోసహా సాలీనా రు 7.5 కోట్లవడ్డీగా ప్రభుత్వం చెల్లిస్తోందని ఈసందర్భంలో వచ్చిన ఇతర ప్రశ్నలకు జవాబుచెప్పారు.

వడ్డీని తగ్గించడానికి భారతప్రభుత్వం ఒప్పుకోలేదని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి సమాధానం చెప్పారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడేనాటికి ప్రభుత్వఅప్పు రు 88 కోట్లని మంత్రి వివరించారు.

గంటల పంచాంగం

హేమలంబ సం॥ ఫాల్గున శు॥ చతుర్థి 1958 సం॥ ఫిబ్రవరి 22 శనివారం శు॥ చతుర్థీ పూర్తి. ఉ॥ గం॥ 6-41 వర్జ్యం 20-16 ల 22-5 వ.

శు॥ చతుర్థి ఫిబ్రవరి 23 ఆదివారం అ॥ చతుర్థి 7-7 తే వ 9-51 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరపరి యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి పేయకునికి
పరాయణము పరమధర్మ పథములు సెల్లన్
(మహాభారతము)

హేమలంబ సం॥ ఫాల్గున శు॥ చతుర్థి
శనివారం

అసన్సోల్ ప్రమాదం

అసన్సోల్ బొగ్గు గనులలో మొన్న బుధవారం రాత్రి జరిగిన ఘోర ప్రమాదానికి ఖేదపడని భారతీయుడు వుండడు. ఈ ప్రమాదం దాదాపు రెండు వందలమంది కార్మికుల ను పొట్టన పెట్టుకున్నట్లు ఇప్పటి వరకూ వచ్చినవార్తలు తెలియజేస్తున్నవి. ఇక్కడ ఇలాంటి ప్రమాదం జరగడానికి ఇది మొదటిసారికాదు. ఒక బొగ్గు గని హఠాత్తుగా జలమయమై పోయినందువల్ల రెండేళ్ల క్రితం కూడా పాతిక మందికిపైగా కార్మికులుదుర్మరణం పొందడం సంభవించింది.

జాతి మనుగడకు, పురోభివృద్ధికి బొగ్గు ఎంత ప్రాణప్రదమైన పరికరమో, దాని గనులలో పనిచేసే కార్మికుల పాలిటికి అంత ప్రాణాపాయకరమైన శ్రమగా తయారైనట్లు కన్పిస్తుంది. గనుల లోపల్ని వేల అడుగుల లోతున అహోరాత్రాలూ పని చేసే కార్మికులు పలురకాల ప్రమాదాలను తరుచూ ఎదుర్కోవలసి వస్తుంటుంది. ఈ ప్రమాదాలను ఎదుర్కోడానికి సిద్ధపడే పని చేస్తుంటారంటే వారి ధైర్యసాహసాలు ప్రశంసనీయమైనవి. మొన్న జరిగిన ఈ ప్రమాదానికి ఏదో బ్రహ్మాండమైన పేలుడు కారణమైనట్లు మాత్రమే తెలుస్తున్నది. సరిగా ఏపరిస్థితులలో, ఏఅనివార్యకారణాలవల్ల ఇది సంభవించిందో పూర్తి వివరాలు సమగ్రమైన విచారణానంతరం గాని వెల్లడి కావు. ఒక హైకోర్టు న్యాయమూర్తి అధ్వర్యాన పూర్తి విచారణ జరిపించదలచినట్లు, అందుకు కావలసిన ఏర్పాట్లన్నీ చేస్తున్నట్లు కేంద్ర కార్మికశాఖ సమంత్రి శ్రీ అబిద్ అలీ పార్లమెంటులో ప్రకటించారు. కార్మిక మంత్రి శ్రీ సంజీవ రెడ్డి అసన్సోల్ ప్రాంతానికి వెళ్లి పరిస్థితులను ఖుద్దున పరిశీలిస్తున్నారు; స్థానికఅధికారులతో సమాలోచనలు జరుపుతున్నారు. ఇదంతా మామూలుగా ప్రతి ప్రమాదం జరిగిన పిమ్మట కొనసాగేతంతే. దీని ఫలితంగా ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు కొంత పరిహారం లభ్యం కావచ్చు. మరణించిన కార్మికుల భార్యలకు, సంతానానికి నెలనెలా ధన సహాయం చేయదలచినట్లు బొగ్గు గనుల సంక్షేమశాఖ కమిషనర్ బ్రిగడీయర్ బాగ్‌సింగ్ ప్రకటిస్తున్నారు.

ఇంతమాత్రం చేత బొగ్గు గనుల కార్మికులకు అవసరమైన ప్రమాదరహిత పరిస్థితులు సమకూరగలవని చెప్పలేము.

బెంగాల్ బీహార్ సరిహద్దున వున్న ఈ అసన్సోల్ ప్రాంతం భావిభారతభాగ్యోన్నతికి రూపురేఖలు దిద్దనున్న ప్రముఖ పారిశ్రామిక మండలం. బొగ్గుగనులలోనూ, ఇతర పారిశ్రామిక కేంద్రాలలోనూ లక్షలాది కార్మికులు అనుదినం పని చేస్తుండే ఈ ప్రాంతంలో కార్మికుల యోగక్షేమాలకు, భద్రతకు సంబంధించిన కట్టుదిట్టమైన చర్యలను శ్రద్ధాసక్తులతో జరపవలసిన బాధ్యత అందరి మీదా వున్నది.

ముఖ్యంగా ప్రైవేట్ యాజమాన్యాన నడిచే గనులలో ఈ పరిస్థితులు ఇప్పుడు ఏ విధంగా వున్నవో ఏ విధమైన మార్పులు అవసరమో క్షుణ్ణంగా పరిశీలించడం ఎంతైనా అవసరం. శ్రేయోరాజ్య నిర్మాణాన్ని కాంక్షిస్తున్న కేంద్ర ప్రభుత్వం ఇందుకు శ్రద్ధ వహిస్తుందనే ఆశించవచ్చు.

"పోలీసు శాఖలో అవినీతి పెరగలేదు"

మంత్రి శ్రీ రంగారెడ్డి వివరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 21: "పోలీసు శాఖలో అవినీతి, సామర్థ్యలోపం ఎక్కువవుతున్న మాట నిజం కాదు. కనుక ఈ వ్యవహారాన్ని విచారించేందుకు ఒక సంఘాన్ని నియమించే ప్రస్తావనే లేదు." అని ఇవాళ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ టి. గోపాలకృష్ణ గుప్త అడిగిన ప్రశ్నకు అంతరంగిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కొండా వెంకటరంగా రెడ్డి చెప్పారు.

ఒక కాంగ్రెసు సభ్యుడు: మనము అలా అనుకోడం మనలను మనమే మోసపుచ్చుకోవడమే కదా! (ప్రతిపక్ష సభ్యుల హర్షధ్వానాలు.)

జవాబు: నేను చెప్పిన సమాధానం స్పష్టంగా ఉన్నది. సంఘాన్ని నియమించే ప్రశ్నే లేదు.

శ్రీ బసవమనయ్య: జోగి పేటకు మంత్రి వచ్చినప్పుడు, ఒకరు లంచం తీసుకున్నే ఒక సందర్భాన్ని మంత్రికి చెప్పాను. దానిసంగతి ఏమైనదీ?

సభాపతి: అది ప్రత్యేక విషయానికి సంబంధించినది.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు: మద్యనిషేధ శాఖలో అవినీతి లేదు అని అంటారా?

జ: సామాన్యంగా అన్ని శాఖలలోనూ ఉన్నంత అవినీతి పోలీసు శాఖలోనూ ఉన్నది. ఇందులో ప్రత్యేకంగా ఆదనంగా లేమీ లేదు. అపరాధం జరిగిన సందర్భాలను విచారించి శిక్షలను శిక్షిస్తున్నాము.

ప్రశ్న: అయితే ప్రతిశాఖలోనూ అవినీతి ఉన్నది కనుక ఈ శాఖలో దర్యాప్తు తీసుకోనవసరం లేదంటారా?

సభాపతి: పెరుగుతున్న అవినీతి లేదు అన్నారు మంత్రిగారు. (నవ్వు.)

సృష్ట్యాదినుంచీ ఈ అవినీతి ఉన్నదనీ ప్రళయం వచ్చేదాకా కూడా ఉంటుందని తమ అభిప్రాయమనీ శ్రీ ఎమ్. సత్యనారాయణరాజు ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు.

తెలంగాణా అడవుల్లో మొహువా వసూలు

నిలుపుచేస్తూ ప్రభుత్వ వుత్తర్వు

హైదరాబాదు ఫిబ్రవరి 20: తెలంగాణా ప్రాంతంలో అటవీశాఖ ఆధీనంలోని అడవుల్లో 'మొహువా' వసూలును, రామన ఏలను రెండు సంవత్సరాల వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిలుపుదలచేసింది. ఈ చర్యవలన గిరిజనులు ఉచితంగా, యథేచ్ఛగా గడ్డిని మందలెళ్ళను వాడుకోవచ్చును. ఈ సౌకర్యాన్ని మళ్లా పొడిగించే విషయం ఈలోగా పున: పరిశీలన చేస్తారు.

భీమాసంస్థ సిబ్బంది సహాయనిరాకరణ

వచ్చేనెల ప్రారంభంలో నెహ్రూ సంప్రదింపులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: సహాయనిరాకరణోద్యమాన్ని ప్రారంభిస్తామంటున్న జీవిత భీమా సంస్థ ఉద్యోగులను వచ్చే నెల ప్రారంభంలో కలిసి కొంటానని లోక్ సభలో శ్రీ నెహ్రూ ప్రకటించారు. ఈ విషయాన్ని ఉద్యోగులతో సంప్రదిద్దామనుకొంటున్నానని ఒక ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. ఉద్యోగుల కోర్కెలను పరిష్కరించడంలో సంస్థ యాజమాన్యం ఇంతవరకూ తీసికొన్న చర్యలను వివరిస్తూ ఒక నివేదికను ఆర్థికశాఖ ఉపమంత్రి లోక్ సభముందు ఉంచారు.

ట్యునీషియాలోని ఫ్రెంచి వాణిజ్య ప్రతినిధుల బహిష్కరణ

పరిస్థితి విషమిస్తున్నదని బ్రిటన్ అమెరికాలకు హెచ్చరిక

ట్యూనిస్, ఫిబ్రవరి 20: ట్యునీషియాలో ఉన్న అయిదుగురు ఫ్రెంచి ప్రభుత్వ వాణిజ్య ప్రతినిధులను ట్యునీషియా ప్రభుత్వం ఈ రోజున వారి కార్యాలయాలనుంచి వెడల గడిపినది.

ఫ్రాన్స్, ట్యునీషియాల మధ్య వివాదం పరిస్థితి విషమిస్తున్నదని ట్యునీషియా ప్రభుత్వం చేసు బ్రిటన్, అమెరికా దేశాలకు తెలియపరచినది.

ఫ్రెంచి వాణిజ్య ప్రతినిధుల కార్యాలయాలు మెజెబ్ అల్ బాబ్, సాక్ అల్ అర్బా, కెఫ్ గేబ్స్, గఫ్సాలలో ఉన్నవి. వారిని వారి కార్యాలయాలనుంచి బలవంతంగా వెళ్ళగొట్టి, పోలీసుల కాపలాతో ట్యూనిస్‌కు తీసుకొని రావడానికి ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసినది. మెజెబ్ అల్ బాబ్, సాక్ అల్ అర్బాలలోని కౌన్సల్స్‌ను పోలీసులు అప్పుడే ట్యూనిస్‌కు తీసుకొని వచ్చారు. తతిమ్మా కౌన్సల్స్ ఈ రాత్రి ప్లాక్స్‌లో గడిపి రేపు ట్యూనిస్ చేరుకొనడానికి ప్రభుత్వం అనుమతించినది.

ఈ కార్యాలయాలు అన్నిటినీ మూసివేయాలని ట్యునీషియా ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వు చేసినది. కాని ఫ్రెంచి ప్రభుత్వ ఆదేశాల ననుసరించి వాణిజ్య ప్రతినిధులు వాటిని ఇంతవరకు మూసివేయలేదు. ఇది సవాలుగా పరిగణిస్తున్నట్లు ట్యునీషియా అధ్యక్షుడు శ్రీ హబీబ్ బూర్గీబా బ్రిటన్, అమెరికాల రాయబారులకు తెలియపరచారు.

ఫ్రాన్స్, ట్యునీషియాల మధ్య సంబంధాలు ఇంకా చెడుతున్న సంగతి, ట్యునీషియాలో పరిస్థితి విషమిస్తున్న సంగతి బ్రిటన్, అమెరికాల ప్రభుత్వాలకు తెలియపరచమనిఆదేశాళాల రాయబారులను కోరినట్లు ట్యునీషియా విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు.

దక్షిణట్యునీషియాలోని రెమడాలో గతరాత్రి జరిగిన సంఘటనలు చాలా తీవ్రమైనవని వారితో చెప్పినట్లు ఆయన సూచించారు. రెమడాలో ఫ్రెంచి సైనికులు ముగ్గురు పౌనికాధికారులను ఎత్తుకొనిపోయి చేటి ఉదయం వరకు తమ శిబిరంలో నిర్బంధించి ఉంటారు.

ఇది అంతర్జాతీయ న్యాయానికి విరుద్ధమని విదేశాంగ మంత్రి శ్రీ మొకద్దం బ్రిటన్ అమెరికాల రాయబారులతో చెప్పారు.

ఈ సందర్భంలో ఫ్రెంచి ఛార్జి డి అఫైర్స్ శ్రీ జీన్‌పయరీ చెవార్డ్‌ను విదేశాంగశాఖకు రప్పించి ట్యునీషియా ప్రభుత్వ నిరసన తెలుపుతూ ఆయనకు ఒక లేఖ అందజేశారు.

రెమడా విమానాశ్రయం వద్ద బాంబుప్రేలి ఒక జీప్ నాశనమైనదని ఇద్దరు ఫ్రెంచి సైనికులకు గాయాలు తగిలినవని ఆ విషయంలో ప్రశ్నించే నిమిత్తం స్థానికాధికారులను శిబిరానికి తీసుకొని వెళ్ళారని ఫ్రెంచి వారు చెబుతున్నారు.

పెట్టుబడుల పై ప్రభుత్వ విధానం

(1 వ పుట తరువాయి)

పారు. సంస్థ అధ్యక్షుని నియామకానికి సంబంధించి చాగ్లా సంఘం చేసిన రెండవ సూచనను ప్రభుత్వం ఆమోదించేదీ, లేనిదీ ఇప్పుడే చెప్పలేను. ప్రభుత్వోద్యోగులను సంస్థ అధ్యక్షునిగా నియమించినప్పుడు ఆ ఉద్యోగి సంస్థపట్ల విధేయుడుగా ఉండాలన్న శ్రీ చాగ్లా సూచనతో నేను ఆమోదిస్తున్నాను. ప్రభుత్వం ఇచ్చే ఆదేశాలు వ్రాతపూర్వకంగా ఉండాలన్న సూచననుకూడా ఆమోదిస్తున్నాను. వ్యక్తిగతంగా బాధ్యత లేకపోయినా, ప్రభుత్వ విధానానికి సంబంధించిన ఏ విషయానికైనా మంత్రి బాధ్యత వహించాలన్నసూత్రం ఉంది. ఐతే కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మాత్రం ఆ బాధ్యత వహించవలసిన పనిలేదు. ఐతే దీనివల్ల అంతిగా భేదం ఉండదు. యథార్థాల ఆధారంగా ఈ విషయాన్ని నిర్ణయించాలి. పాలసీ దార్లకు లాభకరంగానే భీమాసంస్థ నిధులను ఉపయోగించాలని చాగ్లా సంఘం కాలుగవ సూత్రంగా పేర్కొంది. ఈ నిధులను ఎప్పుడూ జాతీయ శ్రేయస్సుదృష్ట్యానే ఉపయోగిస్తామని మాట యివ్వడానికి సిద్ధంగా ఉన్నాను. పోతే, తన క్రింది ఉద్యోగులకు మంత్రి పూర్తి బాధ్యతవహించాలని ఐదవ సూత్రంలో పేర్కొన్నారు. స్థూలంగా ఇది యథార్థమే. కాని ఇది నూటికి నూరుపాళ్లు పరిపూర్ణమే అని నా మట్టుకు నాకే సంతృప్తిగా లేదు. చట్టం 27 ఎ. విభాగాన్ని తక్షణమే భీమాసంస్థకు వర్తింపజేయాలనే సూత్రం ఉంది. పరిదిద్దబడిన ఈ విభాగాన్ని భీమా సంస్థ అవతరించడంతో తనకు తానే వర్తింపచేసికొంది. ఐతే ఈ విభాగాన్ని ముంద్రా కేసులో మాత్రం వర్తింపచేయలేదు. ఈ విభాగంలో పేర్కొన్నట్లుగా మంచి సంస్థలలో 15% వాటాలకన్నా అధికంగా భీమా సంస్థ ఎందుకు తీసుకోకూడదో వ్యక్తిగతంగా నాకేమీ కారణం కనిపించడం లేదు."

భీమాసంస్థ పెట్టుబడి విధానంపై నిర్ణయానికి రావాలి. ఐతే ఇది క్లిష్టమైనదేమీ కాదు. ప్రభుత్వం త్వరలోనే ఈ విధానాన్ని రూపొందిస్తుంది. అవసరమని భావిస్తే ఈ విధానాన్ని పూర్తిగా సభ చర్చించవచ్చు. విచారణతో సన్నిహితసంబంధగల ఉద్యోగులకు సంబంధించి తీర్మానం రెండవ భాగంలో ఉంది. వారి ప్రవర్తన పై కూడా సమంజసమైన విధానం విచారణ జరగాలి. భీమాసంస్థకు పూర్తి స్వాతంత్ర్యం ఉన్నదనే విషయం నిజమే. కాని ప్రారంభదశలో వీటికి సహాయం అవసరం. (ప్రభుత్వ) తోడ్పాటును ఈ సహాయంగా కూడా చూడవచ్చు. పెద్ద సమస్యలు వచ్చినప్పుడు ఈ సంస్థలను పూర్తిగా ప్రభుత్వం వదలిపెట్టగలదా? ప్రభుత్వ కార్యదర్శిగాను, సంస్థ అధ్యక్షునిగాను ఒకే వ్యక్తిని ఉంచడం తప్పు అనే విషయాన్ని అంగీకరిస్తున్నాను. ఆర్థిక వ్యవహారాలకు, లెక్కలకు సంబంధించి రెండు ప్రత్యేకశాఖలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది.

తమ తీర్మానాన్ని ఆమోదించవలసిందని కోరుతూ, శ్రీ నెహ్రూ ఉపన్యాసం ముగించారు.

శ్రీ సంజీవ రెడ్డి కుమార్తె వివాహం

హైదరాబాదు, ఫిబ్రవరి 21: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టరు నీలం సంజీవరెడ్డి తమ జ్యేష్ఠ పుత్రిక చి॥నా॥ నిర్మలను కర్నూలు వాస్తవ్యులు శ్రీ చల్లా రామిరెడ్డి పుత్రుడు చి॥ రామభూపాలు రెడ్డికి ఇచ్చి, ముఖ్యమంత్రి నివాసం "గ్రీన్‌లాండ్స్"లో ఇవాళ ఉదయం వైభవంగా వివాహం జరిపారు. వధూవరులను ఆశీర్వదిస్తూ రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్, ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, ఉపరాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్, అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్, ఇతర రాష్ట్రాల మంత్రులూ, గవర్నర్లూ, కేంద్ర మంత్రులూ సందేశాలను పంపించారు.

ముఖ్యమంత్రి నివాసం ఆవరణలో ప్రత్యేకంగా నిర్మించి, రమ్యంగా అలంకరించిన కళ్యాణ మండపంలో వేదోక్తంగా వివాహం జరిగింది. వివాహానికి ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమ్‌సేన్ సచార్, ఆయన భార్య, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పలగాని చంద్రారెడ్డి, ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, మంత్రులు శ్రీయుతులు కొండా వెంకటరంగారెడ్డి, తెన్నేటి విశ్వనాథం, కళావెంకట్రావు, జోగిసేపల్లి పరవస్తు నరసింగరావు, దామోదరం సంజీవయ్య, వల్లూరి బసవరాజు, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, బలుసు ప్రభాకర పట్టాభిరామారావు, మెహదీ నవాజ్, గ్రంథి వెంకటరెడ్డినాయుడు, కాసు బ్రహ్మానందరెడ్డి, మందుముల నరసింగరావు, అనగాని భగవంతరావు గారలూ, మదరాసు మంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం, న్యాయమూర్తులు శ్రీయుతులు కొండమంట ఉమామహేశ్వరం, కందా భీమశంకరం, పెనుమర్తి సత్యనారాయణరాజు, ఎన్. డి. కృష్ణారావు, ఎ. శ్రీనివాసాచారి, పింగళి జగన్మోహనరెడ్డి, మనోహర ప్రసాదు, పి. ఓబిరెడ్డి, ఎ. రంగనాథంచెట్టి, అన్నారీ గారలూ, అడ్వొకేట్ జనరల్ శ్రీ దువ్వూరి వరదరాజు ఆంధ్ర పత్రిక సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్, బొబ్బిలిరాజా, అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ డి. సదాశివరెడ్డి, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. గోవిందరాజులునాయుడు, కేంద్ర ప్రభుత్వ రక్షణశాఖ కార్యదర్శి శ్రీ ఓబుళంపల్లి పుల్లారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రధానకార్యదర్శి శ్రీ ఎమ్. పి. పాయ్, ప్రణాళికలశాఖ కార్యదర్శి శ్రీ సి. పరసింహం, పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ ఎమ్. వెంకటరమణనాయుడు, శాసనసభ ప్రతిపక్షనాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీయుతులు ఆర్. బి. రామకృష్ణరాజు, నాదిలాల గోపాలకృష్ణయ్య, హైదరాబాదు నగరపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ బి. కిషన్‌లాల్, సికింద్రాబాదు నగరపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ అన్నం విశ్వనాథరావు, శ్రీయుతులు కల్లూరు సుబ్బారావు, మంతెన వెంకట్రాజు, ఎ. సి. సుబ్బారెడ్డి, తెల్లాకుల జాలయ్య, మరుపిళ్ళ చిట్టి, మేదూరి నాగేశ్వరరావు, ఎ. చిదంబరరెడ్డి, టి. రామచంద్రారెడ్డి, పార్లమెంటు సభ్యుడు శ్రీ నాగిరెడ్డి, దేవాదాయ ధర్మాదాయాలశాఖ కమిషనరు శ్రీ పైడి లక్ష్మయ్య ప్రభృతులు కూడా వివాహానికి వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

తిరుపతి వాస్తవ్యుడు శ్రీ సదాశివరెడ్డి వధూవరులకు పద్య పంచరత్నాలు సమర్పించారు. అతిథులకు చందనతాంబూలాలు, పండూ ఇచ్చారు.

భూగర్భ వాయువువల్లనే ప్రమాదం జరిగింది

చినకూరిగని ప్రేలుడు కారణాలపై గనుల శాఖ ఉద్యోగి వివరణ

మృతుల కుటుంబాలకు రెండేళ్ల పాటు భరణాలు

అసన్‌సాల్, ఫిబ్రవరి 20: ఇక్కడికి నైఋతిదిశగా 10 మైళ్ళ దూరంలోఉన్న చినకూరి బొగ్గుగనిలో భూగర్భ వాయువు, బొగ్గురజను సంయోగమువల్లనే గత రాత్రి అలాంటి ఘోరప్రమాదం సంభవించిందని భారత ప్రభుత్వ గనులశాఖ చీఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యస్. యస్. గృవాల్ చెప్పారు. ఈ బొగ్గుగనిఉన్నప్రాంతం భూగర్భవాయువుకు పేరు మోసిందని వీరన్నారు.

దేశంఅంతటికీ యిది అత్యుత్తమమైన బొగ్గుగని. నిమిషానికి 240 ఘనపుటడుగులగాలి లభించటానికి యిందులో ఏర్పాట్లు ఉన్నాయి. ఈ గనిలో 19 వందలమంది పనివారు ఉన్నారు. వీరిలో 18వందల మంది లోపల గనిలో పనిచేస్తారు.

మరణించిన వారిలో 64మంది ఉత్తర ప్రదేశ్ లోని గోరఖ్ పూర్ వారు. మిగతావారు బీహార్, మధ్యప్రదేశ్, పంజాబ్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్ లోని యితర ప్రాంతాలకు చెందినవారు.

మృతుల కుటుంబాలకు భరణాలు

ఈ ప్రమాదంలో మృతిజెందిన కార్మికుల భార్యలకు నెలకు 10 రూపాయిల చొప్పున రెండేళ్లవరకు, వీరి కుటుంబాలలోని పిల్లలకు, బిడ్డకు 5 రూపాయిల వంతున మూడేళ్ల వరకు ప్రభుత్వం భరణాలు యిస్తుందని కేంద్ర బొగ్గుగనుల సంక్షేమశాఖ కమిషనర్ బ్రిగేడియర్ బాగ్ సింగ్ వెల్లడించారు.

మరణించిన వారి సంఖ్య 182

ప్రమాదం సంభవించిన సమయంలో గనిలో 196మంది కార్మికులు పని చేస్తున్నారు. సహాయ బృందాలు 17 మందిని పైకి తీసుకొని రాగలిగినప్పటికి వీరిలో ముగ్గురు యీ పాయంత్రం ఆస్పత్రిలో మరణించారు. ఇంతవరకు మొత్తం 182మంది కార్మికులుమరణించి ఉంటారని భావిస్తున్నారు.

సహాయదళాల వారు లోపలికి వెళ్ళి దిగబడిపోయిన కార్మికులను రక్షించటానికి తగు పాచికాలం లేకపోవటం వల్లను, ఆ పరిస్థితుల్లో లోపల ఎవరూ జీవించి ఉండే అవకాశాలు కనిపించవందువల్లను, గనిని యినుకతో మూసివేయాలని, ఇంజనీర్లు ఈ ఉదయం నిశ్చయించారు. కాని యీ పరిపూర్తి చేసిన రెండుగంటల్లోనే మధ్యాహ్నం 11.30 కు రెండుసార్లు బ్రహ్మాండమైన పేలుళ్ళు సంభవించి, ఆ ప్రాంతాన్ని యావత్తూ దద్దరిల్ల జేసినా, గని ముఖ తలాన్ని ఎగరగొట్టి వేశాయి.

గనిని మూసివేసే కార్యక్రమం

ఈ పరిస్థితుల్లో లోపదారివాగ్నిని ముందు ఆర్పివేసేందుకు గనిని ముందు జలమయం చేసి, పిమ్మట యినుక కూరాలని వీరు అభిప్రాయ పడ్డారు.

ఈ కార్యక్రమం రాత్రివరకు గూడా యింకా సాగుతునే ఉన్నది. అయినా గనిముఖాల నుండా నల్లని పొగలు వెడలుతూ, మళ్లీ ఎప్పుడు పేలుడు సంభవిస్తుందోనని అదురుగా ఉంది.

అయిదుగురికి మాత్రం ప్రథమ చికిత్సచేసి యిళ్ళకు పంపివేశారు. ఇంకా ఆస్పత్రిలో ఉన్న తొమ్మిది మందిలో యిద్దరి పరిస్థితి ఆందోళన కలిగిస్తున్నది.

పశ్చిమబెంగాల్ శాసనసభ సానుభూతి

ఈగని ప్రమాదంలో మరణించిన వారి స్మారకార్థం పశ్చిమబెంగాల్ శాసనసభ రెండునిముషాలసేపు మౌనం పాటించింది. ప్రమాద వివరాలను, ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్, సభకు నివేదించారు.

1935 లో అచ్చంగా యిదేవిధమైన పరిస్థితుల్లో పాయిడీ బొగుగనిలోగూడా పేలుడు సంభవించి 208 మంది కార్మికులు మృతి జెందారు. ప్రస్తుతం ప్రమాదం జరిగిన ప్రదేశానికి యిది సరిగా మైలుదూరంలోఉంది. 1954లో మధ్య ప్రదేశ్ లోని పరాసియావద్ద గని జలమయమైన కారణంగా 65 మంది మరణించారు. 1956 లో గూడా బరాధెమాగనిలో నీరు ప్రవేశించి 28 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు.

ఈచినకురీగని ముఖం యింకా పొగలు గక్కుతూనే ఉన్నది. ఈ పొగలు రెండువందల అడుగుల ఎత్తున లేస్తున్నాయి. మరణించిన కార్మికుల తాలూకు బంధువులు, గని కార్యాలయాల చుట్టూ మూగుతున్నారు. ఈ కార్యాలయాలు గనిముఖానికి రెండు వందలజాలు ఉండీ లేకుండా ఉన్నాయి. ఇంకా ప్రేలుళ్ళు సంభవించవచ్చునే అదురు ఉన్నందువల్ల అందరినీ ఉద్యోగులు, బాగా దూరంలో ఉంచుతున్నారు.

ఈ ప్రదేశమంతా భయంకర నిశ్శబ్దంతో తాండవిస్తున్నది. గనిని మూసివేయటానికి యినుకపంపుతున్న శకటాల సవ్వడిమాత్రం స్వల్పంగా వినబడుతున్నది.

రాష్ట్ర గవర్నర్ సంతాపం

కలకత్తా, ఫిబ్రవరి 20: చినకురీ బొగ్గుగని ప్రమాదంతమకు తీవ్ర సంతాపాన్ని కలిగించిందని, తెలుపుతూ మృతుల కుటుంబాలకు తమ సానుభూతి అందచేయునలసినదిగా రాష్ట్ర గవర్నర్ శ్రీమతి పద్మజానాయుడు ఒక తంతి వార్త పంపారు.

ప్రత్యేక విమానంలో శ్రీ నందా ఆగమనం

అసన్‌సాల్, ఫిబ్రవరి 20: కేంద్ర కార్మికమంత్రి శ్రీ నందాలాల్ ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో వచ్చారు. వచ్చీ రాగటంతోనే ప్రమాదంజరిగిన ప్రదేశానికి వెళ్ళి భారతగనుల శాఖ చీఫ్ ఇన్‌స్పెక్టర్ బెంగాల్ బొగ్గు సంస్థకు చెందిన గనుల చీఫ్ ఇంజనీర్, చినకురీగని యజమానులు, తదితర ప్రభుత్వోద్యోగులతో వీరు చర్చలు జరిపారు. తరువాత ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న వారితో గూడా మాట్లాడారు.

దేశంలో సంభవించినగని ప్రమాదాలలో యిది అత్యంతదారుణమైందనీ, యీ గనిని మిక్కిలి కట్టుదిట్టంగా నిర్వహిస్తూ వచ్చినప్పటికీ యింతటి ప్రమాదం సంభవించినందుకు, తమకు మరీ బాధగా ఉన్నదనీ పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ శ్రీ నందా తెలియజేశారు. ఈ గనిని క్రిందటి సంవత్సరం 18 సార్లు తనిఖీ చేశారని, వీటిలో మూడుసార్లు మా శాఖ తరఫున రాత్రులు తనిఖీ జరగాయనీ అన్నారు.

ఈ గని భూగర్భవాయుప్రాంతంలో ఉన్నందువల్ల, దీనిని పని చేయించటం ప్రమాదకరమన్నారు. విచారణసంఘం, వీలైనంత త్వరలో పని ప్రారంభించాలని కేంద్రమంత్రి తెలిపారు.

బొగ్గుగనుల సంక్షేమమండలి మృతుల కుటుంబాలకు, పందరూపాయల చొప్పున మంజూరు చేసిందంటూ, యీ మొత్తాలను అప్పుడే చెల్లించటం ఆరంభమైందని గూడా తెలియజేశాడు.

ఈ గనిని మూసివేయటంవల్ల నిరుద్యోగులయ్యే కార్మికులకు వేరేపని చూపించటం సమస్యే నన్నారు.

శ్రీ నందా ఝారియాలోని కేంద్ర భారా గనిని గూడా సందర్శించి యీరాత్రి 23 కు తిరిగి ఢిల్లీవెళ్తారు. భారా గనిలో గూడా యివాళ ప్రమాదం సంభవించింది.

ఈ గనిని రెండు వారాలలోగా తెరవటం జరగదని తెలుస్తున్నది.

ప్రత్యక్ష సాక్షికథనం

"పేలుడు సంభవించిన తరుణంలో గనిలో 2200 అడుగుల లోతున పని చేస్తున్న జాగేశ్వర్ పర్వత్ అనే ఒక కార్మికుడు ఆస్పత్రిలో పి. టి. ఐ. విలేఖరితో ఇట్లా చెప్పాడు.

'ఆ సమయంలో నేను, మరో కార్మికుడు యిద్దరం, ఒక ట్రాలీని నెడుతున్నాము.

'ఇంతలో అకస్మాత్తుగా తీవ్రదుమారం ఒకటి రేగి మమ్మల్ని యిద్దరిని క్రోనీ వేసింది. ఏంజరిగిందని అరిచి అడిగాను. కాని సమాధానం రాలేదు.

తర్వాత ఉక్కిరిబిక్కిరై పోతుందేమోనని అనిపించింది. ఈ పరిస్థితులు బద్దలౌతే వేమోనని భయపడ్డాను. ఆతరువాత ఏం జరిగిందీ ఆస్పత్రికి వచ్చేవరకు నాకు స్మృతిలేదు.

కేంద్ర భారాగని జలమయమై 23మంది మృతి

ధన్‌బాద్, ఫిబ్రవరి20: ఇక్కడికి 20 మైళ్ళ దూరంలోని కేంద్ర భారాగని 50 అడుగుల లోతు నీటిలో మునిగిపోయిన ఫలితంగా 23 మంది మరణించి ఉంటారని అనుకుంటున్నారు.

ఈ నీటిని తోడివేయటానికి కొన్ని వారాలు పడుతుందని భావిస్తున్నారు.

ఆంధ్రలో మురికిగూడెముల నిర్మూలన కార్యక్రమం

ప్రణాళికలో 77 లక్షల కేటాయింపు: ఇప్పటికి నాలుగు పథకాలే ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: మురికిగూడెముల నిర్మూలనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిన పథకాలలో కేంద్రప్రభుత్వం ఇంతవరకు నాలుగు పథకాలను ఆమోదించినట్లు కేంద్ర మంత్రి శ్రీ కె. సి. రెడ్డి లోక్‌సభకు తెలియజేశారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో ఈ కార్యక్రమం నిమిత్తం రు 77 లక్షలు ఇవ్వదలచామనీ ఇంతవరకు అప్పుగా రు 77 వేలు ఇవ్వటం జరిగిందని కూడా శ్రీ రెడ్డి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నుండి ఫిబ్రవరి 12 తేదీవరకు 8 పథకాలు అందాయి. దీనిక్రింద 1335 ప్లాట్లకు 586 చిన్న ఇళ్లకు ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అందవా ప్రకారం ఈ కార్యక్రమానికి రు 40,89,900 లు ఖర్చు అవుతుందని" కూడా మంత్రి తెలియజేశారు.

14 రాష్ట్రాలనుండి మురికిగూడెముల నిర్మూలనకు 124 పథకాలు అందాయనీ, ద్వితీయ ప్రణాళికా కాలంలో రు 11 కోట్ల 13 లక్షల 70 వేలు ఇవ

ఆంధ్రప్రదేశ్ సమాజవికాస కార్యకర్తల సదస్సు

[ఫిబ్రవరి, 22]

[ఆంధ్రపత్రిక ప్రత్యేకానుబంధం]

ప్రణాళిక విజయం ప్రజల విజయమే

సమాజవికాస కార్యక్రమం-సమీక్ష

రచయిత:
శ్రీ వి. బి. రాజు
ప్రణాళికాభివృద్ధిశాఖా మంత్రి

మనకు స్వరాజ్యమైతే సిద్ధించింది. కాని అది సు—రాజ్యంగా మనకు ప్రాప్తించలేదు. పరాయి పరిపాలనలో కొన్ని మంచి పనులు జరగలేదని కాదు. కాని సామ్రాజ్యవాద ధోరణిలోనే ఆర్థిక దోపిడీ అనేది చేరు తిన్నుకొని వున్నది. రోడ్లు, పంటకాలువలు, కాల్వలు, స్కూళ్లు, ఆసుపత్రులు, రైల్వే వగైరాలు ఏర్పడినవి. ఇవన్నీ ముఖ్యంగా స్వదేశాభ్యుదయానికి కాదు. విదేశ సంపదను పెంపొందించడానికి. పారిశ్రామిక దేశమైన ఇంగ్లండుకు మనదేశం, ముడి పదార్థాలను సప్లయిచేసే గిడ్డంగిగా వుండేది. దాస్యంలోని మూలతత్త్వం ఇది.

కాబట్టే మనకు రాజకీయ స్వాతంత్ర్యం ఒక విధంగా దారిద్ర్యంతోనే వచ్చింది. దేశం పారిశ్రామికంగా వెనుకబడి యుండుటయేగాక, దాని ఆదాయాత్తు అయిన వ్యవసాయ రంగంకూడ కృశించిపోయింది. పూర్వపు ఆర్థికవ్యవస్థను ఆయువు పట్టుగావున్న గ్రామాలు బాలబరకు క్షీణించి పోయినప్పటికి, గ్రామీణ ప్రజానీకానికి జీవితపు ఉత్తమ ధర్మాలను నిరంతరం ప్రబోధించే సాంస్కృతికవ్యవస్థ దెబ్బతిన్నది. ఈ విధంగా భౌతిక, ఆధ్యాత్మిక పటుత్వం కోల్పోయిన వారసత్వం మనకు ప్రాప్తించింది.

గ్రామీణ వ్యవస్థ

మన గ్రామం అంటే ఏదో కొన్ని వందల, వేల జన సమూహం మాత్రమే కాదు. ఆవనరాన్నింటినీ అక్కడక్కడే స్థానికంగా తీర్చుకలిగిన ఏదో ఒకానొక స్వయంపోషక వ్యవస్థే కాదు. అలాగే, ఆనాటి గ్రామస్థులు కేవలం నిరాడంబరులు మాత్రమే కాదు. పంటచేరువు మంచినీళ్లి చెరువు, చిన్నచిన్న అంగళ్లు కాలెనిసి, వడ్రంగి, పురోహితుడు, కుండీతుడు, రైతు, వ్యాపారి, పండితులు, పుజ్యులు-ఇవన్నీ కేవలం ఒకానొక చక్కని స్వయంపోషకమైన వ్యవస్థకే కాదు నిదర్శనాలు. వీటి వెనకన్నీ జీవిత పరామర్శం వీటన్నిటి వెనక ఉన్నవి. ఒక్కమాటలో చెప్పాలంటే భౌతికాధ్యాత్మిక విషయములకు సమన్వయంగా వుండేది గ్రామజీవితం. పరిపూర్ణం అనికాదు. దాని అంతర్లీన తత్త్వం అటి సమన్వయాన్ని ఆధారం చేసుకొని వుండేది. రచ్చ సావిడి పాఠశాల కేంద్రంగా వుంటే, చిన్నదో పెద్దదో దేవాలయం ఆధ్యాత్మికకేంద్రంగా ఉండేది. ఇలా ప్రజలందరునూ-తరతమ భేదాలున్నప్పటికి-ఒకసమష్టిభావానికి పటివుండేది పల్లె.

లోపాలు లేకపోలేదు

ఇందులో లోపాలు లేనే లేవని కాదు. అంతా నిర్దుష్టంగా ఉందని కాదు. కాని విదేశప్రభావం ఈవ్యవస్థలోని మంచిని గుర్తించి, లోపాలను సవరించుకోవానికి పూనుకోలేదు. ఆర్థికంగా వ్యవసాయానికి, పరిశ్రమలకు మధ్య ఎంత దూరమున్నదో అలాగే జారిపోలేదు. కాని దానిని నేటి అంతరాతీయ సుస్థిరావస్థద్వారా అనుభవం చేయాలి.

వ్యక్తి, సంఘం, జాతి, ప్రకృతి వనరులు, ప్రపంచం వీటన్నిటినీ సామరస్యంతో, ఐకమత్యంతో పట్టి పుంచదగిన లక్ష్యాలు, దృక్పథాలు, మనకు లేకపోలేదు. పైన ఉదహరించినవాటిని నేటి నినాదాలుగా తీసుకోవచ్చు.

విజృంభించినది జాతిమనస్తత్త్వం

కాబట్టి సు-రాజ్యంగా రాని స్వరాజ్యాన్ని మళ్ళీ శ్రేయోరాజ్యంగా నిర్మించుకోటం మన ముఖ్య కర్తవ్యం-వ్యవసాయం, పల్లె పరిశ్రమలు, చేతిపనులు, పెద్దపరిశ్రమలు, విద్య, వైద్యం, విజ్ఞానం.....అన్ని రంగాల్లోను పునర్నిర్మాణం విజృంభించాలి.

వయస్సుకు చాలపెద్దది దేశం. కాని కాలపు వజ్రాలూ కాలకు మొక్కబోని నిత్యయౌవనం ఉన్న దేశం ఇది. అనేక మూఢాభిప్రాయాలు పెనవేసుకొని పోయివున్నవి. కాని అజ్ఞానపుగాలి వీనుయకు అదిలోని జ్ఞానదీపం ఈ దేశం. వైవిధ్యం విభేదాల అడ్డుగోడలు లేకపోలేదు. భిన్నత్వాలపంపుచిత్తత్వంలో విభిన్నం కాని ఏకత్వం, ఐక్యం పైపలికే దేశంఇది. భౌతికంగా, ఆధ్యాత్మికంగా పెద్దికలలు చేయడమే దేనికి లేకపోలేదు. కాని అతివాదాలను అదిమిపట్టి, వారి సమన్వయానికి జీవితాన్ని ప్రతిబింబంగా చేసే సమగ్రసంస్కృతి మనది.

దేశం కేవలం ఒక భూఖండంగా మాత్రమే కాక సంఘం కేవలం ఒక గుంపుగానే కాక, ఒక మహోన్నత మానవ సంస్కృతికి సజీవ ప్రతినిధి కావాలంటే దేశంలోని అన్ని ప్రాంతాలలోను, సంఘంలోని యావన్మంది ఈ పునర్నిర్మాణంలో పాల్గొనేటట్లు చేయాలి. భుజబలాన్ని, బుద్ధి పనితనాన్ని, ప్రకృతి వనరులను ఆర్థిక శక్తిని సమర్థ్యాన్ని ఉపయోగించాలి. దేశం కాలం, దాన్ని సరిగా సాగుచేసుకొని, దివ్యమైన పంటలను పండించుకోవాలి. అందుకు అన్నిశక్తులను, అందరి శక్తులను కాడికి బోధించాలి. అప్పుడే యావత్తు దేశమూ, యావన్మంది ప్రజలూ, ఒక ఆధికశక్తిగా రూపొంది ఎప్పటికప్పుడు మనుష్యుడు సిద్ధించుకోలేక విఫలుడవుతున్న పరిపూర్ణ సమాజాన్ని, ఉత్తమ సమాజాన్ని, ఉత్తమ సంస్కృతిని ఏర్పరుచుకో గలుగుతాడు.



సామర్లకోటలోని కోళ్లపెంపకం సమూనా కేంద్రం.

అందుకే ప్రణాళిక

ఇలా వివిధ శక్తులను ఏకలక్ష్యానికి సమకూర్చేదే మన ప్రణాళిక. పైన వివరించినదంతా మన ప్రణాళిక తత్త్వం. కేవలం పొలాల్లో ఎక్కువ పంటలు పండించటం, ఎక్కువ కర్మాగారాలను కట్టడం...వగైరా భౌతిక నిర్మాణమే కాదు. ఈ భౌతిక వనరుల సాంఘిక వినియోగం ద్వారా దేశం వ్యక్తంచేయ వలసినవిశిష్టమైన, ఉత్తేజితదృక్పథమే ప్రణాళిక పరమావధి. పిల్లవాడికి అన్నం పెట్టి, బట్టకట్టి, ఆరోగ్యం కాపాడి చదువు చెప్పిస్తాం. ఎందుకు ఇదంతా? వాడు ఆదర్శమానవుడు కావాలని. పరిణామంలో తండ్రికన్న ఒక మెట్టు పైకి రావాలని. అదీ పరమావధి. అలాగే దేశానికీ. ఇదంతా మానవుల నేటి చైతన్యంలోని లోపాలను తొలగించి, సరిదిద్ది ప్రకృతిలోంచి పుట్టుకొస్తున్న కొత్తశక్తులతో పాటు, తమ లోంచి కూడా మరొక చైతన్యస్థాయిని, లోపరహితమైన స్థాయిని రూపొందించుకోవడానికే. సుఖప్రదమైన శారీరక జీవనంలో పాటు, శాంతిసౌఖ్యములనుతీ ఉన్నతమన సత్తాన్నికూడా సిద్ధించుకోవాలి. అవాదిగా మనదేశ సాంప్రదాయమే ఇది.

అందుకే మనం ఏర్పచుకోవలసిన ఆర్థిక వ్యవస్థను "సోషలిజం" పద్ధతుల ప్రకారం నిర్మించుకోవడానికి పూనుకున్నాం. దేశంలో ప్రవహించే సంపద్వాహిని ప్రజలందరకూ అందుబాటులో ఉండేట్టు వాటికి సన్నిహితంగా ప్రవహించాలి. దీనికి సోషలిసు వ్యవస్థ అనువైనది. ఏప్రాయి కొప్రాయిలో పెద్దనదినుంచికాల్వలుతివ్వి,అందరి జీవన క్షేత్రాల్లోకి ఐశ్వర్య జలాలను ప్రవహింపజేస్తుంది. నిజానికి మానవ దారిద్ర్యానికి కారణం ప్రకృతి సంపద కాదు. పంపకం పూర్వంకన్న నేడు శాస్త్రీయ విధానాలమూలంగా ప్రకృతి సంపద ఎంతో హెచ్చింది. ఈ సాంఘిక ఐశ్వర్యంవ్యక్తిజీవితంగా పరిణమించకపోతే, మానవజాతి మొత్తం మీద చైతన్య పరిణామంలో కేవల జీవితస్థాయినుండి మరొక స్థాయికి పెకి పోలేదు. అనగా, ఆర్థిక నిర్మాణంలోని లోపాలు మన జాతి శ్రేయస్సుకీ, పురోగమనానికీ దెబ్బ. సంఘానికి కుపయోగపడని ఐశ్వర్యం. కఠోరమైన దారిద్ర్యం-ఈ రెండూ రాహు కేతువుల్లా జీవితేజస్సుకు అడ్డురాకూడదు.

రాజకీయంగా మనది ప్రజాస్వామ్యం. దీని ఆర్థిక పర్యవసానం నిజానికి సోషలిజమే. ఇందుకు సాధనం ప్రణాళిక. అయితే ఇదంతా శాంతి సహకారాలతో జరగాలి. ఈ సందర్భంలోనే అవాదిగా ఉత్తమంగా ఎంచుతున్న సత్యం, అహింస, సహకారం, శాంతి, సుమతి,-ఈ ధర్మాలను మనం మర్చిపోకూడదు.

దేశంలో రెండవ ప్రణాళిక అమలు జరుగుతోంది. మన రాష్ట్రంలోనుజరుగుతోంది. నిజానికి ముక్కోటి ఆంధ్రులకు సంబంధించినంతవరకు ఈ రెండవ ప్రణాళికే, వారి సమగ్రమైన మొదటి ప్రణాళిక అని చెప్పవచ్చు. మొదటి ప్రణాళిక నాటికి ఆంధ్రప్రాంతం మద్రాసు రాష్ట్రంలో, తెలంగాణా ప్రాంతం హైదరాబాదు రాష్ట్రంలోనూ ఉండి. రెండు ప్రాంతాలు ఏకమై, ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడిన తరువాతి రెండవ ప్రణాళిక తయారుచేయబడినది. కాబట్టి మన అందరి అవసరాలను, వస్తువులను ఎంచి కార్యక్రమాలను నమ గ్రంగా నిర్దేశించుకొన్న ప్రణాళిక ఈ రెండవ ప్రణాళిక.

గ్రామాల్లోనే పునర్జన్మ

దేశ జీవితాన్ని వికాసవంతం చేయాలంటే జాతి మనస్తత్త్వం వేరుపోవడానికి ఇంకా సజీవంగా ఉన్న గ్రామ జీవితాన్ని ఉద్ధరించాలి. సంఖ్యదృష్ట్యా నూటికి ఎనభైమంది గ్రామాల్లోనే నివసిస్తున్నారనే విషయం ఒక్కటేకాదు ఇందుకు కారణం. ప్రపంచంలోని ప్రతిదేశానికీ ఒక వ్యక్తిత్వము నేది ఉన్నది. ఆ వ్యక్తిత్వం ప్రజల్లో పాతుకొని పోయి వుంటుంది. ఒక దేశం పతనావస్థలోంచి మళ్లీ తనను తాను ఉద్ధరించుకున్నప్పుడు, దబ్బతిని, కొంత భిన్నమైన ఈ వ్యక్తిత్వాన్ని మర్చిపోకూడదు. వ్యక్తిత్వంలోని మంచి అంశాలను మళ్లీ దాపాదం చేసుకోవాలి. నవరీతులకు, పూర్వతత్త్వానికి ఈవిధంగా సమన్వయం ఏర్పడుతుంది. జాతిజీవితం ఏకప్రవాహంగా ఉంటుంది. ఈ చారిత్రక సత్యాన్ని గుర్తుంచుకొని, దేశ నిర్మాణానికి గ్రామాల్లోనే పూనుకుంటున్నాం. జీవితానికి పరమార్థమనేది ఏదోఉన్నది అనే స్పృహ ఎక్కువగా గ్రామాల్లోనే ఉంటుంది. ఎందుకంటే, పూర్వం మన సంస్కృతి అంతా గ్రామాల్లో అల్లుకుపోయింది. నేటివరకు బస్తీలాపాడు అంతా ముఖ్యములు కావు. కాబట్టి, జాతి మనస్తత్త్వాన్ని దులిపి, మేలుకొలిపి మళ్లీ సత్యసిద్ధివైపు నడిపించాలంటే పల్లెలనే పట్టిపూజాలి. లక్షలాది నిరక్షరాస్యుల హృదయాలలో గల శాంతి సహకార సమతా ధర్మాల జిజ్ఞాసను ఆచరణను రగల్చాలి. నవయుగపు పిలుపుకు పల్లెలు ప్రతిధ్వనం చేయాలి. "పల్లెలు ప్రాణంతో ఉంటేనే దేశం సజీవంగా వుంటుందని" గాంధీజీ ఊరికే అనలేదు. ఆర్థికంగా సాంస్కృతికంగా విజృంభిణ మరల గ్రామాల్లోనే తలెత్తాలి. పల్లెల్లో పడుకొని ఉన్నది దేశపు ఆత్మ.

ఏ ఉద్యమమైనా సరే, పల్లెల్లోకి చొచ్చుకు పోయినప్పుడే, అది జయప్రద మవుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతస్థితి

మన ఆంధ్రప్రదేశ్ ఒకవిధంగా మిగతా దేశంకన్నా కూడా మరింత గ్రామీణం. కాబట్టే మన ప్రణాళిక గ్రామసీమవైపు మరింత మొగ్గుతుంది. క్రింది అంకెలు ఈ విషయాన్ని సుస్పష్టం చేస్తాయి.

మనగ్రామాలు ...	26,450
బస్తీలు, నగరాలు...	293
పల్లెజనాభా ...	2,58,21,679
మొత్తం జనాభా...	3,12,60,133

ఆర్థికంగా కూడా నేటికి గ్రామాలే దేశాన్ని పోషిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ మొత్తం ఆదాయంలో వ్యవసాయం. చిన్నవృత్తులు వీరివంతు నూటికి 68 పాళ్లు.

కాబట్టిజనాభాదృష్ట్యాఆర్థికదృష్ట్యా గ్రామసీమదే ఎక్కువ ప్రాముఖ్యం. ఎట్టి అభివృద్ధి అయినప్పటికి ముందు దాని ప్రభావం గ్రామసీమమీద పడితేనే సమాజమూ ముందుకు పోతుంది. సంపదా పెరుగుతుంది. ప్రణాళికకు పల్లెకీలకం అనడంలో ఆశ్చర్యం లేదు.

సమాజ వికాస ఉద్యమం

ప్రణాళిక అంతా ఒక యెత్తు. అందులో మళ్ళీ సమాజవికాస కార్యక్రమం ఒక్కదానికి ఒక యెత్తు. నిజానికి ప్రణాళికా కార్యక్రమాలన్నిటికి ఇదే కీలకం. లక్షలాది గ్రామాలను విస్తృతాత్మకంగా మార్పు చేసివైచే సమాజ వికాస ఉద్యమం 1952 అక్టోబరు రెండవ తేదిన ప్రారంభింపబడింది. ఆంధ్రలో కాకినాడ, పెద్దాపురం, కర్నూలు,కడప కొల్వ, తెలంగాణాలో నైజామ్ సాగర్, ములుగ్ ప్రాంతాల్లో కమ్యూనిటీ ప్రాజెక్టులు ఆరంభింపబడినవి. ఆనాడు వేసినవిత్తు నేటికి మహావృక్షమై రాష్ట్రమంతటా శాఖోపశాఖలు వ్యాపించినవి. ఇప్పుడు మొత్తం 185 బ్లాకులున్నవి. అన్ని జిల్లాల్లోను కలిపి ఈ ఉద్యమపు పందేశం, దాని తత్త్వము, లక్ష్యాలు,గ్రామీణ పునర్నిర్మాణంలోని వివిధాంశాలు వేలాది గ్రామాల్లోకి వ్యాపించి చొచ్చుకు పోయింది. రెండవ పంచవర్ష ప్రణాళిక చివరకు రాష్ట్రమంతటా ఈ కార్యక్రమం అమలు జరుపబడుతుంది. ఈ ఉద్యమంలో నేడు పని చేస్తున్నవారు-అధికారులు, అనధికారులు-లక్షలమంది ఉన్నారు. ఈ కార్యక్రమం నిజానికి పెద్ద ఉద్యమంగా పరిణమించింది. మన పంచవర్ష ప్రణాళికల విజయాన్ని సాధించే బలీయమైనశక్తి ఉన్నది దీనికి.

ఆర్థిక వనరులు

ఉద్యమపుబలం ప్రధానంగా ప్రజల్లో ఉంది. పల్లెల్లో నివసించే నిరాడంబర ప్రజలు, దాని దీర్ఘత్వం ఉన్నవారు. వారందరి ఉమ్మడి సొత్తు పేదరికం. ప్రభుత్వం ఆర్థిక సహాయంతో వారికి తోడ్పడాలి. రెండవ పంచవర్ష ప్రణాళికలో మన రాష్ట్ర ప్రభుత్వం సమాజాభివృద్ధి కార్యక్రమాలకు రూపాయలు ఒక చెయ్యి ఐదువందల ముప్పదితొమ్మిది లక్షలను కేటాయించింది. రు 1,044 లక్షలు ఆంధ్రకు, రూ. 494 లక్షలు తెలంగాణ మనకు. ఎంత పేదరికంలో ఉన్నామనకు చేతనయినంత కొయకష్టం రూపంలోనూ, రొక్కం రూపంలోనూ విరాళంగా ఇవ్వటంలో ప్రజలు వెనకబడి ఉండలేరు. ఏదయినా ఒక లక్ష్యాన్ని అర్థంచేసుకొని, దానిపట్ల నమ్మకం కలిగితే వారు చేయగల్గినది ఎంతగా ఉండగలదో అనేదానికి ఇది నిదర్శనం.

ఉద్యమ విజయం

కార్యక్రమాలను ప్రజలెంతగా ప్రభుత్వానిది, రెండవది ప్రజలది. నేటికి శాఖోపశాఖలలో జయప్రదం చేసింది, అంకెల వివరాల చేస్తున్న పనికి లక్ష్యం ఒక్కటే. పోషణ

(4 వ పేజీ చూడుడు)



వరంగల్లుజిల్లా నర్సంపేట సమీపంలోని వెలుబల్లి గ్రామానికి చెందిన ఒక కోయ కుటుంబం.



భీమడోలు బ్లాకుకు చెందిన గంగన్నగూడెంలో గ్రాండ్ ట్రంకురోడ్డు.

గ్రామసీమ మేల్కొన్నది!

ముఖ్యమంత్రి శుభాకాంక్ష

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈక్రింది సందేశ మిచ్చారు:



"దేశమంతా ప్రణాళికా కార్యక్రమాలలో కోలాహలంగా ఉన్నది. సమాజాభివృద్ధి కార్యక్రమం క్రమేపీ వేగం హెచ్చుతోంది. గ్రామసీమ మేల్కొన్నది. ఉన్నత జీవన ప్రమాణాలను సిద్ధించుకోవాలనే ఉత్సాహం, పట్టుదలఅధికమవుతున్నవి. కార్యరంగంలో అధికారులూ, అనధికారులూ శ్రేయోరాజ్యస్థాపనకై పోటీపడుతున్నారు. అందరమూకలసి ముందుకు సాగిపోవాలి."

"మానవ సంఘ నిర్మాణంలో భారతదేశం సాధిస్తున్న శాంతియుత పరిణామం అటు ప్రజాస్వామిక దేశాలనూ, ఇటు సోషలిస్టుదేశాలనూ ఆకర్షిస్తోంది. సమాజాభివృద్ధి అనే పేరులోనే మన లక్ష్యం సుస్పష్టమవుతోంది. ఏదోఒక వర్గశ్రేయస్సుకాదు, వర్గకలహమూ కాదు మన లక్ష్యమూ, విధానమూ. ప్రజలందరి శ్రేయస్సు మన లక్ష్యం. సహకారం మన విధానం."

"దేశంలో శాంతియుతంగా ఏర్పడే సోషలిస్టు సమాజం విశ్వమానవ చరిత్రలో సాటిలేనిది. ఇది సఫలం కావడానికి సమాజాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలే నిర్వహించుకోవాలి. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ముందంజ వెయ్యాలి. అధికారులూ, అనధికారులూ అరమరలు లేకుండా దేశశ్రేయస్సుకై కార్యరంగంలో పాటుపడాలి. పోటీ పడాలి. ఈ గోష్ఠి క్రియారంగంలోని సమన్వయలకు సరయిన పరిష్కారాలను సూచించగలదని ఆశిస్తున్నాను.

తం."

పట్టికవలన తెలుసుకొనవచ్చు. అయితే ఒక కొత్త మానవ సంఘాన్ని నిర్మించటమే ఈ ఉద్యమ ప్రథమ లక్ష్యం అనేది గుర్తించుకోవాలి. అందులో ఒక భాగమే ఈ అభివృద్ధి. ఈ కార్యక్రమాల అభివృద్ధికి అవతల మరొక ముఖ్య విషయం ఉంది. మన పరమ లక్ష్యానికి అది యింకొక్క ముఖ్యం. ప్రజానీకపు కొత్త ఆశలు, ఆశయాలు, భావాలు, కొత్త దృక్పథం, కొత్త వ్యక్తిత్వం - వీటన్నిటికి సంబంధించిన మానసిక వికాసం. ఈ ఆధ్యాత్మిక ప్రాతిపదికపై నిర్మితం అవ్వాలి సోషలిస్టు సమాజ నిర్మాణం. క్రియారంగాల్లోని భౌతికాభివృద్ధి ఒక లక్ష్యానికి సాధనం. మన లక్షిల ప్రజలకు నేటి నాగరిక జీవితావకాశాలను అందుబాటులోకి తేవటం, వారు వారి స్వశక్తితో లేచి నిలబడడం, జీవితంలో వికాసవంతంగాపురోగమించడం-ఇదీ లక్ష్యం. ఈ వివిధ కార్యక్రమాలు స్వతంత్ర భారత ప్రభుత్వ వ్యవస్థకు రాజ్యాధికారులయిన ప్రజలకు మధ్య భాగస్వామ్యాన్ని సిద్ధింపచేసి ఉభయులనూ ఏకంచేసేవి. చిన్న పల్లెటూరు కూడా రాజధానిలో సుసంఘటితం అయి వుంటుంది. దూరదూరాన ఉండే నిబ్బంది, ఇప్పుడు గ్రామస్థులలో భుజాలకు భుజాలు రాసుకుంటున్నారు. పని చేస్తున్న ప్రతి రెండు చేతులలో ఒకటి ప్రభుత్వానిది, రెండవది ప్రజలది. నేటికి శాఖోపశాఖలలో లిస్టు సమాజాన్ని ప్రజాస్వామిక స్థాపించుకొనటం.

ఈ ఉద్యమపు కొన్ని ముఖ్య లక్ష్యాలు

1. గ్రామస్థుల దృక్పథంలో మార్పు తేవటం.

2. శాస్త్రీయ విధానాలను-వ్యవసాయం వగైరా వివిధరంగాలలో అవలంభించి, ఆర్థికస్థాయిని అభివృద్ధి చేసుకునేట్టు చేయటం.

3. పునర్నిర్మాణ కార్యక్రమాన్ని గ్రామస్థులే నిర్వహించుకో గలిగేట్టు తగిన గ్రామనాయకులను రూపొందించటం.

4. గ్రామపరిశ్రమలను అభివృద్ధిచేసి తద్వారా జీవనోపాధులను ఎక్కువ చేయటం.

5. స్త్రీలు కూడా ముందుకు వచ్చి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం.

6. గ్రామస్థులు స్వయం కృషిని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించటం.

ఈ ఉద్యమం తొలిసారి దేశంలో 1952 లో ప్రారంభించబడింది.

మొదటి ప్రణాళిక కాలంలో ఆంధ్రలో ఈ ఉద్యమం క్రింద రోడ్లు, కాయకష్టం వగైరా రూపాల్లో రు. లక్షలు విరాళంగా ఇచ్చారు. ప్రత్యేకం రు. 80 లక్షలు ఖర్చు పెట్టి 1952 లో చేయబడిన విత్తు మొలకలు నేటికి శాఖోపశాఖలలో

ప్రణాళిక విజయం ప్రజల విజయమే

[3 వ పుట తరువాయి]

మంతటా వ్యాపిస్తుంది. ఇప్పుడు నాలు రకాల బ్లాకులు పనిచేస్తున్నవి. జాతీయ విస్తరణ, సమాజాభివృద్ధి తీవ్రానంతర, కక్షాలార్థక బ్లాకులు, ఒక్కొక్కదానిని గురించి వరసగా విస్తరిద్దాం:—

జాతీయ విస్తరణ

బ్లాకుల్లో ఎప్పుడూ పనిజరుగుతూనే వుంటుంది. క్రమంగా రాష్ట్రమంతటా వ్యాపిస్తుంది. రూ. 4 లక్షల మొత్తం ఈ బ్లాకులో మూడేండ్ల గడువులో అభివృద్ధి కార్యక్రమాలపై ఖర్చు చేయబడుతూ వుంటుంది. ఈ కార్యక్రమాల్లో వాటికేటాయింపులు దిగువ ఉదహరింపబడినవి.

కార్యక్రమం	రూ. లు. లక్షలలో
1. వ్యవసాయ, పశుపోషణ, ప్రదర్శిన పరికరాలు.	0.10
2. నీటి పారుదల, బంజరు భూముల బాగుచేత, గట్లు వేయటం వగైరా, భూ పా ర దు ణతో సహా...	4.00
కార్యక్రమం	రూ. లు లక్షలలో
1. నీటిపారుదల, బంజరు భూమి బాగుచేత	0.75
2. ఆరోగ్యం, గ్రామీణ పారిశుద్ధ్యం	0.40
3. విద్య	0.40
4. సాంఘిక విద్య	0.20
5. రవాణా రహదారులువగైరా	0.30
6. గృహ నిర్మాణం, సిబ్బందికి గృహ వసతి	0.60
7. బ్లాకు సిబ్బంది, రవాణా పరికరాలు, ఆఫీసు, విత్తనాలవాట్లు సమాచార కేంద్రం	1.35
	4.00

* * *

3. ఆరోగ్యం, గ్రామీణ పారిశుద్ధ్యం	1.15
4. విద్య	0.70
5. సాంఘిక విద్య	0.70
6. రవాణా రహదారులు వగైరా	1.00
7. గ్రామీణ పరిశ్రమలు, వృత్తులు కళలు, చేతిపనులూ	0.50
8. గృహ నిర్మాణం, సిబ్బంది గృహవసతి	1.00
9. ప్రాజెక్టు ఆఫీసు, విత్తనాల కొట్టు, సమాచార కేంద్రం వగయిరా	2.85
	7.90

అభివృద్ధి అనంతరం బ్లాకు

సమాజాభివృద్ధి బ్లాకుల కాలపరిమితి ముగిశాక వాటిని అభివృద్ధి అనంతర బ్లాకులుగా మారుస్తారు. వీటిలో కూడా [illegible] పని జరుగుతుంది. ఈ [illegible] యేడాదికి కేటాయింపులు— [illegible]000 రూపాయలు.

[illegible] కార్యక్రమాలలో ప్రజల [illegible] మొత్తం పని విలువలో [illegible]టు రెండుపాళ్లుంటుంది. మిగతా [illegible]డు సంవత్సరాల్లో నాలుగింట [illegible]డుపాళ్లు వుంటుంది. సమాజాభివృద్ధి బ్లాకుల స్థాయిలో జరిగిన పనులను ఈ బ్లాకు స్థాయిలో నిర్వహిస్తూవుంటారు.

ఈ బ్లాకులో పనిచేసే సిబ్బంది.

ఉ. బ్లాకు అభివృద్ధి అధికారి...	1
విస్తరణ ఉద్యోగులు	
వ్యవసాయం, పశుపోషణ, సహకారం, పట్టె పరిశ్రమలు, పంచాయితీలు, ఆరోగ్య పారిశుద్ధ్యాలను గురించి:-	6
సాంఘికవిద్యావ్యాపకులు, పురుషుడు	1
స్త్రీ	1
ఓవర్ సీర్	1
గ్రామసేవకులు	10
అకౌంటెంట్-స్టోర్ కీపర్	1
స్టెనో టైపిస్ట్	1
కేవ తరగతి సిబ్బంది	8
	25

సమాజాభివృద్ధి బ్లాకు

జాతీయ విస్తరణబ్లాకుల్లో పనిబాగా జరుగుతున్నా వాటిని అభివృద్ధి బ్లాకులుగా మార్చుతారు. జాతీయ విస్తరణ బ్లాకుగా పూర్వం పొందుతున్న రు 4 లక్షల కేటాయింపుకు అదనంగా, ఈ మార్పిడి తర్వాతి రూ 8 లక్షల మొత్తం కేటాయించబడుతుంది. ఈ బ్లాకులో కొన్ని ముఖ్య కార్యక్రమాల కేటాయింపులు.

కార్యక్రమం	రూ. లు. లక్షలలో
1. వ్యవసాయ, పశుపోషణ, ప్రదర్శిన పరికరాలు.	0.10
2. నీటి పారుదల, బంజరు భూముల బాగుచేత, గట్లు వేయటం వగైరా, భూ పా ర దు ణతో సహా...	4.00

సకలార్థ సాధక ప్రాజెక్టులు

ఈ ప్రాజెక్టుల్లో ఇంకెక్కువ ఖర్చు చేయబడుతుంది. ముఖ్యంగా పేర్కొన వలసిన విషయమేమంటే అడవిజాతుల వారి అభివృద్ధికి, ప్రత్యేక ప్రాముఖ్యం చూపడం, వారి విద్యాసౌకర్యాలను విస్తరించటం, ఒక ముఖ్య కార్యక్రమం. ఈ ప్రాజెక్టుక్రింద కేటాయింపు.

రూ. 26 లక్షలు.

మన రాష్ట్రంలో ఈ నాలుగురకాల బ్లాకుల సంఖ్య :—

1. జాతీయ విస్తరణ బ్లాకులు	112
2. సమాజాభివృద్ధి బ్లాకులు	46
3. తీవ్రానంతర బ్లాకులు	22
4. సకలార్థ సాధక ప్రాజెక్టులు	4
మొత్తం.....	185

మొత్తం 185 బ్లాకులూ జిల్లాలవారీగా—

జిల్లా	బ్లాకుల సంఖ్య.
1. శ్రీకాకుళం	11
2. విశాఖపట్నం	12
3. తూర్పుగోదావరి	15
4. పశ్చిమగోదావరి	10
5. కృష్ణా	10
6. గుంటూరు	12
7. చిత్తూరు	12
8. కడప	10
9. అనంతపురం	11
10. కర్నూలు	14
11. నెల్లూరు	10
12. హైదరాబాదు	8
13. అదిలాబాదు	6
14. వరంగల్	5
15. మెదక్	6
16. నల్గొండ	7
17. ఖమ్మం	6
18. మహబూబ్‌నగర్	8
19. కరీంనగర్	6
20. నిజామాబాద్	6
	185

ఈ 185 బ్లాకుల్లోని గ్రామాలు, విస్తీర్ణం, జనాభా వివరాలు.

విస్తీర్ణం,	43,886.56 చ. మై.
గ్రామాలు	12,897
జనాభా	1,35,75,075

ఈ అంకెలను మొదటి ప్రణాళిక ముగింపునాటి అంకెలతో పోలిస్తే అభ్యుదయ వేగమెంతగా ఉన్నదీ తెలుస్తుంది.

	మొదటి ప్రణాళిక ముగింపుకు	ఇప్పుడు
బ్లాకులు	55	185
విస్తీర్ణం	17,633 చ. మై.	43,886.56 చ. మై
గ్రామాలు	4,709	12,897
జనాభా	57,00,000 కు పైగా	1,35,75,075

30-9-1957 వరకు జరుపబడిన కార్యక్రమాలు :—

కార్యక్రమం	బ్లాకులు	సంఖ్య
కమ్యూనిటీ ప్రాజెక్టులు	8	
సమాజాభివృద్ధి	20	
జాతీయ విస్తరణ బ్లాకులు	82	
	55	
విస్తీర్ణం ...	17,633 చ. మై.	
గ్రామాలు ...	4,709	
జనాభా ...	57 లక్షలకుపైగా	

కార్యక్రమం	ఆంధ్ర	తెలంగాణ
వ్యవసాయం-పశుపోషణ :		
1. రసాయనిక ఎరువుల సప్లై	52,93,806	10,32,879
2. పచ్చి ఎరువు వేసిన పొలం	8,68,423	81,757
3. మేలిరకం విత్తనాలు	17,77,205	1,86,605
4. కంపోస్టు గోతులు	3,01,843	34,685
5. మజచి పనిముట్ల సప్లై	1,21,169	5,549
6. వ్యవసాయ ప్రదర్శనకు	16,49,162	47,143
7. ప్రదర్శనంకోసం తీసుకోబడిన కమతాలు	3,63,527	5,102
8. చికిత్సచేయబడిన పసువులు	5,48,994	4,38,316
నీటిపారుదల :		
9. నీటివసర్లున్న భూమి	2,91,449	42,835
ఆరోగ్యం, గ్రామీణ పారిశుద్ధ్యం :		
10. మరుగుకొళ్లు	51,355	6,679
11. మరుగుకొలువలు	26,47,935	3,17,085
12. మంచినీటి బావులు	4,734	1,476
13. మరమ్మత్తు చేసిన బావులు	26,831	3,384
సాంఘిక విద్య :		
14. పనివమందిరాలు, గ్రంథాలయాలు	1,396	867
15. మహిళాసమితులు	734	166
16. యువక సంఘాలు రైతుల సంఘాలు	10,513	1,314
రోడ్లు :		
17. నాలుగురోడ్లు-మైలు, ఫర్లాంగులు	1,000	654
18. బాగుచేసిన రోడ్లు	1,752	265
19. వంతెనలు	1,257	218
సహకారం :		
20. సహకార సంఘాలు	8,044	1,693
21. సహకార సంఘ సభ్యులు	4,61,806	99,586

ప్రతిఒక్కని వికాసం

ప్రణాళిక అనేది నిజానికి విశేష వంతమైన వ్యక్తి జీవితంలో దోయతకం అవుతూనే ఉంటుంది. ఎవరయినా ఉన్నా వసతులను ఎంచుకొని, వాడికి లోబడి జీవిస్తారు. క్రమంగా ఉన్న వసతులను పెంపొందించుకొని, జీవన స్థాయిని పెంచుకుంటాడు. కుటుంబంలో, యిరుగు పొరుగు వారితో సఖ్యంగా వుంటాడు. ఒకరికొకరు తోడ్పడతారు. శుచి, శుభ్రంగా ఉంటాడు. చదువలవరచుకుంటాడు. ఆరోగ్యం సరిగా ఉంచుకొంటారు. జబ్బులకు మందూ మాకూ చూసుకుంటారు. పిల్లలను సరిగా పెంచుకుంటారు. పొదుపు చేసుకొంటారు. సరియైన ఆచారాలను అనుసరిస్తారు. అందరం ఒక జీవనానికి జగత్తుకు చెందిన వాదమనే భావంతో సంఘం జీవనంగా అనుసరి

తెలంగాణాలో ఏటేటా దసరా ఉత్సవాల సందర్భంలో స్త్రీలు నృత్యంచేస్తూ బతకమ్మ పాట పాడుతుంటారు.

వరంగల్లుజిల్లా ములుగ్ బ్లాకుకు చెందిన కార్యక్రమం క్రింద వెంకటాపురంలో నిర్వహిస్తున్న వయోజన విద్యాతరగతి.



గోవన్నపాలెం (పశ్చిమగోదావరిజిల్లా ఏలూరు తాలూకా)లో తరిఫీదు పొందినవారు వరిచేలలో పనిచేస్తున్న దృశ్యం.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయం:

ఆధునికపద్ధతులద్వారా అధికఆహారోత్పత్తి

మొదటి అయిదేళ్ళ ప్రణాళికలో వ్యవసాయ కార్యక్రమాలకు బాగా ప్రాముఖ్యం చూపాం. అందుమూలంగా వ్యవసాయరంగంలో ఉత్పత్తి ఎంతో పెరిగింది. దేశంలో ద్రవ్యోల్బణంతగ్గి, ఆర్థిక పరిస్థితులు కుదుటబడినవి. రెండవ ప్రణాళిక క్రింద అభివృద్ధి మరింత చురుకుగా కొనసాగటానికి వీలుచిక్కింది. ఒక ప్రక్కన పెరుగుతున్న జనాభాకు తగిన ఆహారం సమకూర్చాలి. వృద్ధిచెందుతున్న పారిశ్రామిక రంగానికి కావలసిన ముడి పదార్థాలను అందుబాటులోకి తేవాలి. వ్యవసాయరంగంనుండి ఎగుమతులను అధికం చేయాలి. విదేశాల్లో మనం చేయవలసిన ఖర్చును పొదుపుచేసుకొని, విదేశీ ద్రవ్య మూలధనస్థితిని సరుబాటుచేసుకోవాలి. ఇదంతా సరిగా నెరవేరటానికి వ్యవసాయాభివృద్ధికి, పరిశ్రమల అభివృద్ధికి రెంటికిమధ్య మొదటి ప్రణాళికలో కంటెకూడా రెండవ ప్రణాళికలో ఇంకెక్కువ సమన్వయం ఉండాలి.

అధికోత్పత్తి

దక్షిణదేశంలో ఆహారధాన్యాలు మిగులుగాఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఒక్కటే. అధికాహారోత్పత్తి ఈనాడు దేశం మొత్తానికి ఎంతో అవసరం. ఈ సందర్భంలో మన రాష్ట్రం బాగా తోడ్పడగలదు. అయితే ఇందుకు రైతులు ఎవరికివారు అధికంగా పండించాలని ప్రోత్సాహపరచినంతమాత్రాన చాలదు. ప్రతి ప్రాంతంలోని ఉత్పత్తి చక్కటిస్థాయిని పెంచేందుకుగాను ఇంకెక్కువ విస్తారంగా ప్రయత్నం జరగాలి. ఈ లక్ష్యాలను దృష్టిలో పెటుకొని రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికి కార్యక్రమాలను తయారుచేయటం జరిగింది. వీటి ఫలితంగా రెండవ ప్రణాళిక ముగింపునాటికి ఆహారధాన్యాల ఉత్పత్తి 100 కి 28 పాళ్ళు పెరుగుతుంది. మూడు విత్తులు, పత్తి, చెఱకు, జీడిపప్పు వీటి ఉత్పత్తి వరుసగా 100 కి 15 పాళ్ళు, 83 పాళ్ళు, 86 పాళ్ళు, 25 పాళ్ళు పెరుగుతుంది.

వివిధ విధానాలు

ఈ అధికోత్పత్తిని సాధించటానికి కావలసిన విధానాలు: నీటిపారుదల వసతులను సమకూర్చటం మేలు రకపు విత్తనాలను, ఎరువులను సప్లయిచేయటం, ఎక్కువ రాలుబడి నిచ్చే శాస్త్రీయసాగు విధానాలను వ్యాప్తిచేయటం. ఈ కార్యక్రమాలకు తోడు వ్యవసాయరంగంలో వివిధమైన పంటలను అభివృద్ధిచెయ్యాలని కూడా రెండవ ప్రణాళిక ఉద్దేశ్యం. ప్రణాళికలో నిర్దేశింపబడిన అధికోత్పత్తి లక్ష్యాలను రాష్ట్రంలోని బ్లాకు ప్రాంతాలు అన్నీ సాధించగలవు. రాష్ట్ర ప్రణాళికలో వ్యవసాయం, కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌ల క్రింద రూ. 89.96 కోట్లు కేటాయింపబడినవి. అంటే ప్రణాళిక మొత్తం కేటాయింపులో ఇది 100 కి 22.78 పాళ్లు.

హైదరాబాదు జిల్లా హయత్‌నగర్ బ్లాకులో గ్రామీణులకు వైద్యసహాయం అందజేస్తున్న దృశ్యం.

ఆంధ్ర

ఆంధ్రప్రాంతంలో 300 విత్తన క్షేత్రాలు ఏర్పాటుచేయబడుతవి. పిటికి 800 విత్తనాల కొట్లు ఉంటవి. 34,785 టన్నుల వరి విత్తనాలు, 9594 టన్నుల జొన్న విత్తనాలు, 21,405 టన్నుల వేరుసెనగ విత్తనాలు, 2025 టన్నుల పప్పుధాన్యాలు, 646 టన్నుల పచ్చి ఎరువు విత్తులు, 8.35 లక్షల కొబ్బరి నారు రైతులకు సప్లయిచేయబడుతాయి. ఇదిగాక తేనెపెట్టెలు, వ్యవసాయపు పనిముట్లు 94,250 సప్లయి చేయబడుతాయి. కార్యక్రమాలను అమలుజరపటానికి తగిన శిక్షితసిబ్బంది కావాలి. ఇందుకుగాను 500 మంది ప్రదర్శక మేస్త్రీలు, 500 మంది ఫీల్డ్‌మెన్, 96 మంది ట్రాక్టరు ఆపరేటర్లు, 120 మంది మాలీలు శిక్షణపొందుతారు. నీటిపారుదల వసతులను సమకూర్చటానికిగాను 200 ఫీలర్ పాయింట్ ట్యూబ్‌వెల్స్, 250 ఆర్టీజియన్ బావులు నిర్మింపబడుతాయి. కిరాయి-కొనుగోలు విధానం క్రింద 375 ట్రాక్టర్లు, 710 ఎలెక్ట్రిక్ మోటార్లు, 550 ఆయిల్ ఇంజను రైతులకు సప్లయి చేయబడుతాయి. పైరు రక్షణదర్యలను ఇంకా హెచ్చుచేసేందుకుగాను మందులను చల్లే యంత్రాలు, పవర్ యంత్రాలు 150. చేతి 500, చేతి డస్టర్ యంత్రాలు 500 అదనంగా సంపాదించబడుతవి. పైరులకు చెందిన వివిధాంశాలను గురించి పరిశోధన చేసేందుకుగాను 11 పరిశోధన కేంద్రాలు స్థాపించబడుతవి.

తెలంగాణ

తెలంగాణ ప్రాంతంలో 147 విత్తన క్షేత్రాలు, విత్తనపు కొట్లు ఉంటవి. విత్తనాలు 17,177 టన్నుల వరి, 991 టన్నుల జోవార్, 248 టన్నుల గోధుమ, 1,988 టన్నుల జొన్న, 58 టన్నుల పప్పుధాన్యాలు, 81,700 టన్నుల చెఱకు, 5,716 టన్నుల పత్తి, 2,282 టన్నుల ఆముదాలు, 800 టన్నుల ఇతర నూనె విత్తులు, 1,101 టన్నుల పచ్చిఎరువు విత్తనాలు రైతులకు సప్లయిచేయబడుతవి. ఎరువులు 15,176 టన్నుల సూపర్ ఫాస్ఫేట్, 92 టన్నుల పల్వరీ సప్లయిచేయబడుతవి. నీటిపారుదల వసతులను అభివృద్ధి పరచేందుకుగాను, 5 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రారంభింపబడుతవి. 682 బావులు, 1028 ఆయిల్ ఇంజన్లు, కొత్త బావులు 2,162, 1,985 పాతబావులకు మరమ్మతులు ఏర్పాటుచేయబడుతాయి. నూనె విత్తుల పరిశోధన కేంద్రాలు 2, పొగాకు కేంద్రాలు 2, పరీక్షా కేంద్రం 1, జోవార్ పరిశోధన కేంద్రం 1, వృక్షశాస్త్ర విభాగం 1, జొన్నవారు కేంద్రం 1, భూమి పరిశోధన కేంద్రం 1, మొక్కల మూలికల కేంద్రం 1 ఏర్పాటుచేయబడుతవి.

మన రైతులకు మంచి అవకాశం

ప్రణాళికలో వ్యవసాయానికి కీలక స్థానం కాకపోయినా, ప్రణాళికా విజయం చాలా వరకు వ్యవసాయరంగంలో సాధించే అభివృద్ధిపై ఆధారపడివుంటుంది. ప్రధానంగా వ్యవసాయ ప్రాంతమైన మన రాష్ట్రం ప్రణాళికకు పూర్తిగా విజయం లభించేందుకై చేయగలిగింది చాలా వుంది. దేశ ప్రణాళికా విజయంలో మన రాష్ట్రానిది ప్రముఖమైన పాత్ర. మన రైతులు బాగా కష్టపడుతారు. ముందుచూపున్నవారు, కార్యదక్షులకు, చురుకుగల వారిది పెట్టింది పేరు. పంటలను ఇంకా ఎక్కువగాపండించి ప్రణాళికను జయప్రదం చేసి మన రాష్ట్ర రైతులు ఇతరులకు దారిచూపించగలగాలి.

ద్వితీయప్రణాళిక కృషి: ఆంధ్రప్రదేశ్ ముందంజ

ముక్కోటి ఆంధ్రుల చిరకాల స్వప్నం ఫలించింది. 1953 అక్టోబరు 1 వతేదీన ఆంధ్రరాష్ట్రం 1956 నవంబరు 1 వ తేదీన ఆంధ్రప్రదేశ్‌గా అవతరించింది. మొత్తం దేశంలో జనాభాబట్టి ఆంధ్రప్రదేశ్ పాలన రాష్ట్రం. వైశాల్యంలో అయిదవది.

మన వసతులు

ఆంధ్రప్రదేశ్ వైశాల్యం లక్ష చదరపు మైళ్లకుపైగా ఉన్నది. గోదావరి, కృష్ణ, తుంగభద్ర ముఖ్యమైన పెద్ద నదులు. ప్రకృతి వసతులు మనకు పుష్కలంగా ఉన్నాయి. ఇక జనాభా దృష్ట్యాచూస్తే మనకు అంగబలంకూడా పుష్కలం. ఈ మానవ ప్రకృతిసంపదలను ప్రణాళికల ద్వారా సమన్వయం చేసుకోవాలి. ప్రకృతి వసతుల్లో చెప్పుకోతగినవి: బొగ్గు, మేంగనీస్, మైకా, బారైట్స్ వగైరా ఖనిజాలు. మన్నుకున్న పరిశ్రమలు కొద్దివి: పత్తి మిల్లులు, జూట్ మిల్లులు, పంచదార పేపరు మిల్లులు, సిమెంట్, సిగిరెట్ ఫ్యాక్టరీలు, రైస్‌మిల్లులు, నూనెమిల్లులు. కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు- ఈ రంగాల్లో పరిస్థితి ఇప్పుడు కొంచెం బాగాఉంది. చేనేతపరిశ్రమవిషయంలో దేశంలోకెల్లా మన రాష్ట్రానిది ప్రథమ స్థానం. 16 లక్షలమందికి చేనేత జీవనాధారంగా ఉంది. నిర్మలలో తయారయ్యే చేతిపని వస్తువులు, బిద్రీ వస్తువులు, జలతారుపని వరంగల్ తివాచీలు, నరసపూర్ బట్టపనులు-వీటికి విదేశాల్లో కూడా చాలా పేరువచ్చింది.

మొదటి ప్రణాళికలో వేసిన ముందంజ

తొలి ఆంధ్రరాష్ట్రంలో ప్రథమ పంచవర్ష ప్రణాళిక కింద 65 కోట్లు ఖర్చు అయింది. తెలంగాణాలో సుమారు రూ. 12 కోట్ల ఖర్చుఅయింది. అప్పట్లో కొంతకాలం ఆంధ్రరాష్ట్రం మద్రాసు రాష్ట్రంలో కలసివుండేది. అలాగే తెలంగాణా హైదరాబాదు రాష్ట్రంలో కలసివుండేది. అందుమూలంగా ఆంధ్ర ప్రాంతాలన్నిటి అవసరాలకు అనుగుణంగా మొదటి ప్రణాళిక రచింపబడలేదు. అయినప్పటికీ ఆ ప్రణాళిక కార్యక్రమాల అమలు ద్వారా రెండవ ప్రణాళికకు తగిన స్థిరమైన పునాదిని చేయటానికి వీలయింది. ఈ కాలంలో తలపరి ఆదాయం రూ. 221 నుంచి రూ. 249 లకు పెరిగింది.

రెండవ ప్రణాళిక

యావత్తు ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభ్యుదయాన్ని సాధించే సుసంఘటిత ప్రణాళికగా రూపొందింది ద్వితీయ పంచవర్ష ప్రణాళిక. నిజానికి మనకు రెండవ ప్రణాళిక పరైన సమగ్రప్రణాళిక అని చెప్పుకోవాలి. దీనికి ఉదాహరణ ఒకటి చెప్పవచ్చు. మొదటి ప్రణాళిక కింద కేటాయించబడిన మొత్తానికి రెట్టింపుకుపైగా వున్నది, రెండవ ప్రణాళికకై కేటాయించిన మొత్తం. రెండవ ప్రణాళిక కేటాయింపు వివరాలుకింద పేర్కొనబడినవి.

	రూ. కోట్లు
వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి (సమాజాభివృద్ధి, జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాలతోసహా)	39.85
నీటిపారుదల, విద్యుచ్ఛక్తి	76.47
పరిశ్రమలు	14.26
రవాణా, రహదారి సౌకర్యాలు	7.69
సాంఘిక సేవా కార్యక్రమాలు	34.43
అవి, ఇవి	2.67
మొత్తం రూ. (కోట్లలో)	175.37

మన రాష్ట్రం ప్రధానంగా వ్యవసాయ ప్రాంతం. అందువల్ల వ్యవసాయం, నీటి పారుదల, విద్యుచ్ఛక్తికి పెద్ద మొత్తాలను కేటాయించటం జరిగింది. అయినప్పటికీ, పారిశ్రామికాభివృద్ధికి మొదటి ప్రణాళికలోకన్న రెండవ ప్రణాళికలో ఎక్కువ మొత్తం కేటాయించబడింది.

ప్రణాళికను తయారుచేయటంలో, ప్రణాళికా కార్యక్రమాలను అమలుజరుపటంలో ఎప్పటికప్పుడు ప్రతి స్థాయిలో ప్రజలు కూడా పాల్గొంటున్నారు. ఇలా ప్రజల పనికొరాన్ని పంపాదించటానికిగాను తగిన ప్లానింగ్ వ్యవస్థ ఏర్పాటు చెయబడింది. రాష్ట్ర ముఖ్యపట్టణంనుంచి పల్లెస్థాయివరకు వివిధ సంఘాలు ఏర్పాటు చేయబడినవి. వీటిద్వారా ప్రజాప్రతినిధులైన అసెంబ్లీ సభ్యులు, అధికారులు, రాష్ట్రశ్రేయస్సుకై ఉద్యోగులూ కలసి పని చేస్తున్నారు. ఈ విధంగా ప్రణాళిక నిజానికి ప్రజల విజయమే.

ప్రజలకు పిలుపు

మన ప్రణాళిక యావత్తు ప్రజాసీమానికి శంఖారావం లాంటిది. ప్రజోదయం లాంటిది. కొత్త రాష్ట్రాన్ని స్వరాష్ట్రాన్ని, స్వరాజ్యంలో [illegible] వంతంగా నిర్మించుకోవాలనే దే ఈ ప్రణాళిక పిలుపు. నేటి దుస్థితులను, దురవస్థలను తొలగించి ప్రతి వ్యక్తి యొక్క శ్రేయస్సును పెంపొందించే సాంఘికవ్యవస్థకు ఈ ప్రణాళికలు పటిష్టమైన పునాదులు. నేటి కృషి ద్వారా రాబోయే తరాలవారికి ఇప్పటికన్న ఎక్కువ సిరిసంపదలతోపాటు, ఉత్తమ సంస్కృతిని కూడా ఒక సూర్యోదయం అవుతాయి.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు చెప్పినట్లు, ప్రజా నిశ్చయ మత్యంతో ముందడుగు వేయాలి. సత్య సమాజాన్ని స్థాపించాలి. ఎటి పామాన్యమైనదైనప్పటికీ, తీవ్రంగా జీవించగలిగే ఉత్కృష్ట సంఘాన్ని రూపొందించుకొనాలి. అన్యాయం. క్షామం. సంఘర్షణలు, వివిధ దైన్యాలు ఇట్టి దుస్థితులకు అవకాశం ఇవ్వని నిర్దుష్ట సమాజాన్ని ప్రజలు స్వయంకృషిద్వారా, ప్రజాస్వామ్య ప్రభుత్వంద్వారా ఏర్పరచాలి. ఆ స్థితి జీవితం మరింత విశాసవంతంగా ఉంటుంది. ఉత్తమ సంస్కృతిని రూపొందించటానికి తగిన ఆర్థిక, సామాజిక వాతావరణాన్ని ఏర్పరచుకోగలుగుతాం.

ప్రణాళికలోని ముఖ్య విశేషాలు

* రెండవ ప్రణాళిక ముగింపునాటికి సామాజికాభివృద్ధి కార్యక్రమం గ్రామీణ ప్రాంతం అంతటా విస్తరిస్తుంది. ఆంధ్రలో 808 బ్లాకులు, తెలంగాణాలో 144 బ్లాకులు ఏర్పడుతవి.

* గ్రామీణ ఆర్థికవ్యవస్థను సోషలిస్టు విధానం ప్రకారం నిర్మించటానికిగాను 58 సహకార క్షేత్రాలు ఏర్పాటు చేయబడుతవి.

* 22 కోట్ల రూపాయల నాగార్జున సాగర్ ప్రాజెక్టుపని మరింత వేగంగా సాగుతుంది. దక్షిణదేశంలో ఇటువంటి ప్రాజెక్టుల్లోకి ఇదే పెద్దది. దేశంలో మొత్తంమీద ఇదే పెద్ద ఇటుకరాతి ఆనకట్ట. ప్రాజెక్టు మొదటిభాగం ఖర్చు రూ. 88.18 కోట్లు. ఈ ఖర్చుతో మొత్తం 23.6 కోట్ల ఎకరాలు (ఆంధ్ర, తెలంగాణాల్లో కలసి) సాగు అవుతవి.

* విద్యుచ్ఛక్తి 417 బస్తీలకు, పల్లెలకు చౌకగా సప్లయి చేయబడుతుంది.

* అయ్య సహకార పంచదార ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయబడుతవి. కొత్తరకం పారిశ్రామిక వ్యవస్థకు ఈ ఏర్పాటు ఆరంభం.

* విశాఖపట్నంలో ఒకటి, తిరుపతిలో ఒకటి పాలిటెక్నిక్ కేంద్రాలు ఏర్పాటు చేయబడుతవి.

* ఆంధ్రప్రాంతంలోని ఆసుపత్రుల్లో అదనంగా 1700 మంచాలు, తెలంగాణాలో 920 మంచాలు సమకూర్చబడుతవి.

నవ సమాజ వ్యవస్థ నిర్మాణానికి మహిళా జనాభ్యుదయం ప్రధానం

ఆంధ్రప్రదేశ్‌లో సాగుతున్న నిర్విరామ కృషి

విప్లవాత్మకమైన మార్పుల ద్వారా గ్రామీణ వ్యవస్థను పునర్నిర్మించి, ప్రజలలో నూతన చైతన్యంకలిగించటమే సమాజాభివృద్ధి కార్యక్రమాల ప్రధానాశయం. సువిశాలమైన ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకున్నట్లయితే, భావికాలంలో లక్షలాది ప్రజలు తాము ఈనాడు ఎదుర్కొంటున్న ఆర్థిక ఒడిదుడుకులను, నిరుద్యోగ సమస్యను, ఆహార కొరతిని ఏవిధంగా అధిగమించగలుగుతారో మన మనో నేత్రానికి దృశ్యకమవుతుంది. అప్పుడు ప్రతి వారి భౌతిక అవసరాలు తీరి, జీవితం సంతోషదాయకంగాను, శాంతియుతంగాను, సంతృప్తికరంగాను, సౌభాగ్యవంతంగాను ఉంటుంది. ప్రజలు ఏ విధమైన సాంఘిక వ్యవస్థలో ఉన్నప్పటికీ, కుటుంబ జీవితమే సౌఖ్యదాయకమైంది. జీవితంలోని సర్వ సుఖాలు కుటుంబసభ్యుల సన్నిహిత సంబంధాల వల్లనే లభ్యమవుతాయి. కుటుంబ వాతావరణం ప్రేమ, త్యాగం మొదలైన భావాలతో నిండిఉంటుంది. స్త్రీ పురుషులు తమ పిలలతో సమిష్టి జీవితాన్ని గడిపి మధురమైన అనుభూతిని కలిగిస్తారు.

జీవిత యాత్రలో స్త్రీ పురుషులు ఆధ్యాత్మిక బంధనానికి కట్టుబడి, స్వచ్ఛందసహచరులై పురోగమిస్తేనే ఆదర్శప్రాయమైన జీవితం సాధ్యమవుతుంది. జనాభాలో నూటికి 50 మందైన స్త్రీల సర్వతోముఖ వికాసానికి, పురుషులతో సమానమైన అవకాశాలు కల్పించని ఏ సాంఘిక వ్యవస్థ అటువంటి జీవితం సాధ్యమయ్యేట్లు చెయ్యలేదు. అందువల్లనే సామ్యవాదం స్త్రీ పురుషుల మధ్య ఎలాంటి వ్యత్యాసాలను చూపరాదని చెబుతుంది. మానవ జీవితం సౌఖ్యవంతంగా రూపొందించటానికి సామ్యవాదం సాధన మాత్రమే. ప్రజాస్వామ్యమంటే ఓట్లువేసే అధికారాన్ని లభింపు చెయ్యటానికిగానీ, పురుషుల వికాసానికి పనికివచ్చే కార్యక్రమాలను రూపొందించటానికిగానీ పరిమితమైందికాదని సామ్యవాదం భావిస్తుంది.

సామ్యవాదవ్యవస్థను నెలకొల్పుకోవటమే మనధ్యేయంగా పెట్టుకున్నాం కాబట్టి, సమాజంగా మన ప్రణాళికలో మహిళల పురోభివృద్ధికి సంబంధించిన విషయాలు ప్రముఖ స్థానాన్ని ఆక్రమించాయి. ప్రథమ పంచవర్ష ప్రణాళికలోను, ద్వితీయ ప్రణాళికలోను మహిళల సమస్యలలో కొన్నింటిని కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి అధ్యయన పరిష్కరించేందుకు భారీ మొత్తాలను కేటాయించటం జరిగింది. ద్వితీయ ప్రణాళికలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలన్నీ కలసి మహిళా సంక్షేమ కార్యక్రమాలకోసం సుమారు 20 కోట్లు కేటాయించాయి. అయితే కార్యక్రమాలవల్ల మహిళల సమస్యలు పూర్తిగా పరిష్కారమైపోతాయని వీరు భావించలేదు. ఏవో కొన్ని తాత్కాలిక సమస్యలను నివారించటమే వీటిలక్ష్యం. నవసమాజ నిర్మాణంకోసం జరిగే బ్రహ్మాండమైన కృషిలో, స్త్రీలు యథోచితపాత్రను నిర్వహించేట్లు చేయటం సమాజాభివృద్ధి కార్యక్రమాల వల్లనే సాధ్యంకాగలదని ప్రణాళిక రచయితలు భావించారు. ద్వితీయ ప్రణాళిక సమాప్తమయ్యేనాటికి దేశంలోని ప్రతి గ్రామంలోకీ ఈ కార్యక్రమాలను విస్తరింపచేయటం జరుగుతుంది. సమాజాభివృద్ధికృషిలో మహిళా కార్యక్రమాలు ఈనాడు ప్రముఖస్థానాన్ని ఆక్రమించాయి.

కాని ప్రస్తుత పరిస్థితులలో స్త్రీల కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించటానికీ, ప్రచారంలోకితీసుకురావటానికి స్త్రీలే తగినవారని భావించటం జరిగింది. ఇందుకు విజ్ఞానవంతులైన స్త్రీలను నియమించి పట్టాయిలే, వీరు అసంఖ్యాక మహిళలలో సేవాసక్తిని, అభివృద్ధితో కూడిన జీవితంపై కోరికను ప్రజ్వలింప చేయగలరని ఆశించారు. ఈ ఆశయంతో సమాజాభివృద్ధి శిక్షణ సంస్థలో కొంతమంది స్త్రీలకు గ్రామసేవికలుగా తర్ఫీదు ఇచ్చెందుకని ఒక పథకాన్ని రూపొందించారు. శిక్షణ పూర్తి అయింతరవాత వీరు గ్రామాలకు వెళ్ళి పని ప్రారంభిస్తారు. గ్రామీణ స్త్రీలను మంచి గృహిణులుగానూ, తల్లులుగానూ, పౌరులుగాను తీయారు చేయటానికి గ్రామసేవికలు కృషి చేస్తారు. గృహాన్ని ఆనందదాయకంగా చేయటానికి కావలసిన ఆధ్యాత్మిక, భౌతిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని వీరికి తగినవిధమైన శిక్షణ రూపొందించారు. కుటుంబ అవసరాలకు కావలసిన ఆహారం, ఆదాయాన్ని వ్యయపరిచే విధానం, గృహనిర్వహణ, ఆరోగ్యం, దుస్తులు. పిల్లల పెంపకం, మానవసంబంధాలు, ఆధ్యాత్మిక విలువలు మొదలైన వాటినికూర్చి వీరికి శిక్షణ లభిస్తుంది.

ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రస్తుతం ఈవిధమైన శిక్షణ వసతులు రెండు కేంద్రాలలో ఏర్పాటుచేశారు. సామర్లకోట, రాజేంద్రనగర్ విస్తరణ శిక్షణ కేంద్రాలలో నెలకొల్పిన గృహనిర్వహణ శాస్త్ర విభాగాలలో ఈ వసతులున్నాయి. ఇప్పటికి 54 మంది స్త్రీలు శిక్షణ పూర్తిచేసుకుని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతీయాభివృద్ధి కేంద్రాలలో పని జేస్తున్నారు.

అయినా కార్యరంగంలో సాధించగలిగే అభివృద్ధిపురుషుల దృక్పథం మీదకూడా ఆధారపడి ఉంటుంది. బూజుపట్టిన భావాలనువీరువిడనాడాలి. స్త్రీల ఒంటరితనాన్ని అంతరింపజేసి, వారికి స్వేచ్ఛను లభింపచేయాలనే విషయం సర్వజనామోదంపొందిన సాంఘికతత్వంలో అంతర్భాగంగా గుర్తించాలి. ప్రధాని నెహ్రూ పార్లమెంటులో చెప్పినట్లు స్త్రీల శక్తి సామర్థ్యాలపై విశ్వాసాన్ని అలవరచుకోవాలి. "భారతమహిళలను గూర్చి నేనునిజంగా గర్విస్తున్నాను. వారిలో ఉన్న సేవాసక్తి, అందదందాలు, త్యాగనిరతి, స్థిరనాయికత్వానికి కారణాలు. భారతదేశం తిరుగుప్రాతినిధ్యం వహించవలసివస్తే అందుకు స్త్రీలే అన్ని విధాలతగినవారు. ఏదోపనిపై విదేశాలకు పంపినప్రతిస్త్రీ శివపనిని సక్రమంగా నిర్వహించ కలగటమేకాక, అక్కడివారికి భారతమహిళలను గూర్చిచక్కని అభిప్రాయాన్ని కలిగించింది. వారిపైనా వారి శీలంపైనావారు పరిపూర్ణమైన విశ్వాసంఉంది. అందువల్లవారు ఏపని చేయటానికైనా ముందజవేస్తే నాకు ఏవిధమైన అభ్యంతరం లేదు." అన్నారు ఆయన.

సమాజాభివృద్ధి ఉద్యమంపట్ల మంత్రి శ్రీ ఎస్. కె. డే. అభిప్రాయం కూడా ఇంచుమించు ఈ విధంగానేఉంది. "ఏ ఉద్యమమైనా, సంస్కృతిఅయినా పది కాలాలపాటు నిల్చి ఉండాలంటే స్త్రీల కృషి ముఖ్యం. మన ఈ కార్యక్రమంలో స్త్రీలు పాల్గొంటున్నందువలనే ఇది విజయవంతంగా గలుగుతోంది. స్త్రీ విశ్వాసానికి తిల్లిలంటిది. సకౌలంలో ఆమె శక్తి సామర్థ్యాలను గుర్తించినట్లయితేనే మన కృషి సఫలం కాలుగుతుంది." అన్నారు శ్రీ డే.

ప్రముఖులు వ్యక్తంచేసిన ఇలాంటి అభిప్రాయాలవల్ల ఉత్సాహాన్నిపొందిజట్లకు, జట్లు మహిళలలు ఈ కేంద్రాలలో శిక్షణ పొందుతున్నారు. వారు సాధిస్తున్న అభివృద్ధినే ఈ క్రింద వివరిస్తున్నాం.

సామర్లకోట కేంద్రం

గృహ నిర్వహణ శాస్త్రంలో గృహానికీ, కుటుంబానికీ సంబంధించిన సర్వ విషయాల ప్రస్తావన ఉంటుంది. ఇంటిలోను, కుటుంబంలోను అభివృద్ధికరమైన మార్పులు తేవటమే ఈ శాస్త్రం యొక్క ప్రధానాశయం. శీలం, ఆరోగ్యం, మానవ సంబంధాలు, పిల్లల పెంపకం, ఆహార పదార్థాలను తయారు చేయటం, తోటపని, గృహ నిర్మాణం, రోగులకుసేవ, లలితకళలయందు అభిరుచి మొదలైన దైనందిన విషయాలలో వివిధ శాస్త్రాలను, కళలను చొప్పించడమే గృహ నిర్వహణశాస్త్రంయొక్క లక్ష్యం. కుటుంబ జీవితాన్నిగూర్చి నిజమైన విజ్ఞానాన్ని సంపాదించటానికి కొన్ని శాస్త్రాల పరిజ్ఞానం అవసరం. గృహ నిర్వహణశాస్త్రం స్త్రీలకు తమ ఇండ్లను ఏ విధంగా తీర్చిదిద్దుకోవాలో బోధించి ప్రతి దేశానికీఎంతో తోడ్పడుతోంది.

విద్యాసంస్థలలోనూ, పరిశోధనాగారాలలోనూ లభ్యమైన విజ్ఞానాన్ని సమాజానికంతటికీ అందచేయాలని ప్రపంచంలో ఇంచుమించు అన్ని దేశాలు అంగీకరించాయి. క్రమబద్ధమైన విస్తరణ కార్యక్రమాలద్వారా ఇప్పుడీ పని జరుగుతోంది. సమాజాభివృద్ధికార్యక్రమాల లక్ష్యాన్ని సాధించాలంటే, సమాజానికి ఆయువుపట్టు అయిన కుటుంబాన్ని వదలివేసి ప్రయోజనంలేదు. 1954 సంవత్సరంలో బెంగుళూరులో జరిగిన విస్తరణ కార్యక్రమాల మహాసభ ఈ విషయాన్ని స్పష్టం చేసింది. కుటుంబంలోని పురుషులే కాక, స్త్రీలు, పిల్లలుకూడా అభివృద్ధికార్యక్రమాలలో పాల్గొనేట్లు చెయ్యాలని మహాసభ నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని అనుసరించే గ్రామసేవికల శిక్షణ ప్రారంభమైంది. ప్రస్తుతం దేశంలోని విస్తరణ కేంద్రాలలో అంతర్భాగాలుగా 27 గృహ నిర్వహణ శాస్త్ర విభాగాలు పనిచేస్తున్నాయి. ఇనికాక ఇండోర్‌లోనూ, అమరావతిలోనూ మరో రెండు అనుబంధ గృహ నిర్వహణశాస్త్ర విభాగాలు ఏర్పాటయ్యాయి. ప్రతి గృహనిర్వహణ శాస్త్ర విభాగంలోనూ ఒక ప్రధానాధ్యాపకురాలు, ఇద్దరు సహాయ అధ్యాపకురాండ్రు పనిచేస్తున్నారు. ప్రధానాధ్యాపకురాండ్రు గృహనిర్వహణ శాస్త్రంలో భారతదేశంలోనూ జపాన్, హవాయీలో దేశాలలోనూ శిక్షణపొందారు.

సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో నెలకొల్పిన గృహనిర్వహణ శాస్త్ర విభాగంలో శిక్షణ గరిపేనిమిత్తం, ప్రథమజట్టు అభ్యర్థుల ఎన్నిక 1955 జులై 20 వ తేదీన కర్నూలులో జరిగింది. మొత్తం 20 మంది అభ్యర్థులు ఎన్నికయ్యారు. వీరికి ఆ సంవత్సరం ఆగస్టు 4 వ తేదీన శిక్షణ ప్రారంభమైంది. విభాగంలో అవసరమైన బోధనాపరికరాలకొనుగోలుకు రు.5000 కేటాయించారు. ఈధనం కాక రాష్ట్ర ప్రభుత్వం కుర్చీలు మొదలైన వాటికోసం రు. 3150, వసతి గృహంలో కావలసిన పాత్రసామగ్రి కోసం రు. 2000, శిక్షణులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేయటానికి రు. 600 మంజూరు చేసింది. వసతిగృహంలో వంట, పడ్డన, పాత్రలను పరిశుభ్రపరచటం మొదలైన పనులన్నీ శిక్షణులే నిర్వహిస్తారు. సంవత్సరంలో వీరికి 1610 గంటల ప్రయోగాత్మకమైన శిక్షణ, ఈ పదార్థాలకు సంబంధించిన 598 గంటల శాస్త్రవిషయబోధన లభిస్తాయి. విభాగంలో ఉన్నవారంతా అధ్యాపకురాండ్రతోసహా ప్రతిరోజు ప్రార్థనకు సమావేశమవుతారు. అనంతరం ఎవరికి తోచిన విధంగా వారు పిన్నాపాటి కబుర్లకు దిగుతారు. ఆ తరువాత శిక్షణ కార్యక్రమం ప్రారంభమవుతుంది.

విభాగంలో పనుల నిర్వహణకు శిక్షణులను ఐదు సంఘాలుగా విభజిస్తారు. ఈ సంఘాలవారు రెండుమాసాల కొకసారి అధ్యక్షురాలిని ఎన్నికుంటుంది. ఆ ఐదు సంఘాలు ఇవి: ఆహార సంఘం, ఆర్థిక సంఘం, ఆరోగ్య సంఘం, తోటపని సంఘం, వినోద కార్యక్రమాల సంఘం.

ఆహారసంఘం బడ్జెట్టులో ఉన్న ఆర్థిక పరిధులకు అనుసరించి ఆహార పదార్థాలను తెప్పించటం, ఏ ఏ వంటకాలు ఎప్పుడెప్పుడు చెయ్యాలో నిర్ణయించటం మొదలయిన పనులు చేస్తుంది. ఆర్థికసంఘం బడ్జెట్టు అంచనాను వేస్తుంది. ఆరోగ్య సంఘం శిక్షణకేంద్రంలో పారిశుధ్యం, శిక్షణుల ఆరోగ్యం మొదలైన విషయాలపై బాధ్యత వహిస్తుంది. తోటపని సంఘం కాయకూరల తోట పెంపకంపై శ్రద్ధ వహిస్తుంది. వినోద కార్యక్రమాల సంఘం, శిక్షణుల కోసం వినోద కార్యక్రమాలను ఏర్పాటుచేయటం, శిక్షణ కేంద్రాన్ని ఆకర్షణీయంగా అలంకరించటం మొదలైన పనులను చేస్తుంది. ఈ సంఘాన్నీ 15 రోజుల కొకసారి సమావేశమై వివిధ విషయాలపై చర్చలు కొనసాగిస్తాయి.

పాఠ్యప్రణాళిక

ప్రతిజట్టుకీ కేంద్రంలో సంవత్సరం పాటు గృహ నిర్వహణ శాస్త్రంలో శిక్షణ లభిస్తుంది. వీరికోసం నిర్ణయించిన పాఠ్యప్రణాళికలో ఆహారం, దుస్తులు, పిల్లల పెంపకం, గృహ నిర్వహణ, ఆరోగ్యం, పారిశుధ్యం, చేతిపనులు, కుటీర పరిశ్రమలు, వ్యవసాయం మొదలైన వాటిని చేర్చారు. శిక్షణులకు ఆహారాన్ని గూర్చి బోధించేటప్పుడు శరీర పోషణకు కావలసిన పదార్థాలనుగూర్చి, శాస్త్రీయ అంశాలను గూర్చి, తిండి మంచి విషయాలను గూర్చి చెబుతారు. దుస్తులనుగూర్చి చెప్పేటప్పుడు వస్త్రాలు, వాటిలోగల విశేషాలు, వాటిని పరిశుభ్రపరిచే విధానాలు బోధిస్తారు. పిల్లల పెంపకాన్ని గూర్చి వివరించేటప్పుడు, ఎదిగే కాలంలో వారిలో వచ్చే శారీరక మానసిక మార్పులనుగూర్చి, వారికి ఇష్టమయ్యే ఆహారపదార్థాలను గూర్చి, దుస్తులను గూర్చి, శిక్షణను గూర్చి తెలుపుతారు. శిక్షణులకు ఇండ్లనమూనాలు, గృహాలంకరణ, తోటలపెంపకం, ఆదాయాన్ని సద్వినియోగం చేసుకోవటం, ఆరోగ్యకర ఆహారం, వ్యాధులు, వాటిని కలిగించే క్రిములు, అంటువ్యాధుల నివారణ, కుటీరపరిశ్రమలు, ఆదాయాన్ని అభివృద్ధిపరచే చేతిపనులు, మన స్తత్వశాస్త్ర విషయాలు, సాంఘికశాస్త్ర విషయాలు మొదలైన వాటినిగూర్చికూడా బోధిస్తారు.

గ్రామసేవికలు తమ విధులను సక్రమంగా నిర్వహించటానికి కావలసిన విద్యాయోగ్యతలు కలిగించటం, ప్రజాస్వామ్య పద్ధతులలో సంఘ జీవితానికి వారిని అలవరచటం, గ్రామీణ జీవిత విధానాలను అర్థం చేసుకోగలిగే సామర్థ్యాన్ని కలిగించటం, గ్రామీణులకు శాస్త్ర విషయాలను వివరించే నేర్పరితనాన్ని అభివృద్ధిపరచటం, గ్రామీణ సమస్యలను పరిశీలించగలిగే శక్తిని పెంపొందించటం మొదలైన ఆశయాలు ఈశిక్షణ కార్యక్రమంవల్ల సిద్ధిస్తాయి. గ్రామసేవికలు ఒక నిర్దిష్టమైన పాత్రను నిర్వహించవలసి ఉంటుంది కాబట్టి వివిధ విషయాలను వారికి బోధించేటప్పుడు ప్రయోగాత్మక శిక్షణకే ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వటం జరుగుతుంది. శిక్షణ కాలంలోని చివరి మూడుమాసాలలో శిక్షణులు కేంద్రంలోనే గడిపి తాము నేర్చుకున్న విషయాలను మననం చేసుకుంటారు. ఇంతేకాక శిక్షణానంతరం గ్రామాలలో తమ కార్యక్రమాలకు ఉపయోగపడే సాధన సంపత్తిని కూడా తయారు చేసుకుంటారు.

సామర్లకోట గృహ నిర్వహణ శాస్త్ర శిక్షణ విభాగంలో ఇప్పటికి 39 మంది స్త్రీలు శిక్షణపొంది ప్రాంతీయ అభివృద్ధికేంద్రాలలో పని చేస్తున్నారు. ప్రస్తుతం మరో 20 మంది శిక్షణ పొందుతున్నారు. కేంద్రంలో ఏడాదిపాటు జరిగే శిక్షణ తరగతులే కాక స్వల్పకాలిక శిక్షణ తరగతులు కూడా ఏర్పాటుచేశారు. ఈ తరగతులలో ఇప్పటికి 127 మంది శిక్షణ పొందారు.

రాజేంద్రనగర్ కేంద్రం

ఇక్కడ ఏర్పాటైన గృహనిర్వహణ శాస్త్ర శిక్షణ విభాగంలో 1955 అక్టోబరు 20 వ తేదీన తరగతులు ప్రారంభమయ్యాయి. ప్రథమంగా 20 మంది మహిళలకు శిక్షణ లభించింది. వీరిలో ఐదుగురు గ్రామసేవ కుల భార్యలు. రెండవజట్టు శిక్షణులను ఎన్నుకోవటంలో అనేక ఇబ్బందులు కలిగాయి. ఈసారి 15 మంది శిక్షణ పొందటానికి వచ్చారు. ఇంచుమించు అంతా గ్రామాలనుంచి వచ్చినవారే.

ఈ విభాగంలోకూడా ఒక ప్రధానాధ్యాపకురాలు, ఇద్దరు సహాయ అధ్యాపకురాండ్రు పనిచేస్తున్నారు. గృహనిర్వహణ, పిల్లల పెంపకం, చేతిపనులు, దుస్తులు, ఆహారం మొదలైన విషయాలను గూర్చి వీరు శిక్షణులకు బోధిస్తారు. వ్యవసాయం, ఆరోగ్యం పారిశుధ్యంగృహనిర్మాణం, సహకారం మొదలైన విషయాలనుగూర్చి విస్తరణ కేంద్రం అధ్యాపకులు వివరిస్తారు. ఈ విభాగం నిర్వహించే శిక్షణ కార్యక్రమాలను ఐదు శీర్షికలక్రింద విభజించవచ్చు. (1) శాస్త్రీయ విషయాలు తెల్పే తరగతులు (2) విభాగం ఆవరణలో ప్రయోగాత్మక శిక్షణ, (3) గ్రామాలలో ప్రయోగాత్మక శిక్షణ (4) అభివృద్ధిశాఖ యాజమాన్యం క్రింద ఉన్న గ్రామాలలో శిబిరాల నిర్వహణ (5) విహారయాత్రలు.

పాఠ్యప్రణాళిక

ఈ విభాగంలోని శిక్షణులకూడా సామర్లకోట విభాగంలో బోధించే పాఠ్య విషయాలనే బోధిస్తారు. శిక్షణానంతరం, వీరు గ్రామాలలో తమ విధులను సక్రమంగా నిర్వహించగలిగేందుకు, ప్రయోగాత్మక శిక్షణకే ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇచ్చి తాము నేర్చుకొన్న విషయాలను ఇతరులకు వివరించగలిగే సామర్థ్యాన్ని అలవరుస్తారు. గ్రామసేవికలు ఆదర్శప్రాయంగా వ్యవహరించి గ్రామీణస్త్రీలకు గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనాలనే ఆసక్తిని కలిగించాలి. అందుకోసం శిక్షణకాలంలో ప్రతిరోజు వీరు గ్రామాలకు వెళ్ళి, అక్కడ నూడు వాలుగు కుటుంబాలవారితో స్నేహసంబంధాలను నెలకొల్పుకోవలసిఉంటుంది. ఆ కుటుంబాలవారికి, శిక్షణులు తాము నేర్చుకున్న క్రొత్త విషయాలను, కుటుంబపనులను, పిల్లల పెంపకానికి సంబంధించిన విషయాలను, తిదితరపనులను బోధిస్తారు. సమాజాభివృద్ధి ప్రాంతాలలో శిబిరాలను నిర్వహించటంవల్ల శిక్షణులకు తమ విధుల స్వభావం ఏమిటో అర్థంఅవుతుంది. సాంఘిక సంక్షేమ కేంద్రాలను సందర్శించినందువల్ల శిక్షణులకు అసలు గ్రామీణ సమస్యలేమిటో, ఒక్కొక్కరంగంలో ఎంతవరకూ సేవచేయటానికి అవకాశంఉన్నదో అవగతంఅవుతుంది.

ఈలాంటి శిక్షణ కార్యక్రమంలో సంఘ జీవితానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. శిక్షణులు కేంద్రంలో గడిపే సంఘ జీవితం, వారిలో క్రమశిక్షణను పెంపొందించి, శిక్షణానంతరం విధుల నిర్వహణలో తోడ్పడుతుంది. ప్రజాస్వామ్యపద్ధతులలో వారు తమలో ఉండే వ్యక్తిగత సామర్థ్యాలను, చొరవను ప్రదర్శించగలిగే అవకాశాలను కూడా శిక్షణ విభాగంలో కలిగించారు.

ఈ కేంద్రం ఆదిలో కొన్ని ఇబ్బందులను ఎదుర్కొనవలసివచ్చినా ఇప్పుడు బాగా అభివృద్ధి చెందింది. మొదటిజట్టు శిక్షణులలో వివిధ భావాలు మాట్లాడేవారున్నారు. వీరి శిక్షణకోసం పిల్లల సంరక్షణ కేంద్రం, పాఠశాల, మొదలైన వాటినికూడా నెలకొల్పారు. ఈ సారి హంకాయిలతోటల పెంపకానికి అధిక ప్రాముఖ్యాన్ని ఇచ్చారు. శిక్షణులు తాము నేర్చుకున్న విషయాలను గ్రామీణ స్త్రీలకు ప్రయోగాత్మకంగా బోధించి, తమ విజ్ఞానాన్ని నిరూపించుకోవలసి వచ్చింది. ఈ పద్ధతివల్ల మంచి ఫలితాలు కనుపించాయి.



సామర్లకోట శిక్షణకేంద్రానికి చెందిన స్త్రీలు అనాన తోటలో పనిచేస్తున్న దృశ్యం.

గ్రామనాయకుల * శిక్షణశిబిరాలు *

ఆంధ్రప్రదేశ్‌లోని ఇరవై జిల్లాలలో 1957 ఏప్రియల్ నుండి నవంబరు 30 వరకు 399 గ్రామనాయక శిక్షణ శిబిరాలు ఏర్పాటైనాయి.

జిల్లాల వారీగా చూస్తే శ్రీకాకుళం-30, విశాఖపట్నం-39, తూర్పు గోదావరి-36, పశ్చిమ గోదావరి-26, కృష్ణా-37, గుంటూరు-32, నెల్లూరు-1, చిత్తూరు-48, కడప-33, అనంతపురం-1, కర్నూలు-36, మహబూబ్‌నగరం-2 హైదరాబాదు-19, నల్గొండ-9, ఖమ్మం-1, ఓరంగల్-6, మెదక్-11, నిజామాబాదు-12, కరీంనగరం-18, అదిలాబాదులో-12 శిబిరాలను నిర్వహించారు. ఇందులో 27 శిబిరాలను ప్రత్యేకంగా స్త్రీల నిమిత్తం నిర్వహించారు.

ఈ గ్రామనాయక శిక్షణాశిబిరాలు పూర్వపు ఆంధ్రరాష్ట్రంలో 1956 ఏప్రియల్‌లో ప్రారంభమయ్యాయి. ఆ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ఏర్పడినతరువాత తెలంగాణా ప్రాంతానికి వర్తింపజేశారు.

ఈ శిబిరనిర్వహణకు ప్రతి జిల్లాకు రు 1500 లకుమించనిఖర్చును మంజూరు చేశారు. సమాజవికాస కార్యక్రమ స్వభావానికి అనుగుణముగా ఈ మొత్తానికితోడుగా స్థానికంగా వనరు, వస్తు, శ్రమరూపంలో ప్రజలనుండి విరాళాలు స్వీకరించాలనికూడా నిర్ణయమైంది.

ఈ శిబిరనిర్వహణకు సంబంధించిన అవసరమైన సూచనలను వివరంగా చర్చించి జిల్లాకుఅభివృద్ధి ఉద్యోగులకు పంపారు.

ఈ సూచనల ననుసరించి ఈ కార్యక్రమం జయప్రదమవటానికి తగినవాతావరణం, ప్రోత్సాహం, ప్రోద్బలం లభించేగ్రామంలో శిబిరాలను ఏర్పాటు చేస్తారు. శిబిరనిర్వహణకు ఎంచేగ్రామంలో భవనాలు, పాకలు గాని ఖాళీస్థలంగాని, మంచినీటి సౌకర్యాయి, ఇతర సౌకర్యాలు పుష్కలంగా ఉండాలి. ఉన్నంతవరకు గ్రామసావడీలను, పాకలను, పాఠశాలలను వాడుకో తేనిచోట ఖాళీస్థలాల్లో పాకల వేస్తారు.

అభ్యర్థుల నిర్ణయం

ప్రతి గ్రామంనుండి అభ్యుదయ భావాలు, ఉత్సాహం, సంఘసేవలో ఆసక్తిఉన్న స్త్రీ పురుషులను శిక్షణకు ఎంచుతారు. సాధారణంగా చదువుకున్నవారిని ఎంచినా సమాజవికాస కార్యక్రమం గ్రామంలో అన్ని వర్గాలకు లాభించే పని అయినందున ఆర్థికంగా, సాంఘికంగా, క్రింద మెట్టులో ఉన్న వారిని కూడా చేర్చుకొనుటకు కృషిజరుగుతుంది. సాధ్యమైనంత వరకు గ్రామ కక్షులకు దూరంగాఉండి అందరికీ గౌరవ పాత్రులుగా ఉండేవారిని తీసుకుంటారు. ఉత్సాహవంతులైన యువకులకు ప్రాధాన్యం ఇచ్చినా పని చేస్తామనియుండుకు వచ్చే పెద్దలను తిరస్కరించరు. పంచాయతీలు, సహకార సంస్థలు, గ్రామసేవాసంఘాలు, తిదితర అధికార సంస్థల సభ్యులకు తప్పకుండా శిబిరశిక్షణలో ప్రాధాన్యం ఉంటుంది. కారణం ఈ శిక్షణానంతరం వివిధ కార్యక్రమాలను వారి వారి గ్రామాలలో సమర్థంగా నిర్వహించే అవకాశం ఉంటుంది. స్త్రీలకుప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి సాధ్యమైనంతవరకు శిబిర శిక్షణకు స్త్రీ పురుషులను ఎంచుతారు.

శిక్షణ కార్యక్రమం

ప్రతి జిల్లాకులోను రెండేసి నెలల కొకసారి శిక్షణరోజులు పాటు శిక్షణాశిబిరాలను ఏర్పాటు చేస్తారు. శిబిరబలగం 40 కి పరిమితమై ఉంటుంది. గ్రామానికి ఇద్దరులేక ముగ్గురు చొప్పున నాయకులను మరి అంతమంది నాయకులను ఎంచుతారు. ఆ విధంగా ప్రతి శిబిరంలో కి లేక 10 గ్రామాలకు ప్రాతినిధ్యం లభిస్తుంది. పది శిబిరాలతో కార్యక్రమం బ్లాక్ అంతటా అమలు జరుగుతుంది. బ్లాకు అభివృద్ధి ఉద్యోగులు ముందుగానే అన్ని రోజులకు కార్యక్రమం వేసి ఉంచుతారు. యా శిబిరములను జయప్రదంగా నిర్వహించవలసిన బాధ్యత స్త్రీ, పురుష సాంఘిక విద్యా సంచాలకులపైన పెట్టారు. విస్తరణ ఉద్యోగులు ముగురూ, హెల్పు ఇన్‌స్పెక్టరు ఉపన్యాసాలు ఇస్తారు.

నూతన పద్ధతులలో ప్రదర్శనా పూర్వకమైనశిక్షణ ఇచ్చిసాంఘిక సేవా తత్పరతను, సహకారభావమును కలుగచేయటమే ఈ శిక్షణా కార్యక్రమ ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యాన్ని శిక్షణ ద్వారానూ, శిబిర జీవితంద్వారానూ సాధిస్తారు. శిబిరంలో వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులు, పశుపోషణ, ఖద్దరు అభివృద్ధి, ఆరోగ్యం, పారిశుధ్యం మొదలయిన విషయాలలో శిక్షణ ఇస్తారు. వ్యవసాయంక్రింద ఎరువులు, మంచి విత్తనాల వాడకం, పెంట గోతుల తవ్వకం మొదలయిన అంశాలు ఇమిడివుంటాయి. రోడ్ల నిర్మాణం, బావుల మరమ్మత్తులాంటి సంఘ ప్రయోజన కార్యాల ప్రాధాన్యం బోధిస్తారు.

శిబిరంలో నవీనపద్ధతులు లన్నింటినీ ప్రదర్శిస్తారు. వంటకు పొగరాని మగన్ చూలాను వాడుతారు. గోతులరకం పాయఖానాలను ఏర్పాటుచేసి వాటి ప్రయోజనాన్ని ప్రజలకు వివరించేస్తారు. నవీన వ్యవసాయ పరికరాలవాడకాన్ని ప్రదర్శిస్తారు. తేనెటీగల పెంపకానికి గూళ్ళ వాడకాన్ని చూపిస్తారు. ప్రజలు చూసి నేర్చుకొనేందుకు వీలుగా మురుగునీటి గోతులను శిబిరంలో త్రవ్వుతారు. నమూనా పశువుల కొట్టం నిర్మించి చూపిస్తారు. శిబిరంలో ప్రతిపని గ్రామస్థులలో చైతన్యం కలిగించి వారికి స్వయం పనియను, ఆత్మవిశ్వాసం కలిగేవిధంగా జరుగుతుంది. ఇక్కడ జరిగే ప్రతి కార్యక్రమం ప్రజలుచూచి దరిమిలా అమలు జరుపుకుంటారనే ఉద్దేశ్యంతో జరుగుతుంది.

అజమాయిషీకి ఏర్పాట్లు

గ్రామనాయకులు, యువకార్యకుల సంస్థల కార్యకలాపాలను విమర్శించి నిమ్న సమావేశంలో అభివృద్ధి కమిషనర్లు, గ్రామాల్లో క్రమపద్ధతిని యువనాయకత్వాన్ని అభివృద్ధిచేసే నిమిత్తం రాష్ట్రస్థాయిలో ఈ కార్యనిర్వహణకు ప్రత్యేకంగా ఒక ఉద్యోగి వుంటే బాగుంటుందని సిఫార్సు చేశారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈ సూచనను పరిశీలించి ఒక సీనియర్ ఉద్యోగిని రాష్ట్ర స్థాయిలో గ్రామనాయక శిక్షణ డైరెక్టరుగా నియమించింది. ఈ ఉద్యోగి ఈ శిబిరాలు సక్రమంగా, సమర్థంగా జరిగేట్లు చూస్తాడు.

ఇది నూతన కార్యక్రమం అయినందున అభివృద్ధిని జాగ్రత్తగా పరిశీలించాలని ప్రభుత్వం భావించింది. అందు నిమిత్తం జిల్లా కలెక్టర్లకు నెల పరినివేదికలను పంపాలని వుత్త్వరచేశారు. ఈ నివేదిక ద్వారా ఎన్ని శిబిరాలను నిర్వహించింది, ఎంత మంది స్త్రీ, పురుషులు శిక్షణ పొందిందీ, ఎంత ఖర్చు అయిందీ, విరాళాలు ఎన్ని వచ్చిందీ మొదలయిన సమాచారం తెలుస్తుంది. ధనవంతులకు రుచించే విధంద కార్యక్రమాలేవుంటున్నట్లు కొన్ని శిబిరాలనుండి ఫిర్యాదులురాగా ప్రభుత్వం అలాంటిదేమీ లేకుండా చూడాలని వుత్త్వరచేసింది.

శిబిరాల నిర్వహణను నివేదికల ద్వారానే గాకుండా స్వయంగా అభివృద్ధి కమిషనరు, ఉపకమిషనరుపర్యటించి అజమాయిషీ చేస్తూ వుంటున్నారు.

1956 మేలో కర్నూలు బ్లాకులోని కౌలవద్ద శిబిరం జరిగింది. అభివృద్ధి కమిషనరుజిల్లా అక్కడ కార్యక్రమాన్ని సన్నిహితంగా పరిశీలించారు. ఆయనకు అభివృద్ధికి అవసరమైన అలోచనలుతట్టి వానిని దరిమిలా బ్లాకులకు పంపారు. ఆ శిబిరాన్ని ఒక దేవాలయంలో ఏర్పాటు చేశారు. అప్పుడే అక్కడ అనేక వివాహాలుకూడా జరగటం కమిషనరు గమనించి గ్రామనాయక శిబిరాలను అటువంటి స



దెందులూరు (పశ్చిమగోదావరి) లో హైస్కూలు భవనం.

అనంతపురంజిల్లా తానకల్లు గ్రామంలోని రేడియో కేంద్రం పిల్లల వ్యాయామ శిక్షణఏర్పాట్లు

జాతీయ విస్తరణ కార్యక్రమం; ఆశయాలు

జాతీయ విస్తరణ సేవా కార్యక్రమానికి, స్థానికాభివృద్ధి కార్యక్రమాలపథకం ముఖ్యమైన ప్రాతిపదిక. గ్రామస్థులలో అభ్యుదయ దృక్పథాన్ని జనింపజేసి, ముఖ్యంగా ప్రభుత్వసహాయంతో స్వయంకృషిద్వారా తమ జీవితపంథాను లాస పరుచుకోవడానికి బలమైన హంగులను కల్పించడమే జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం ప్రధానాశయం. ప్రతి గ్రామంలోనూ ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించుకొని, జీవన ప్రమాణాలను పెంపొందించుకోవడానికి విలువగా సాంకేతిక సహాయాన్ని, ఉద్యోగ బృందాన్ని, డబ్బును ఒక గూర్చి పెట్టడమే ఈ కార్యక్రమపు యొక్క ముఖ్యప్రయత్నం. గ్రామాల్లో ఎక్కువగా పనిపాటలను కల్పించి, శాస్త్రీయ పద్ధతులద్వారా వ్యవసాయోత్పత్తిని ఇతోధికం చేయడం, ప్రజల్లో సద్భావ సహకార ప్రయత్నాన్ని వ్యవస్థీకరింప చేయడం, ఉమ్మడిలాభాలకు సంబంధించిన కార్యక్రమాల నిర్వహణకు ప్రజలందరు క్రమపద్ధతిపై నడుముకట్టి పనిచేసేటట్లు చూడడం— ఈపద్ధతులద్వారా ఆశయసాధన చేయాలన్నదే ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం. ప్రధాని నెహ్రూ భావంలో ఈ జాతీయ విస్తరణోద్యమం ఒకవిప్లవ మహోద్యమం.

అట్టి మహోత్కృష్టమయిన కార్యసాధనకు ప్రథమ సోపానంగా 1953లో దేశమంతటా స్థానికాభివృద్ధి కార్యక్రమాల పథకం అమలు జరిగింది. ప్రజల్లో తగిన ఉత్సాహాన్ని జనింపజేసి అందరి వుపయోగానికై గ్రామసీమల్లో కాళ్ళెతంగా జరుగవలసిన చిన్న చిన్న పనులను చేసుకోవడానికి తగిన ఆధారాలను కల్పించడం, ఆ పనుల నిర్వహణలో ప్రజలు విరివిగా ధనరూపములో గాని, లేక స్వచ్ఛందసేవా రూపంలో గాని పాల్గొనేటట్లు చేయడం ఈ పథకం యొక్క ప్రధానాశయం. గ్రామాల్లో త్రాగడానికి మంచినీటి సదుపాయాలను కల్పించడం, గ్రామ పారిశుద్ధ్యాన్ని కాపాడుచడం, వ్యవసాయాన్ని అభివృద్ధి పర్చడం, రోడ్లను చేయడం, చిన్న చిన్న వంతెలను, తూములను కట్టడం, బాలి బాలకుండా కిక్కిరిసి ఉన్న ఆసుపత్రులను, పాఠశాలభవనాలను విస్తరింప చేయడం, గొల్లాను, ఇతర వినిమయ వస్తువులను నిల్వ చేసుకోడానికై గోదాములను నిర్మించడం మొదలైన ప్రకోపయోగకరమైన పనులు స్థానికాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో ప్రథమస్థానాన్ని వహిస్తున్నవి. ఈ పనులకయ్యే మొత్తంఖర్చులో నూరింట యాభైపాళ్లు ఖర్చును ప్రభుత్వం భరిస్తే మిగిలిన ఖర్చును, ప్రజలుభరించవలసి వున్నది.

ఆంధ్రలో ప్రజల వాటా ఖర్చులో సగంవరకు స్థానిక సంస్థలు విరాళాలివ్వడానికి అనుమతించడం జరిగింది. పంచాయతీ గ్రామాల్లో స్థానికాభివృద్ధి కార్యక్రమాల ఖర్చు మొత్తంలో ప్రభుత్వం వాటా 50 శాతంగాక, ప్రజలు భరించవలసిన మిగిలిన 50 శాతము ఖర్చులో మూడవవంతు ఖర్చును ఆ గ్రామ పంచాయతీ విరాళముగా ఇవ్వడానికి వీలుంది. తెలంగాణాలో ఈ పనుల క్రింద జరిగే ఖర్చులో ప్రజల వాటా 50 శాతంలోనూ జిల్లా బోర్డులు 12½ శాతం నుంచి, 25 శాతం వరకు విధిగా భరించవలసి వున్నది. ఇదిగాక మిగిలిన ప్రజల వాటా ఖర్చు మొత్తంలో మూడో వంతు ఖర్చును పంచాయితీలు, ఇతర స్థానిక సంస్థలు విరాళంగా భరించవచ్చును. ఏది ఎలా అయినా స్థానికాభివృద్ధి కార్యక్రమాల మొత్తం ఖర్చులో ప్రజలు ఆరోవంతు ఖర్చుకుగాని లేక నూరింట 16 1/3 పాళ్ళకుగాని తక్కువ గాకుండా భరించాల్సి వున్నది.

ఇదిగాక కేంద్ర ప్రభుత్వ సహాయం కూడా ఈ కార్యక్రమాల నిర్వహణకు లభిస్తుంది. మామూలుగా రూ 20,000 ఖర్చుయ్యే పనులకు ప్రత్యేక పరిస్థితుల్లో రూ. 40,000 వరకు ఖర్చుయ్యే పనులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వ సహాయం లభిస్తుంది. ఏ ఒక్క పని నిమిత్తమైనా కేంద్ర ప్రభుత్వ ఎక్కువ మొత్తం రూ. 10,000 (గాంటు ఇవ్వ గలుగుతుంది. అయితే, ఈ గ్రాంటు నిక్కచ్చిగా కొన్ని వరతులమీద దొరుకుతుంది. వానిలో మొదటిది పని పూర్తి అయిన తరువాత, దాని పోషణ కోసం తగిన కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయడం, రెండవది ఈ సహాయం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరుపుతున్న ప్రణాళికలవల్ల నేరుగా లాభి పడకుండా వున్న ప్రాంతాల్లో నే ప్రధానంగా ఈ ప్రణాళికలు అమలు పర్చటానికి వుద్దేశింపబడినవి.

గడచిన మూడేండ్లల్లోనూ దేశం మొత్తం మీద స్థానికాభివృద్ధి కార్యక్రమాల పథకం క్రింద 8లక్షల పనులు మంజూరైనవి. పల్లె ప్రాంతాల అభివృద్ధికై తలపెట్టబడిన స్థానికాభివృద్ధి కార్యక్రమాల పథకం గ్రామస్థులను విశేషంగా ఆకర్షించింది. గ్రామాభివృద్ధి ప్రణాళికలను తయారు చేయడంలో ప్రజలు పర్వ పర్వత్రా ఎంతో ఉత్సాహాన్ని ప్రదర్శించి, వాటి జయప్రద నిర్వహణకు ముందంజ వేశారు. గ్రామ ప్రాంతాల్లో అమలు జరిగే ప్రతి కార్యక్రమంలోనూ ప్రజలు సమాజాభివృద్ధికై యథాశక్తి సేవ చేయడానికి అవకాశాలులభించాయి. ఆంధ్రప్రదేశ్ లో 1954 - 55 లో రూ. 66,28,903 లు, 1955-56 లో రూ. 1,48,99,706 లు, 1956-57 లో రూ. 73,17,406 లు విలువగల పనులు నిర్వహించడం జరిగింది.

ద్వితీయ ప్రణాళికలో దేశం మొత్తం మీద స్థానికాభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం, రూ. 15 కోట్లు, ప్రజల సహకారాన్ని సమీకరించడానికి ప్రత్యేకంగా రూపొందించిన పథకానికిమిత్తం రూ 5 కోట్లు కేటాయించబడినాయి. ప్లానింగ్ కమీషన్ వారు, 1957-58 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌కు రూ. 49.72 లక్షలు కేంద్ర ప్రభుత్వపు గ్రాంటును కేటాయించారు. ఈ మొత్తంలో, ఆంధ్రకు 34.16 లక్షల రూపాయలు, తెలంగాణాకు 15.56 లక్షల రూపాయలు లభించినాయి.

కళాశాలల్లోనూ, పాఠశాలల్లోనూ విద్య నభ్యసిస్తున్న లక్షలాది యువతీ యువకులు జాతీయాభివృద్ధి కార్యక్రమాల్లో పాలొంది ఉడుతాభక్తి దేశసేవ చేసేఅవకాశాలు ఎన్నో వున్నాయి. విరివిమిత్తం యువజన శిబిరాలను, శ్రమదానోద్యమాలను నిర్వహించడం ప్రథమప్రణాళికలో ప్రారంభమైంది. నేషనల్ కేడెట్ కోర్, భారత్ స్కౌట్లు, భారతి సేవక్ సమాజం, సర్వసేవాసంఘం, కస్తూరిబా జాతీయస్మారక సంస్థ, గాంధీ స్మారకనిధి మొదలైన సంస్థలు యువతీ యువకులు సర్వభారత నిర్మాణంలో విరివిగా పాల్గొనడానికి అనువైన అనేక కార్యక్రమాలను రూపొందించినవి. అంతేకాదు. ప్రణాళికారచనలో అధ్యాపకులు, విద్యార్థులు కలిసి మెలిసి పాల్గొనటానికి పెక్కు విశ్వవిద్యాలయాల్లోనూ, కళాశాలల్లోనూ "ప్లానింగ్ ఫోరం"లు ఏర్పాటుచేయడం జరిగింది. అచిరకాలంలో నే దేశమంద విద్యాసంస్థలన్నీ ఈ "ఫోరం"లను ఏర్పాటుచేయగలవని ఆశిద్దాం. అంతే గాదు. గ్రామసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానికాధికార్లు అంతా కలసి ఒక్కుమ్మడిగా కృషిచేస్తే గ్రామాభివృద్ధి కార్యక్రమాలు జయప్రదంగా అమలు జరిగి, స్వరాజ్యం సుభిక్షమవుతుంది.

సమాజ వికాస కార్యకర్తల సదస్సు

కార్యక్రమం వివరాలు

హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ సమాజ వికాస కార్యకర్తల సదస్సును 22-వ తేదీ ఉదయం పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబిలీ మందిరంలో గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ ప్రారంభిస్తారు.

కార్యక్రమ వివరాలు: గం. 10-30 ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సంజీవరెడ్డి, గం 11 లకు కేంద్ర సమాజాభివృద్ధిశాఖమంత్రి శ్రీ ఎస్. కె. డే, గం 11-30 రాష్ట్ర ప్రణాళికలమంత్రి శ్రీ వి. బి. రాజు ఉపన్యసిస్తారు. మహాసభ గం 12-30 వరకు జరుగుతుంది.

మధ్యాహ్నం గం 2నుంచీ గం 5 -30 వరకూవివిధ విషయాలపై పరిశీలనా బృందాలు చర్చలు జరుపుతాయి. సాయంత్రం గం 6-30 లకు చైనీస్ గార్డెన్స్‌లో వైజ్ఞానిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.

ఆదివారంనాటి సదస్సుకు ప్రణాళికలమంత్రి శ్రీ వి. బి. రాజు అధ్యక్షత వహిస్తారు. ఉదయం గం 9-30 లకు పరిశీలనా బృందాల నివేదికలను మహాసభ పరిశీలిస్తుంది.

సాయంత్రం గం 5 లకు అభివృద్ధిశాఖ కమీషనరు అదనపు అభివృద్ధిశాఖ కమీషనర్లు ఉపసంహారణోపన్యాసాలు చేస్తారు. గం 6-30 అభివృద్ధిశాఖ సిబ్బంది వినోద, వైజ్ఞానిక కార్యక్రమాలను నిర్వహిస్తారు.

ముంద్రా వాటాలు కొనడానికి ముందుగా ఢిల్లీలో నిర్ణయం

లోక్‌సభలో ఫిరోజ్ గాంధి ప్రకటన

మంత్రి ఆదేశాలను ఆర్థికశాఖ కార్యదర్శి పాటించలేదని ఆరోపణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: చాగ్లా నేతృత్వం సంఘం నివేదికపై చేపట్టబోతున్న చర్చ తిరిగి ప్రారంభమైనది. ముంద్రా సంస్థలలో, ఒకటి అయిన జెస్సప్ ప్రతినిధి శ్రీ సోధానీ ఢిల్లీలో కలకత్తాలో ఉన్న శ్రీ హరిదాస్ ముంద్రాకు పంపిన తంతివార్త చదివారు, దానివల్ల ముంద్రా సంస్థల వాటాలు కొనడానికి జూన్ 21, 25 తేదీలమధ్య బొంబాయిలో కాక అంతకు ముందుగా ఢిల్లీలోనే నిర్ణయం జరిగినట్లు శ్రీ ఫిరోజ్ గాంధి ప్రకటించారు.

ఆర్థికశాఖ మాజీమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎం. పటేల్‌కు వ్రాసిన లేఖలను శ్రీ గాంధీ చదివి వినిపించారు. జీవిత భీమాసంస్థ అధికారులు ఇద్దరిని తొలగించాలని ఆర్థికమంత్రి సూచించగా ఆయన ఉత్తర్వులను కార్యదర్శి పాటించలేదని శ్రీ గాంధి చెప్పారు.

నిన్నటివరకే ఈ వేళకూడా లోక్‌సభ సభ్యులతోను, ప్రేక్షకులతోను క్రిక్కిరిసిఉన్నది.

భాదిల్కర్ ఆరోపణ

ముంద్రా సంస్థలవాటాల కొనుగోలు విషయంచేసుకొని కొన్ని వర్గాలవారు ముంద్రా సంగతి-బయట పెట్టడానికి ఆర్థికశాఖపైన, జాతివిరంచేసిన జీవిత భీమావ్యాపారంపైన దాడిచేయడానికి సమకట్టారని శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ (స్వ-బొంబాయి) ఆరోపించారు.

జాతిపరంచేసే విషయంలో తమకు కొన్ని భావాలను మంత్రివర్గంలోను పార్లమెంటులోనున్న పలువురు కప్పిపుచ్చడం లేదు. వారికి దానిమీద నమ్మకమేమిటి"దని శ్రీ ఖాదిల్కర్ ప్రశ్నించారు.

అటార్నీ జనరల్ ఈ వ్యవహారంలో బాధ్యతను ఆర్థికశాఖ కార్యదర్శిమీదనుంచి తప్పించి మంత్రిమీదకు త్రోయడంలో అధికమైన ఆసక్తి చూపారు. ఆర్థికశాఖ కార్యదర్శి తరఫున వాదించిన శ్రీ మున్షీ కూడా బాధ్యత అంతా మంత్రిమీదికి నెట్టివేశారు" అని కూడా ఆయన అన్నారు.

జీవిత భీమాసంస్థ పార్లమెంటు అదుపులో ఉండాలని, అందుకుగాను లోక్‌సభ పరిశీలక సంఘాన్ని నియమించాలని కూడా శ్రీ ఖాదిల్కర్ చెప్పారు.

కృష్ణమాచారి లేఖలు

ఆర్థికశాఖమంత్రి ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శికి వ్రాసిన లేఖలను శ్రీ ఫిరోజ్ గాంధి (కాంగ్రెసు—ఉత్తరప్రదేశ్) చదివారు. ఆ లేఖలవల్ల జీవితభీమాసంస్థ పనిచేసేపద్ధతిపట్ల మంత్రికి అసంతృప్తి కలిగినదని, ఆ వ్యవస్థను పునర్నిర్మించాలని ఆయన సూచించారని గోచరిస్తున్నది. మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వైద్యనాథన్‌ను, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు శ్రీ వోరాను పనిలోంచి తొలగించాలని మంత్రి సూచించారనికూడా ఆ లేఖలలో ఉన్నది. కాని ఆర్థికశాఖ కార్యదర్శి ఆ లేఖను పాటించలేదని శ్రీ గాంధీ అన్నారు. పైగా శ్రీ వైద్యనాథన్ పదవికాలం తిరిగి పొడిగించడం జరిగినది. తన ఆదేశాలు ఎందుకు ఉల్లంఘించారో చంజాయిషీ ఇవ్వమనికోరుతూ ఆర్థికమంత్రి పంపిన లేఖను కూడా కార్యదర్శి పాటించలేదు.

సోధానీ తంతివార్త

జెస్సప్స్ ప్రతినిధి శ్రీ సోధానీ ఢిల్లీనుంచి కలకత్తాలోఉన్న శ్రీ హరిదాస్ ముంద్రాకుపంపినతంతివార్తనుశ్రీ గాంధీ చదివారు. దానిని 1957 జూన్ 18 న పంపారు. దానిలో ఇలా ఉన్నది: "రాయబారాల్లో నిర్ణయించుకొన్న ధరలకు జెస్సప్స్, బి. బి. సి. ఆర్థికసంస్థలు వాటాలుకొనడానికి జీవితభీమా సంస్థ సిద్ధంగా ఉన్నది. అందుకుగాను ఇక్కడి నుంచి అవసరమైన ఉత్తర్వులు జారీచేస్తున్నాము. టెలిఫోన్ చేయండి. సోధానీ".

ఈ తంతివల్ల ముంద్రా వాటాల తేదీ జూన్ 21, 25 తేదీల మధ్య బొంబాయిలో మొదటిసారి రాయబారాలు జరిపి నిర్ణయించుకొన్న తేదీ కాదని, కాలరోజులు ముందుగా ఢిల్లీలోనే నిర్ణయం జరిగినదని స్పష్టమవుతున్నట్లు శ్రీ గాంధీ చెప్పారు.

విచారణ సంఘానికి లభించిన పాత్యం ఆధారంగా న్యాయమూర్తి శ్రీ చాగ్లా బలిబుచ్చి అభిప్రాయాలు కాక పేరు విధమైన అభిప్రాయాలకు రావడం సాధ్యంకాదని శ్రీ గాంధీ అన్నారు.

మనుషులను తిసే పులులు గురించి శ్రీ కృష్ణమాచారి తన ప్రసంగంలో ప్రస్తావించారు. శ్రీ ఫిరోజ్ గాంధి ఇలా అన్నారు: "కుమాఓన్ పులి (పండిత పంత్ ఉత్తర ప్రదేశ్ లోని కుమాఓన్‌కు చెందిన వారు) దేశాంగశాఖలో ఉన్నంతకాలం మనకు ఏలాంటి భయములేదు. ఆయన అక్కడ ఉన్నంతకాలము, ఆయన దేశాన్ని కనిపెటి చూస్తూ ఉన్నంతకాలమువ్యక్తిస్వామిక రంగంలోని పులులు గురించి మనం ఆందోళన చెందవక్కరలేదు. అవి శాకాహారులు అయిన పులులు."

శ్రీ ఫిరోజ్ గాంధి ఇంకా ఇలా చెప్పారు: "డిసెంబరులో ఈ వ్యవహారాన్ని లోక్‌సభలో చర్చకు తెచ్చాను. ప్రజాక్షేమందృష్ట్యామాత్రమే అందుకు పూనుకున్నాను. అది దేశానికి ప్రభుత్వానికి కాంగ్రెసుపక్షానికికూడా అగ్నిపరీక్షగా పరిణమించినది. మన గౌరవానికి భంగం కలుగనివిధంగా ఈ పరీక్షలోంచి బయటపడ్డామని నా అభిప్రాయం.

"ఆర్థికమంత్రి, ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎమ్. పటేల్‌కు వ్రాసిన లేఖలో జీవితభీమాసంస్థ పనిచేస్తున్నపద్ధతి అసంతృప్తికరంగా ఉన్నదని సూచించారు. దానినిబట్టి ఏప్రిల్ 15 వ తేదీకి ముందుగా సంస్థ వ్యవహారాలు సక్రమంగాలేవన్న పంగతి ఆర్థికశాఖమంత్రికి తెలుసునని స్పష్టం అవుతున్నది. ఆ తేదీని ముంద్రా సంస్థల వాటాలు కొనడానికి మొదటి రెండు వేళలు జరిగినవి.

"ఆర్థికమంత్రి లేఖను ఫైల్‌లో ఉంచాలని శ్రీ పటేల్ ఉత్తర్వు చేశారు. దానిమీద ఏలాంటిదర్శ జరపలేదు.

పటేల్‌తో ముంద్రా భేటీ

"జూన్ 21 వ తేదీని శ్రీ ముంద్రా బొంబాయిలో శ్రీ పటేల్‌ను కలుసుకొనడం ఎలా జరిగిందో ప్రధాన న్యాయమూర్తి శ్రీ చాగ్లాకు అర్థము కాలేదు. ఆయన ఈ చిక్కు విడదీయలేకపోయారు. ఆ సంస్థల వాటాలు కొనడానికి జీవిత భీమాసంస్థ సిద్ధముగా ఉన్నదని శ్రీ ముంద్రాకు ఎలా తెలిసిందో?

"మార్కెట్‌లో 'డొంగ వాటాపత్రాలు' ఉన్నవని ఆర్థికమంత్రి హెచ్చరించారు. ఈ హెచ్చరికను ప్రధాన కార్యదర్శి, భీమాసంస్థ కూడా పాటించవలసినది. కాని వారు దానిని పాటించలేదు.

"'డొంగ వాటాపత్రాలు' ఉన్నవని తెలిసినప్పుడు ఈ కొనుగోలు జరగకుండా ఆర్థికమంత్రి ఎందుకు నిరోధించలేదో నాకు అర్థం కావడం లేదు.

"ఇకముందు ప్రజలసొమ్ము అధిక మొత్తాలలో పెట్టుబడి పెట్టేటప్పుడు, ఖర్చు చేసేటప్పుడు కూడా మంత్రులు వ్రాతిమూలకముగా కార్యదర్శులకు ఆదేశాలు ఇవ్వడం మంచిదని సూచిస్తున్నాను."

ముఖర్జీ సూచన

పార్లమెంటు సంఘం ఒకటికాని, కొన్ని సంఘాలుకాని నిరంతరాయంగా సమావేశం జరుపుతూ ఇంకా పరిశోధన సాగించాలని ఆచార్య హీరేన్ ముఖర్జీ (కమ్యూనిస్టు) సూచించారు.

శ్రీ ఫిరోజ్ గాంధీ చెప్పిన మాటలు విన్న తరువాత "తన శాఖలో ఏమి జరుగుతున్నదో తనకు తెలియదని మాజీ ఆర్థికశాఖమంత్రి చెప్పుకొనడానికి వీలు లేదని శ్రీ ముఖర్జీ అన్నారు.

శ్రీ హరిదాస్ ముంద్రాతో న్యాయశాఖమంత్రి శ్రీ ఎ. కె. సేన్‌కు కొంత సంబంధం ఉన్నదని ఆచార్య ముఖర్జీ చేసిన ఆరోపణను శ్రీ సేన్ ఖండించారు. "ఈ విషయంలో మావద్ద కొంత భోగట్టా ఉన్నది. దానిని పరిశీలించడం మంచి"దని శ్రీ ముఖర్జీ అన్నారు.

శ్రీ ముఖర్జీ ఇంకా ఇలా చెప్పారు: "కేంద్ర న్యాయశాఖ మంత్రి లోగడ బారిస్టర్ హోదాలో ముంద్రాకు న్యాయసలహాదారుగా ఉన్నారనే భావం ప్రభుత్వవర్గాలలోను, ప్రధాన మంత్రికి కూడా ఉన్నట్లు గోచరిస్తుంది. ఆయన అంతకన్న పెద్దహోదాలో నే ఉన్నారని తెలుస్తున్నది. శ్రీ సేన్ జెస్సప్స్ డైరెక్టరుగా ఉన్నకాలంలో రిఛర్డ్‌సన్, క్రుడాస్ సంస్థకు సంబంధించిన కొన్ని అనుమానాస్పదమైన వ్యవహారాలు జరిగినవి. వాటి ప్రసక్తి శ్రీ చాగ్లా జరిపిన విచారణలో కూడా వచ్చినవి.

"న్యాయశాఖ మంత్రి గురించి నాకద్ద ఇంకా చాల భోగట్టా ఉన్నది. దానిని ఈసందర్భంలో పత్రికకు నివేదించ దలంచడంలేదు. కాని దానిని పరిశీలించి న్యాయశాఖ మంత్రిగురించిన నిజం తెలుసుకోవడం అవసరం."

పండితపంత్ ఖండన

దేశాంగశాఖమంత్రి పండిత గోవింద వల్లభ పంత్ చర్చలో పాల్గొంటూ చాగ్లా నివేదికకు సంబంధించి వంతమట్టుకు దాని విషయంలో జరిపే చర్యలను ప్రధాని ప్రకటించిన తీర్మానంలో పేర్కొన్నట్లు సూచించారు. ఆర్థికశాఖమంత్రి రాజీనామా ఇచ్చారు. దాని గురించి చెడ్డలు గురించి అంతకుమించిన పరిశీలన అవసరం లేదు.

పండిత పంత్ ఇంకా ఇలా చెప్పారు: "ముంద్రా వాటాల కొనుగోలు విషయంలో అవలంబించిన పద్ధతిని ప్రభుత్వం పూర్తిగా గర్హించినది. ఆ లోపం తప్పు. అక్రమము. అంతే కాదు. అందుకుగాను రూపొందించిన అమలుపరచిన నిబంధనలకు విరుద్ధంగా జరిగినది. దీనినిగురించి భిన్నమైన అభిప్రాయానికి రావడానికి ఆస్కారం లేదు.

"ప్రభుత్వం నిర్వహించే పక్షం తరంతెట తాను ప్రభుత్వం చేసిన పొరపాట్లు విమర్శించి, విచారణ జరపాలని కోరిన సందర్భాలు రాజకీయ చరిత్రలో చాల అరుదు.

"కాంగ్రెసుపక్షం జాగరూకత వహించి ఉన్నదనే విశ్వాసం ప్రజలకు కలగడానికి ఇది తోడ్పడుతుంది."

శ్రీ కృష్ణమాచారిని కొనియాడుతూ పండిత పంత్ ఇలా అన్నారు: "మా సహచరులలో సునిశితమైన ఆలోచనా శక్తి కలిగినవారు సభలో లేకపోవడము, ఆయన సేవాభాగ్యాన్ని దేశం కోల్పోవడము నిజంగా విచారంగా ఉన్నది.

"కొందరు సభ్యులుచేసిన దూషణ రాజకీయ రంగంలో మరి గౌరవ ప్రతిష్ఠలను మంటగలిపి వారిని కళంకం పాలుచేసేదిగా ఉన్నది.

"తమ కృషిఫలితమే ఈ నివేదిక అని కొందరు భ్రమిస్తున్నారు. డాకర్ రాంసుభాగ్ సింగ ప్రశ్న వేసిన నిమిషం మొదలుకొని ఈ క్షణం వరకు జరిగిన వ్యవహారం అంతా మనదేశంలో ప్రజాస్వామ్యం అభివృద్ధిలో చరిత్రాత్మకమైన సంఘటనగా పరిగణించవచ్చు. ఈ గౌరవం కాంగ్రెసు పక్షంలో ఉన్న మాకు మాత్రమే దక్కుతుంది. ఇది మరెవరికీ చెందదు. ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణలో లోపం ఉన్నదని గుర్తించినప్పుడల్లా కాంగ్రెసు సభ్యులు సంకుచితమైన రాజకీయపక్ష దృక్పథం విడిచిపెట్టి తమ పక్షానికి కాక దేశానికి అధికమైన ప్రాధాన్యమిస్తూ వస్తున్నారు.

ఆర్థిక విధానాలు

"ఈ చర్చలో ప్రభుత్వ ఆర్థిక విధానాల ప్రసక్తికచ్చినది. చాగ్లా విచారణకు ఆర్థిక విధానాలకు సంబంధం ఏమీలేదని ప్రధాన మంత్రి స్పష్టపరచారు. ఒకానొక వ్యవహారం గురించిన మంచిచెడ్డలు పరిశీలించమని మాత్రమే చాగ్లా సంఘాన్ని కోరాము. తనకు లభించిన పాత్యం ఆధారంగా ఆ బాధ్యతను పాధ్యమైనంత చక్కగా విచారణ సంఘంనిర్వర్తించినది. అందువల్ల ఆర్థిక విధానాలు గురించిన ప్రశ్న ఉత్పన్నం కావడానికి అవకాశం ఏమీలేదు.

"ఈ వ్యవహారం సంబంధించినంత మట్టుకు ఇది ప్రభుత్వస్వామిక రంగానికి, వ్యక్తిస్వామిక రంగానికి కూడా గౌరవ ప్రదమైనదేమీ కాదు.

"కాంగ్రెసు పక్షం వ్యక్తి స్వామిక రంగం అభివృద్ధి పరచడానికి తోడ్పడుతూ ఉన్నడబ్బు అంతా ఆ రంగానికి ఇవ్వాలని కోరుతున్నదని కొందరు అన్నారు. ప్రభుత్వం ఇటీవల జరిపిన చర్యలనుకూడా వారు మరచిపోయారు. సంపద పన్నూ, వ్యయం పన్నూ ప్రపంచంలో మరెక్కడో అయినా విధించారా? లాభాలపన్నూ బోనసుపన్నూ ఇతర పన్నులు ఒకవరం వారిపట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రేమను సూచిస్తున్నవా? క్రిందటి రెండుమూడు పంచవర్ష సంవత్సరాలలో ఈ సభ ఆమోదించిన చట్టాలు ఏమి సూచిస్తున్నవి?

"జీవిత భీమాసంస్థ స్వపరిపాలనాధికారం కలిగిన సంస్థ. ఆ సంస్థ వ్యవహారాలను ప్రభుత్వం స్వయంగా నిర్వహించడంలేదు. ఎవరైనా ఒక సిద్ధాంతాన్ని ఆమోదించినంతమాత్రంచేత ఆతడే వివరాలు అన్నీ తయారుచేసి ఇవ్వాలనికాని, చట్టంలో పేర్కొన్న పద్ధతిని అనుసరించ రాదనికాని అర్థం కాదు.

విచారణ పద్ధతి

"ఇకముందు ఇలాంటి విచారణ సంఘాలు అనుసరించవలసిన పద్ధతి గురించి కూడా మనం చాలా ఆలోచించవలసి ఉన్నది. ఈ విచారణ సందర్భంలో ఏర్పడిన చిక్కు బిటన్‌లోకూడా వచ్చింది. మొదటి పర్యాయం దేశంలో మనం ఇలాంటి విచారణ జరిపాము. అందుచేత ఆలాంటి విచారణ సంఘాలకు మార్గదర్శకంగా ఇతమిత్థమని ఒక పద్ధతి మనం రూపొందించలేక పోయామంటే ఆశ్చర్య పడవలసిన పనిలేదు.

మంత్రుల బాధ్యత

"మంత్రుల బాధ్యత ఇంగ్లండులోను, ఈ విచారణ సందర్భంలోను కూడా పదేపదే చర్చకు వచ్చినది. దానినిగురించి నిర్దిష్టంగా చెప్పడం కష్టం. మంత్రి తప్పు ఏమీ లేదని, ఆక్షేపణకు కాని విమర్శకు కాని పాత్రమయే చర్య ఏమీ మంత్రి జరపలేదని ఋజువుచేయగలిగిన సందర్భాలలో తప్ప మంత్రి బాధ్యత వహించవలసినదేనని నా అభిప్రాయం. ఈ విషయంలో లోపున ఇవ్వడంకన్నా కొంత కఠినంగా ఉండడమే మంచిది."

సివిల్ సర్వీస్ ఉద్యోగులను ప్రశంసిస్తూ పండిత పంత్ ఇలా అన్నారు:- "మన ఉద్యోగులు ప్రపంచంలో మరెక్కడోలేని ఉద్యోగులకు సామర్థ్యంలో తీసిపోరు.

తమ యోగ్యతను పార్లమెంటు గుర్తిస్తున్నదని వారు తెలుసుకొనడం అవసరం. ఇప్పటివరకే ఇకముందు కూడా వారు భక్తి విశ్వాసాలతో సామర్థ్యంతో దేశానికి సేవచేయడానికి అదితోడ్పడుతుంది."

అశోకమెహతా సూచన

శ్రీ అశోకమెహతా (సోషలిస్టు) జీవిత భీమా సంస్థ నెలకొల్పినది మొదలుకొని ఆ సంస్థ పెటుబడిపెట్టిన సందర్భాలన్నిటి గురించి విచారణ జరపాలని కోరారు. "చాగ్లా సంఘం విచారణవల్ల ఉన్నతవర్గాలలో ఉన్న అసామర్థ్యం, దిగ్భ్రమనుకొలిపే అమాయకత్వం బయటపడినవి. నిర్దిష్టమైన విధానం అంటూ లేకపోవడంచేతనే ఈ వ్యవహారంలో పొరపాట్లు చేయడము తప్పటడుగులు వేయడము జరిగిం"దని కూడా ఆయన అన్నారు.

చర్చలో పాల్గొన్న ఆఖరిసభ్యుడు శ్రీ మెహతా. వ్యక్తిస్వామికరంగం ఉండడానికి అనుమతించినంతకాలము ఆ రంగానికి కావలసిన పెట్టుబడి ద్రవ్యాన్ని జీవిత భీమా సంస్థ ఇవ్వక తప్పదని ఆయన చెప్పారు.

న్యాయమూర్తి శ్రీ చాగ్లా, అటార్నీ జనరల్ శ్రీ ఎమ్. సి. సెతల్వాడ్ విచారణ పడిపినపద్ధతిని కొనియాడుతూ, నిజం తెలుసుకోవాలనే పట్టుదలతో వారు కృషిచేశారని శ్రీ మెహతా అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "శ్రీ సెతల్వాడ్ ప్రసంగాన్ని కొందరు అధికారులపై ఆయనచేసిన విమర్శనను ప్రధానమంత్రి చదవాలని కోరుతున్నారు. అది చదివితే కొందరు నిజం కప్పిపుచ్చడానికికాక అబద్ధం సూచించడానికి ప్రయత్నించినట్లు గోచరిస్తుంది.

"ప్రస్తుతం ఆర్థికశాఖ నిర్వహిస్తూన్న ప్రధానమంత్రి పేటుబడుల విషయంలో జీవితభీమాసంస్థ అనుసరించడానికి నిర్దిష్టమైనవిధానం రూపొందించాలని కోరుతున్నాను. ఇలాంటి ప్రభుత్వ సంస్థల స్వపరిపాలనాధికారంగురించి పరిశీలించడానికి ప్రధాని ఒక సంఘం నియమించడంకూడా అవసరం."

తరువాత చాగ్లా సంఘం నివేదికపై చర్చకు ప్రధాని శ్రీ నెహ్రూ సమాధానం ఇచ్చారు.

న్యాయశాఖమంత్రి వివరణ

అంతకుముందు న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ చర్చలో పాల్గొంటూ తాను ఎప్పుడూ కలకత్తాలో శ్రీ హరిదాస్ ముంద్రా న్యాయ సలహాదారుగా పనిచేయలేదని శ్రీ ముంద్రా తరఫున కలకత్తా హైకోర్టులో ఏ వ్యాజ్యంలోను వాదించలేదని చెప్పారు.

శ్రీ సేన్ ఇంకా ఇలా చెప్పారు: "మొదటిసారి నేను శ్రీ హరిదాస్ ముంద్రాను 1954లో కలుసుకొన్నాను. రెండవసారి 1956 లో కలుసుకొన్నాను. అప్పట్లో జెస్సప్స్ సంస్థలో తీవ్రమైన సమస్య జరిగినది. శ్రీ ముంద్రాను కలుసుకొని ఆ వివాదం పరిష్కరించాను. 1956 ఆగస్టులో జెస్సప్స్ డైరెక్టరుగా పన్నునియమించాడు. మంత్రి అయినవెంటనే ఆ పదవికి రాజీనామా సమర్పించాను."

న్యాయమూర్తి చాగ్లాపై విమర్శ

శోచనీయమని ప్రధాని నెహ్రూ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: చాగ్లా నివారణ సంఘం నివేదికపై లోక్‌సభలో చర్చకు సమాధానమిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ఇలా చెప్పారు: "నేను ఇదివరకు న్యాయమూర్తి శ్ర

బిందెనీరు 8 అణాలు కొబ్బరికాయ 1-8-0

శ్రీశైల యాత్రికులకు చేసిన సౌకర్యం!

[స్వకీయ విలేఖరి]

మార్కాపురం, ఫిబ్రవరి 17: శ్రీశైల మల్లికార్జునుని శివరాత్రి పర్వదినమున దర్శించవచ్చిన సుమారు 150 వేలమంది యాత్రికులకు కలిగిన మొట్టమొదటి ఇబ్బంది 'నీరు.' స్నానం చేయడానికి పాలూన్య యాత్రికులు పాతాళగంగవరకు మూడు మైళ్ళు వెళ్ళవలసివచ్చింది. అలా వెళ్ళి తేనివారు బిందెకు 8 అణాలిచ్చి నీరు కొనుక్కున్నారు.

మరికొన్ని అనుభవాలు చెప్పుకోతగినవి ఇవి:

ఒక పోడాఖరీదు 4 అణాలు, అరకప్పు కాఫీ 4 అణాలు, కొబ్బరికాయ వంద 8 అణాలనుంచి శివరాత్రికోజుకు రూపాయిన్నరవరకు పెరగడం, దేవస్థానం భోజనశాలలో 12 అణాలకే భోజనం లభించగా ఇతర హోటళ్ళలో రు. 8 వరకు లభించడం, విశేషాలు.

రోడ్డురవాణా, ఆరోగ్యశాఖాధికారులు, ఈసు ఏర్పాట్లు గావించారు. పోలీసు బందోబస్తు చక్కగా చేపట్టారు. రైల్వే అధికారులు ప్రత్యేక రైళ్ళు నడపడం ఒక సౌకర్యం.

ధవళేశ్వరం పి. డబ్ల్యు. డి. కార్మికుల సంఘం

రాజమండ్రి, ఫిబ్రవరి 19: ధవళేశ్వరం పి. డబ్ల్యు. డి. వర్క్ షాప్ కార్మికుల సర్వసభ్యసమావేశం, శ్రీ కొండ్రు వెంకటస్వామి కెట్టి అధ్యక్షతన 16 వ తేదీన జరిగింది. సభారంభంలో మహర్షి బులుసు పాపయ్యశాస్త్రి మరణానికి సానుభూతి తెలియచేశారు. క్రిందిసూచిత కార్యనిర్వాహక వర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

గౌరవాధ్యక్షులు: శ్రీ యం. వి. భీమసుందరం, శ్రీ కలబరిగి రామారావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ పాలాటి అప్పారావు, సహాయ కార్యదర్శి: శ్రీ ముంగండి వీరాస్వామి, కోశాధికారి: శ్రీ జి. వి. కోటేశ్వరరావు, శ్రీ యడ్ల సుదర్శనం, శ్రీ నిడదవోలు అచ్యుతరామయ్య, శ్రీ కొల్లు పోతురాజు, శ్రీ దండుమహంతి వెంకటేశ్వరరావు, శ్రీ పిన్నింటి ఆదికారాయణ, శ్రీ జక్కానివిజయి, శ్రీ ముద్దూరి సూర్యనారాయణ, శ్రీ మేటేటి వెంకటేశ్వరరావు, శ్రీ రాచకొండ శ్రీరామమూర్తి, శ్రీ మాలాజాలీ సభ్యులు.

సరస్వతీ గానసభ నూతన కార్యవర్గం

కాకినాడ, ఫిబ్రవరి 18: సరస్వతీ గానసభ సర్వసభ్య సమావేశం యిటీవల జరిగింది. క్రింది కార్యవర్గం నూతన సంవత్సరానికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ కె. యస్. నరసింగరావు, ఉపాధ్యక్షులు: మేడిశెట్టి వెంకటరావుగారు, కార్యదర్శులు: సి. యస్. శ్రీనివాసరావు, మునుగంటి శ్రీరామమూర్తిగారలు.

సభ్యులు: శ్రీయుతులు: దంటు శాస్త్రిరావు, మల్లిపూడి పల్లంరాజు, యం. వి. శాస్త్రి, యం. యస్. వరకరే, బలుబరి యిబ్బరాజుపంతులు, టి. కె. వి. శాస్త్రి, పి. పార్థసారథి, లక్కరాజు సుబ్బారావు, మునుగంటి వేంకటరావుపంతులు, బులుసు శ్రీరామమూర్తి, వి. వి. ఆర్. సుబ్బారావు, యం. జగన్నాథాచారి, మంత్రి ప్రగడ సుబ్రహ్మణ్యం, కిలంబి రంగాచార్యులు, యం. వి. యస్. శర్మ.

భారతీయ వైద్యమండలి రాజమండ్రి శాఖ

రాజమండ్రి, ఫిబ్రవరి 18: భారతీయ వైద్యమండలి పట్టణశాఖ వార్షిక సమావేశం, మొన్న శ్రీ జాట్ల సత్యనారాయణరాజు అధ్యక్షతన జరిగింది.

నూతన సంవత్సరానికి శ్రీ ఎం. ఇమాదుద్దీన్ (ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి) అధ్యక్షులుగానూ, పి. ఎస్. కళుంతలత్మగారిని కార్యదర్శినిగానూ ఎన్నుకున్నారు.

గత సంవత్సర నివేదికను ప్రస్తుత కార్యదర్శి శ్రీ భావరాజు రామచంద్రరావు చదివి సమర్పించారు.

విశాఖ వైద్యకళాశాల ప్రధానాధికారి లెఫ్టినెంటుకర్నల్ శ్రీ జి. వి. ఎస్. మూర్తి ప్రసంగిస్తూ, 'ఉద్రిక్త పరిస్థితి విరోధి ఔషధములు' ఉపయోగ, దుర్వినియోగములు, వివరించారు. 'దెబ్బలు-మొచేతి ముడుపు' గురించి లెఫ్టినెంట్ కర్నల్, మల్లిమడుగుల వెంకటరమణమూర్తి విపులంగా ప్రసంగించారు. శ్రీ పాతూరి తిరుమలరావు (పిల్లల వైద్యనిపుణులు-విశాఖ వైద్యకళాశాల అధ్యాపకులు) 'పసిపిల్లల ఆహారపోషణ-బాలల సంరక్షణ' అనే అంశంపై ప్రసంగం చేశారు.

తర్వాత జరిగిన బహిరంగసభలో 'సామాన్యవ్యక్తి-వైద్యవృత్తి' అనే విషయంపై శ్రీ గాజేపల్లి వెంకట సూర్యనారాయణమూర్తి, ఉపన్యసించారు. శ్రీ భావరాజు రామచంద్రరావు వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

సభలు - సమావేశాలు

అమలాపురం తాలూకా ప్రాథమికోపాధ్యాయ సప్తమ మహాసభ కామన గురువుగ్రామంలో వచ్చేనెల మొదటివారంలో ప్రారంభమై విదుర్లో జులపాటు జరుగుతుందనీ, ప్రముఖ విద్యావేత్తలు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు ఉపన్యసిస్తారనీ ఆహ్వానపంపుకార్యదర్శి శ్రీ పేరి లక్ష్మీనారాయణ ప్రకటించారు.

అనంతపురంజిల్లాలో 380 గ్రామాలలో శిస్తుమాఫీ

రెవెన్యూ అధికారుల సిఫార్సు: గవర్నరు శ్రీ సచార్ వెల్లడి

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, ఫిబ్రవరి 20: జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు చెందిన సుమారు 880 గ్రామాలలో శిస్తు మినహాయింపు ఇవ్వాలని రెవెన్యూ అధికారులు సిఫార్సుచేసినట్లు గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ తెలిపారు. ఇవన్నీ పంటలు బాగా దెబ్బతిన్న గ్రామాలని చెప్పారు. వేరుశెనగ పంటకు కూడా శిస్తుమాఫీ సిఫార్సు చేశారని వెల్లడించారు. మంచినీటి బావులు లోతుచేయడానికి ఉదారంగా గ్రాంట్లు, వ్యవసాయానికి ఉద్దేశించిన బావులకు సబ్సిడీలు ప్రభుత్వం ఇవ్వగలదని చెప్పారు. కరువు పనులను ప్రారంభించే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తుందని వివరించారు.

శ్రీ సచార్ జిల్లాలో తమ పర్యటన ముగించారు. నిన్న గుంతకల్లు నుంచి హైదరాబాదుకు బయలుదేరారు.

వరంగల్లులో నటరాజ గానసభ ఏర్పాటు

వరంగల్, ఫిబ్రవరి 17: నగరప్రముఖ వర్తకులు శ్రీ ఆకారపు రాజా చెన్న విశ్వేశ్వరరావు తమ తండ్రి కీ. శే. నరసింగంగారి అభిమానితనికి అనుగుణంగా "నటరాజ గానసభ" అను సంస్థను ఏర్పాటుచేశారు. పలువురు సంగీత విద్వాంసులు అభిమానులు హాజరైన ఈ సభకు శాసనసభ్యులు శ్రీ యం. యస్. రాజలింగం అధ్యక్షతన వహించారు.

"పద్మశ్రీ" ద్వారం వెంకటస్వామి నాయుడు ఈ సంస్థకు ప్రారంభోత్సవం చేశారు.

"హృదయాన్ని రసమయ మొనర్చి ఉల్లాసవికసితం చేసే సంగీతకళను పోషించటానికి ప్రజలు పూనుకోవాలనీ నటరాజ గానసభ అందుకు అనురూపం కావాలని శ్రీ నాయుడు ఆశించారు.

శ్రీ రాజలింగం తమ ప్రసంగంలో, ఆకారపు నరసింగంగారికి ఆయుర్వేద, సంగీత, సంస్కృతములలోగల శ్రద్ధాసక్తులు నిదర్శనంగా అవంతిలక్ష్మీఆయుర్వేద కళాశాల, విశ్వేశ్వర సంస్కృత కళాశాల, నటరాజ గాన కళాశాలలు ఉండిపోగలవన్నారు. ఒక సంస్థను నెలకొల్పడమే గాక అది దిగ్విజయంగా నడచేందుకు కావలసిన ఆదాయ మార్గాన్ని కూడా జరిపరచటమే కీ. శే. నరసింగంగారి ప్రత్యేకత అన్నారు. శ్రీయుతులు రామకోటీశ్వరరావు, శ్రీరాం చంద్రమౌళి, వీరశైవలింగశాస్త్రి ప్రసంగించిన తర్వాత శ్రీమతి మంగతాయమ్మ ఫిడేలు కచేరీ జరిగింది.

పెంటపాడు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 18: పెంటపాడులోని యస్. టి. వి. యన్. హిందూ ఉన్నతపాఠశాల 38 వ వార్షికోత్సవం 15 వ తేదీన జరిగినది. ఉదయం పాఠశాలస్థాపకుల చిత్రపటములతో ఊరేగింపుచేశారు.

సాయంత్రం శ్రీ కె. పార్థసారథి ప్రసాద్ అధ్యక్షతన సభ జరిగినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. గంగాధరం స్వాగతమిచ్చారు. ప్రధానోపాధ్యాయులు బాధ్యతనిచ్చేదికక, విద్యార్థి నాయకులు సంఘనివేదిక సమర్పించారు.

శ్రీ జి. మల్లిఖార్జునరావు తదితరులు ప్రసంగించారు ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు. తర్వాత విద్యార్థులు విచిత్రవేషాలు, నాటికలు మొదలైనవి ప్రదర్శించారు.

'మే'నెల మొదటివారంలో నాటకకళాపరిషత్తు సభలు

గుడివాడ, ఫిబ్రవరి 18: 'మే'నెల మొదటివారంలో ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఇరువదవ వార్షిక మహాసభలు ఇక్కడ జరపటానికి సన్నాహాలు చేస్తున్నారు. నాటక, నాటికా పోటీలలో పాల్గొనేవారు వివరాలకు దరఖాస్తు ఫారాలకు కార్యాలయానికి వ్రాయాలని కార్యదర్శి శ్రీ పసల సూర్యచంద్రరావు ప్రకటిస్తున్నారు.

శ్రీసమర్థరామదాసు నవమి ఉత్సవాలు

మదరాసు, ఫిబ్రవరి 19: ఎగ్మూరులోని సమర్థసేవకులు ఈ ఏడాది మామూలుగా 12 తేదీనుండి 14 వరకు సమర్థ రామదాసు నవమి ఉత్సవాన్ని నెం 87 ఎగ్మూరు హైరోడ్డువద్ద జరిపారు. జగద్గురు చంద్రశేఖరేంద్ర సరస్వతి శ్రీ శంకరాచార్య (కంచి కామకోటిపీఠం) భగవత్ పతాకను ఎగురవేసి ఉత్సవాలకు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భమున ఆచారప్రకారం సమర్థరామదాసు అష్టోత్తరం రామాంజనేయ సహస్రనామం, రుద్రమంత్ర జపం, నారాయణీయం భజన, సంగీత కచ్చేరీలు జరిగాయి. గోమాతపూజ, ఆంజనేయపూజ, పేదలకు అన్నప్రదానంతో ఉత్సవాలు ముగిశాయి.

నిరక్షరాస్యత నిర్మూలన బాధ్యత

విద్యార్థులకు శ్రీ పట్టాభి సీతారామయ్య సలహా

విజయవాడ, ఫిబ్రవరి 19: శ్రీ యస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. కళాశాల విద్యార్థి సంఘం ముగింపు సమావేశం 15 వ తేదీన జరిగింది. శ్రీ సి. యస్. నరసింహం అధ్యక్షతన వహించారు.

కళాశాలకు చెందిన క్రీడా, పారస్పత, తదితర సంఘాల కార్యదర్శులు నివేదికలు చదివారు. శ్రీ డి. వి. కృష్ణయ్య స్వాగతమిచ్చారు. శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య ముగింపు ఉపన్యాసం చేస్తూ దేశంలో నిరక్షరాస్యత, నిరుద్యోగం నిర్మూలించడానికి విద్యార్థులైన యువకులు పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉత్తమపౌరులుగా తయారు కావాలని కోరారు. తెలుగుభాష, సాహిత్యం నిక్షేపతనుచాటి, పరిశోధన కూడా చేయాలని సూచించారు. పెద్దల సలహా స్వీకరిస్తూ కొంగ్రెసును నిర్వహించాలిన బాధ్యత యువకులదే నన్నారు.

శ్రీమతి కొమర్రాజు అచ్చమాంబ బహుమతులు పంచారు. శ్రీ యస్. సి. లక్ష్మణాచారి వందనమర్పించారు.

రేపల్లెలోని జిల్లాబోర్డు వైద్యశాల

ప్రభుత్వానికి పురపాలకుల విజ్ఞప్తి

రేపల్లె, ఫిబ్రవరి 18: పురపాలక సంఘం ఇటీవల శ్రీ గొల్లపూడి విజయరామయ్య అధ్యక్షతన సమావేశమై జిల్లాబోర్డు వైద్యశాలను ప్రభుత్వం నిర్వహించాలనీ, అగ్నిమాపక దళం ఏర్పాటు చేయాలనీ, కోరుతూ తీర్మానించారు. రైలు స్టేషనుకు పోయేరోడ్డును తారురోడ్డుగా మార్చేందుకు, మరికొన్ని రోడ్లనిర్మాణానికి, మరుగుదొడ్ల నిర్మాణానికి, సుమారు రు 30 వేలు మంజూరు చేశారు.

ఒక ప్రత్యేక సమావేశంలో శ్రీ యన్నం వెంకటకృష్ణారావును ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

ప్రభుత్వానికి పుంగనూరు తాలూకా రైతుల విజ్ఞప్తి

పుంగనూరు, ఫిబ్రవరి 16: తాలూకా రైతుమహాసభ 8 తేదీన శ్రీ బాడాల కృష్ణమూర్తి అధ్యక్షతన శెట్టిపేటలో జరిగింది. తాలూకాలో అనావృష్టివల్ల పంటలు పూర్తిగా పోయినందున శిస్తు మాఫీ ఇవ్వాలని, చౌకదుకాణాలు తెరవాలనీ, కరువు పనులు ప్రారంభించాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తాలూకా రైతు సంఘ అధ్యక్షులుగ శ్రీ బాడాల కృష్ణమూర్తిరావు, కార్యదర్శిగ శ్రీ కె. కామరాజు, ఉపాధ్యక్షులుగ శ్రీ కె. యల్. వెంకట్రాజులను ఎన్నుకున్నారు.

ఆలీరజా మృతి

హైదరాబాదు, ఫిబ్రవరి 19: ప్రముఖ ఆటగాడు దర్శన్ ఆలీరజా నేడు మృతి చెందాడు. సంతాప సూచకంగా నేడు జరుగుతున్న ఆటలపోటీలో ఒక నిముషంసేపు మౌనం వహించారు.

బ్రిటిషు నౌక ప్రేలుడు

44 గురు భారతీయుల మరణం

కెహారిన్, ఫిబ్రవరి 20: నిన్న మనామా హార్బరులో బ్రిటిషు నౌక సెయిబ్టన్ నిప్పంటుకొని పేలిపోయింది. ఈ ప్రేలుడువల్ల ఒక బ్రిటిషు కాపెను, 44 గురు భారతీయ నావికులు మరణించారు.

ఈ నౌకలో 1550 టన్నుల ప్రేలుడు వస్తువులున్నాయి. ఇది ఆబుదన్‌కు వెళ్లవలసి ఉన్నది. ఈ ప్రేలుడు వస్తువులలో 80 టన్నులవరకు దిగుమతిచేశారు. అంతలో నౌకకు నిప్పంటుకొని ప్రేలిపోయింది. ఫిబ్రవరి 18 వ తేదీనే ఈ నౌకలో అగ్నిప్రమాదం జరిగింది. అయితే అప్పుడు మంటలన్నీ పూర్తిగా చల్లార్చివేశారని అనుకొన్నారు.

ఈ నౌకలోనించి 17 గురిని సంరక్షించారు. ఇది ఇప్పుడు సంవత్సరకు మునిగిపోయింది. దీనిలో ఇంకా 70 టన్నుల ప్రేలుడు వస్తువులున్నాయి. ఇందువల్ల నౌకలు ఉన్నవారిని సంరక్షించడానికి విభాగం ఏర్పడింది. ఈ నౌకలో మొత్తం 11 గురు ఆంగ్లేయులు, 50 మంది భారతీయులు. 1 చైనాదేశీయుడు పనిచేస్తున్నారు.

కాలిఫోర్నియాలో మంచు తుపాను

209 మరణం

న్యూయార్క్, ఫిబ్రవరి 19: ఈ వారం అంతా ఈ ప్రాంతంలో మంచు తుపాన్ వీచింది. దీనివల్ల 209 చనిపోయి ఉంటారని అనుకుంటున్నారు. దీనివల్ల దక్షిణ కాలిఫోర్నియాలో పల్లపు ప్రదేశాలన్నీ మునిగిపోయాయి. అమెరికా తూర్పు ప్రాంతాలలో వాతావరణ పరిస్థితి బాగా బాగుపడింది. పడమటి కోస్తాలో అంతా తుపాన్ ప్రమాదాల హెచ్చరికలు చేశారు. తుపాను గంటకు వలభైమైళ్ల వేగంతో విజృంభించ గలదని అనుకుంటున్నారు.

లాస్ ఏంజలిస్ వీధులు వరదలప్రవాహాలతో మునిగిపోయాయి. ఈ సందర్భంలో కొన్ని కారులు కొట్టుకుపోయాయి.

వాషింగన్ వీధులలో ఇటీవల ఎన్నడు కనీ వినీ ఎరగనంతటి అడ్డంకు లేర్పడ్డాయి. వీధులన్నీ మంచుతో నిండిపోయాయి. 2 లక్షలమంది ప్రభుత్వోద్యోగులు తమతమ కార్యాలయాలు చేరుకోడానికి నానాయాతనలు పడ్డారు. ప్రత్యేక వ్యక్తుల కార్లతో రోడ్లు కొన్ని మైళ్లి వరకుస్తంభించిపోయాయి. మంచులో దిగజారిపోయే బస్సులవల్ల కొన్నివల్ల పరిస్థితి మరింత విషమించింది.

పశ్చిమ జర్మనీ అప్పుల తీర్మానం

రూపాయి వసూళ్లకు బాన్ ప్రభుత్వంవైముఖ్యం

బాన్, ఫిబ్రవరి 19: తాను ఇచ్చే బాకీని విదేశద్రవ్యం ఇచ్చేగాని, రూపాయలుఇచ్చి తీర్చడానికి తాను అంగీకరించదని పశ్చిమ జర్మనీ భారతదేశానికి తెలియజేసింది.

బాన్‌లోని భారత రాయబారి కార్యాలయం ఉద్యోగులు నేడు ఈ విషయాన్ని వెల్లడిచేశారు. "డాలరు దేశాలకు, పశ్చిమజర్మనీకి, పరుకుఎసుమతులను అధికం చేసుకొని, ఈ బాకీని తీర్చడానికి ప్రయత్నం చేస్తాము. అదీకాక, క్రమక్రమంగా రూపాయలను పుచ్చుకున్నందువల్ల వచ్చే లాభాలు పశ్చిమ జర్మనీకే తెలుస్తాయి" అన్నారు.

మూర్ కేలాలో ఉక్కు కర్మాగారం నిర్మాణానికి క్రుప్ ఆధ్వర్యంలో పని చేసున్న జర్మనీ ఉక్కు కర్మాగారాల సంఘం మొదటి 6000 లక్షల మార్కుల దాకా అప్పు ఇవ్వడానికి ఒప్పుకుంది. అందులో ఇంకా 500 లక్షలు బకాయి పడింది. ఈ మొత్తాన్ని పశ్చిమ జర్మన్ ప్రభుత్వం ఒప్పుకొని, వ్యవహారం పరిష్కారం చేసింది. ఇంకో మూడుసంవత్సరాలపాటు ఈ పరపతిని పెంచడానికి గూడా ఆమోదించింది.

మొదట అనుకున్నమాట ప్రకారం అయితే, ఈ అప్పులో అధిక భాగాన్ని ఈ సంవత్సరంలో తీర్చవలసి వుంటుంది. ఇప్పుడు చేసుకున్న ఏర్పాటు ప్రకారం 1960 లో ఈ బాకీ తీర్చడం మొదలు పెటవచ్చు.

పాకిస్తాన్‌లో కంట్రోళ్లు తొలగింపు

కరాచీ, ఫిబ్రవరి 19: న్యూస్ ప్రింటు, సిమెంటు, ఉక్కు, ఇనుము, బొగ్గు, కారులు, లారీలు, వీటి భాగాలు మొదలయిన వస్తువులమీదపత్ర మిగిలిన వస్తువులన్నిటిమీద పాకిస్తాన్ ప్రభుత్వ ధరలకంట్రోలు తొలగిస్తూ ఒక ప్రకటన చేశారు.

ఈ వేళ జరిగిన పాక్ మంత్రివర్గసమావేశంలో ఈనిర్ణయం చేశారు. వాణిజ్య వర్గాలలో అవినీతి తొలగించడానికి ఈచర్య తీసుకున్నారని అధికారవర్గాల వారన్నారు. ధరల కంట్రోళ్ళు తొలగింపు ఆహార ధాన్యాలకు వర్తించదని కూడా వీరు అన్నారు.

తాడేపల్లిగూడెం తాలూకాలో కలరా

16 మంది మరణం: మళ్ళూచికి ఇద్దరు ఆహుతి

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 18: ఈ తాలూకాలో గడచిన 15 రోజులలోను 13 గ్రామాలలో 84 మందికి కలరా సోకి, 16 మంది మరణించారు. రెండు గ్రామాలలో 11 మందికి మశూచి వ్యాధి సోకి ఇద్దరు మరణించారు. మేజరు పంచాయతీలైన తాడేపల్లిగూడెం, పెంటపాడు గ్రామాలలో కలరా వ్యాధి వున్నది.

తాలూకా కచ్చేరికి వచ్చిన నివేదికలనుపరించి ఆరుగురిలో ఒకరు, అనంతపల్లిలో ఒకరు, వల్లూరులో ఒకరు, దొంతివరంలో నలుగురు, వాకపల్లిలో ఒకరు, రామారు ఒకరు, కస్పాపెంటపాడులో ఒకరు, వీరేశ్వరపురంలో ఒకరు, అప్పారావుపేట ఇద్దరు, ఆకుతీగపాడు ఒకరు, వెలమిల్లిలో ఒకరు, చెరుకుగనములో ఒకరు కలరావల్ల మరణించినట్లు తెలిసింది.

ఆరుగురిలోను ఇద్దరికి మశూచి వ్యాధి సోకి యిద్దరూ మరణించారు. వీరంపాలెంలో 9 గురికి మశూచి వ్యాధి సోకింది. (స్వ. వి.)

ఆకాశవాణి

ఆదివారం, ఫిబ్రవరి 23

హైదరాబాదు (405.4 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 తె. వా. 7-15 కర్ణాటక సంగీతపాఠం 7-30 హిందూస్థానీ సంగీతపాఠం 7-45 క. వా. 8 అం. వా. 8-15 హిం. వా. 8-30 అమరవాణి: సంస్కృత కార్యక్రమం (విజయవాడనుంచి రిలే) 8-45 లలితగాత్ర సంగీతం 9 పిల్లల కార్యక్రమం (ఉర్దూ) 9-45 వినోద కార్యక్రమం (హిందీ) 10-15 వినామ సంగీతం 10-20 గీతావళి 10-30 కమలా రాఘవన్ 11 ఆంధ్రోనీ మాట్యూస్: వయొలిన్.

మ॥ 12-30 చిత్రమాధురి 12-50 మ. వా. 1 మరాటీలో కార్యక్రమం 1-45 వినామ సంగీతం 1-50 తె. వా. 2 శాస్త్రీయ సంగీతం 2-15 ఆటవిడుపు (మద్రాసునుంచి రిలే).

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ 7 తె. వా. 7-15 గ్రామసీమ 7-30 హిందూస్థానీ గాత్రసంగీతం 8-30 ఢిల్లీ నుంచి రిలే) 8-45 లలితగాత్ర సంగీతం 9 అం. వా. 9-15 ఉ. వా. 9-30 రసమయి 9-45 గీతావళి 10 కమలా రాఘవన్ 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ (857.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 ఎల్. జి. జయరామన్: వయొలిన్ 7-45 సంగీతశిక్షణ 8 అం. వా. 8-15 హిం. వా. 8-30 అమరవాణి: సంస్కృతి కార్యక్రమం.

మ॥ 1 ఆకాశవాణి వాద్యగోష్ఠి (మద్రాసునుంచి రిలే) 1-30 ఫిల్మ్ గీతాలు 1-40 హిం. వా. 1-50 తె. వా. 2 ఆకాశవాణి రికార్డులు 2-15 ఆటవిడుపు (మద్రాసునుంచి రిలే).

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-40 సుగమ్‌సంగీత్: మాధవపెద్ది రామస్వామి 8 ఎం. బాపన్నశాస్త్రి 8-30 ఢిల్లీ నుంచి రిలే 8-45 శాస్త్రీయ సంగీత్ 9 అం. వా. 9-15 సుగమ్ సంగీత్ 9-30 రసమయి (మద్రాసునుంచి రిలే) 9-45 శాస్త్రీయ సంగీత్ 10 ఎం. బాపన్న శాస్త్రి 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ) (319.1, మీటర్లు)

ఉ॥ 6-50 స్వాగతం 6-55 కార్యక్రమ వివరణ (తమిళం) 7 తుదిప్పాడల్‌గళ్ 7-10 వాతావరణ సూచన 7-15 త వా. 7-30 గారీకుప్పుస్వామి.

మ॥ 1 ఆకాశవాణి వాద్యగోష్ఠి 1-30 గీతమంజరి 1-40 హిం వా. 1-50 గీతమాలిక 2 త వా. 2-10 ఆకాశవాణి రికార్డులు 2-30 భక్తిగీతావళి 3 ఎ. ఎస్. హరిహరభాగవతర్.

సా॥ 5-30 మన్నార్‌గుడి కృష్ణమూర్తిఅయ్యర్ 6-5 ప్రాంతీయ వా. (తమిళం) 6-15 గానమాలిక, 7-15 త. వా. 7-30 కథాకాలక్షేపం (తమిళం) 8-30 ఆర్. కె. శ్రీరాములు: వయొలిన్ 9-15 ఆకాశవాణి రికార్డులు 9-30 పాశ్చాత్యసంగీతం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి) (211.8, 41.32 మీటర్లు)

ఉ॥ 6-50 ఎ వలె 7 తె. వా. 7-15 పాపామలర్ 8 అం. వా. 8-15 మలయాళ రూపకం 8-30 అమరవాణి: సంస్కృతి కార్యక్రమం (విజయవాడనుంచి రిలే) 8-45 కన్నడ వాటిక.

(211.8, 81.28) మీటర్లు)

మ॥ 1 ఎ వలె 1-30 అం. వా. 1-40 గీతికాహారం, 1-50 తె. వా. 2 వేణువు 2-15 ఆటవిడుపు 3 ఎ వలె.

(211.8, 49.80 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు 6 అం. వా. 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంధ్యాగానం 7-45 జ్ఞానం సంతానం 8-30 ఢిల్లీనుంచి 8 తే 8-45 వినామసంగీతం 9 అం. వా. 9-15 సమితి కార్యక్రమం (ఆంగ్లం) 9-30 రసమయి (ప్రసంగం) 9-45 ఎస్. లక్ష్మీనారాయణన్ 10-30 ప్రసార సమాప్తి.

కలకత్తా - బొంబాయి మెయిల్లో అగ్నిప్రమాదం

బొంబాయి, ఫిబ్రవరి 20: బొంబాయి-కలకత్తా మెయిలు, గదర్వారా, పాలిచౌకారస్తా స్టేషన్లమధ్య ప్రయాణం చేస్తుండగా, ఒక రెండవ తరగతి పెట్టెలో అగ్ని ప్రమాదం సంభవించి, ఏడుగురు స్త్రీలు, ఆరుగురు పిల్లలు గాయపడ్డారు.

కేంద్ర రైల్వేకు చెందిన ఇటార్సీ, జబల్‌పూర్ సెక్షన్‌లో యీ ప్రమాదం సంభవించింది.

రైలు పెట్టెలో పొగ వెలిగిస్తూ ఉండగా ప్రమాదంసంభవించిందని ఇక్కడి రైల్వే కార్యాలయం ప్రకటించింది.

దీనిని చూచిన టిక్కెట్ ఇన్‌స్పెక్టరు, అలారం గొలుసులాగి రైలును నిలుపు చేయించారు.

గాయపడ్డవారు తిపాలియా స్టేషన్లో చికిత్స పొందుతున్నారు.

అభివృద్ధి కృషిలో క్లబ్బుల ప్రాధాన్యం

తాడేపల్లిగూడెం క్లబ్బు ఉత్సవంలో ప్రసంగాలు

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 19: రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవం 6 వ తేదీన శాసనసభ్యులు శ్రీ యస్. కె. వి. కృష్ణారావారం అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంలోనే పోర్టు మెంటు సభ్యులు శ్రీ ఉద్దరాజు రామంగారికి సన్మానం జరిగినది.

క్లబ్ అధ్యక్షులు శ్రీ కొల్లేపర కోటేశ్వరరావు జాతీయ పతాకం ఆవిష్కరించారు. తర్వాత శ్రీ ఉద్దరాజు రామంగారికి సన్మానపత్రం సమర్పించారు. శ్రీ రామం ప్రసంగిస్తూ, పంచవర్ష ప్రణాళిక విజయానికి క్లబ్‌లద్వారా కూడా తోడ్పడాలన్నారు. విజ్ఞానం, లలితకళలను, పోషించాలనీ, అయితే అప్పుడప్పుడు అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులను ఆహ్వానించి నిత్యజీవితంలోని కష్టనిష్ఠూరాలపై వారి అభిప్రాయం ఏమిటో తెలుసుకుంటూ వుండాలనీ సూచించారు. రాజకీయాలలో ప్రమేయం లేకుండా గ్రామ పురోభివృద్ధికి యితోధికంగా కృషిచేయవలసిన బాధ్యతక్లబ్‌పై వుందన్నారు.

సభాధ్యక్షులు శ్రీ యస్. కె. వి. కృష్ణారావారం ప్రసంగిస్తూ, క్లబ్‌లు జాతీయాభివృద్ధికి తోడ్పడాలేగాని జాతీయ గృహాలుగా తయారు కాకూడదని అన్నారు.

మధ్యాహ్నం క్లబ్ సర్వసభ్య సమావేశం జరిగినది. నూతన సంవత్సరానికి దిగువ వారిని యెన్నుకున్నారు. శ్రీ కొల్లేపర కోటేశ్వరరావు అధ్యక్షులు, శ్రీ కడియాల శ్రీరాములు, శ్రీ బుద్ధం సత్యనారాయణ ఉపాధ్యక్షులు, శ్రీ చెక్కా అప్పారావు కార్యదర్శి, శ్రీ దామోజీపురపు మాధవరావు - సహాయ కార్యదర్శి, శ్రీ మామిడి వెంకటేశ్వరరావు - కోశాధికారి, శ్రీ యం తులు చలంచర్ల సుబ్బేశ్వరరావు, డి. రామకృష్ణారావు, కోడే గంగారావు, బండారు గోపాలరావు, యస్. కె. రామావతారం, సభ్యులు.

గాంధీ రచనల ప్రచురణ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 19: మహాత్మా గాంధీ రచనల సంపుటీకరణ సలహా సంఘం నిన్న శ్రీ మొరార్జీ దేశాయి అధ్యక్షతన సమావేశమై తితిమ్మా సంపుటాల ప్రచురణ కార్యక్రమాన్ని చర్చించారు. సమావేశానికి కాకాసాహెబ్ కాలేల్కార్, ఆర్. ఆర్. దివాకర్, జేవన్‌జీ దేశాయ్, మగన్‌భాయి దేశాయి, ప్యారీలాల్ జైరాందాస్ డాల్తరాం (ప్రధాన సంపాదకులు), కేంద్ర సమాచార మంత్రి శ్రీ బి. వి. కేస్కర్ హాజరయినారు. గాంధీ రచనల మొదటి సంపుటం ఇదివరకే విడుదల అయింది.

మద్రాసు మార్కెటు

వెండి బంగారం ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 21.:

సవరను (చిల్లరధర)	రు. 72-00
పెట్టా బంగారం (తులం)	113-62
మూసా బంగారం	రు. 112-25
వండి దిమ్మెలు రెడి (100తు.)	195-50
వండి చిల్లరధర (తులం)	2-00

వేరుసెనగపప్పు

(581 పౌనుల బారువ 1-8)

కొత్తపంట "పెద్దది" రు. 145

వేరుసెనగనూనె

(500 పౌనుల బారు వ 1 కి)

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా

ఎక్స్‌పెల్లర్ 8% యస్. యస్. ఎ. రెడీ రూ 297

(బారువ 1 కి రూ 25 ఎక్సైజు పన్ను అమ్మకాల పన్నుతో సహా)

కొబ్బరినూనె

(87½ పౌనుల డబ్బా)

క్వీన్ యం. యస్.	రూ 87-75
రాజా	రూ 87-25
అరోస్	రూ 87-00

(అమ్మకంపన్ను అదనం)

ఆముదం

500 పౌ॥

టైపు ప్రాక్టికల్ పరీక్షల తేదీలు

కర్నూలు, ఫిబ్రవరి 19: గత అక్టోబరులో జరిగిన టైపురైటింగ్ వ్రాత పరీక్షలకు సంబంధించిన మౌఖిక, ప్రాక్టికల్ పరీక్షలు మార్చి 10 నుంచి 14 వరకు (ఫిబ్రవరి 24 నుంచి 28 బదులు) జరుగుతాయని, అభ్యర్థులు ఈ మార్పు గమనించాలని ప్రభుత్వ పరీక్షల డిప్యూటీ కమిషనరు ప్రకటిస్తున్నారు.

అరిగిన మీ పాత టైరును ప్రత్యామ్నాయ మీసరు మార్కు టైర్ రీట్రేడ్ పద్ధతిన పరిశీలించి ఆకారం, మన్నిక యివ్వండి.
Calicut Tyre Retreading Co., Kozhikode, Vijayawada, and Nagpur.

తప్పిపోయినది

17-2-1958 రోజున 11 గంటలు గంటా కమాకై తప్పిపోయినది. పామన పాయ; సాదాపరికినా; నల్లబొక్కా; మూగఅమ్మాయి; ముక్కున చేసరికలదు. ఎవరికైనా దొరకిన ఈ క్రింది అడ్రస్‌కు పంపవలెను. తగు బహుమానము యివ్వబడును. ఇట్లు,
నార్నె రామకోటయ్య, వింజనంపాడు. అనంతవరప్పాడు(P.O)గుంటూరుజిల్లా॥

వేలం అమ్మకం

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ సామగ్రి హైద్రాబాద్, మూర్తిదాబాద్ నందలి స్టోర్సు వద్ద 2-3-58 ఆదివారం ఉ॥ 9 గంటలకు వేలములో విక్రయింపబడును.

పలువిధములైన పరిమాణములు గల అనేక వేల టైర్లు, ఫ్లాపులు, ట్యూబులు, అల్యూమినియం తుక్కు, బ్యాటరీ తుక్కు, పనికిరాని కాకితం, ఎం. ఎస్. తుక్కు, అల్యూమినియం బోరింగులు, బ్రాస్ బోరింగులు, వాడినవూనె, అనేక బండల కాలీపీపాలు, లేతుయంత్రములు, ఖాళీపంచులు, బేస్‌గల బ్లాక్ స్టోన్ ఇంజనులు. గ్రీస్ బాల్ మోటర్ వెహర్లెట్ ఇంజనులు, ఎలెక్ట్రికల్ అయిటములు, స్పేర్ పార్టులు. వేలమునకు నాలుగు రోజులు ముందుగా తనిఖీ చేసికొనవచ్చును.
కే. మూసా & సన్స్, గవర్నమెంట్ & పబ్లిక్ అక్కౌంట్స్, వేలం డిటెయిలర్స్, హైద్రాబాద్. (ఏ.పి.) ఫోన్ : 5111.

మద్రాసు జిల్లా మునిసిపాలిటీల ఆక్టు 78 (3) సెక్షన్ నిబంధనల ప్రకారం

నోటీసు

గుడివాడ మునిసిపల్ కౌన్సిల్ వారు 14-2-58 తేదీగల తమ తీర్మానం నెం. 60 ప్రకారం 1-4-58 తేదీనుండి ప్రతి అర్హ సంతానకు లైటింగుటాక్సును బిల్లింగులు, భూముల రెంటల్ విలువమీద 2% నుండి 3.25% వరకు పెంచుటకు తీర్మానించినారు గాన, మద్రాసు డిస్ట్రిక్టు మునిసిపాలిటీల అక్టు 20, (పవరణతో గల [illegible]లోని 78 (3) సెక్షన్‌యొక్క [illegible]వల ప్రకారం సదరు తీర్మానం [illegible]పబడినది. ఇందుమీద యేటి [illegible]పణలు గాని యెవరికైన ఉన్న [illegible]ల పదరు ఆక్షేపణలు 22-3-58 తేదీ [illegible] దాఖలుచేసిన యెడల కౌన్సిలు [illegible]చీ ఆలోచింపబడును.
డి. రామచంద్రారెడ్డి,
మునిసిపల్ కమీషనర్, గుడివాడ.

జామ్-బక్ తో

త్వరితంగా శమనమగును

[illegible] కాపు, వ్రణములు, పుండ్లు, కాల్చుట మరియు నివసు గాయములు, ఏడు రోజులలో శమనమగును. కోరనాయములు, చగుళ్లు, కీటక [illegible]లు మూడు రోజులలో మానిపోవును. ఎగ్జిమా మరియు తంగట్టి తమదం రహితమగును... మీరు [illegible]-బక్ తో నివారించుకోగలరు — చర్మ [illegible]లకు నికంగుణకరమైన ఔషధము. ఇండు [illegible] త్రోవ్యుటగాని మూసెటగాని లేవని గ్యారంటీ [illegible]నది

[illegible]m-Buk

[illegible] జామ్ [illegible] తర్గుగాలేని ఔషధ [illegible] తూరుగు... ఒక్కదానియందే చర్మ [illegible]దర్యము-గరిగించు గుణములు గలది [illegible] వ్యాపారులందరివద్దను దొరకును.
[illegible]లర్స్ (ఇండియా) ప్రైవేట్ లి[illegible]
[illegible]పోల్ ఏజెంట్లు : దాదా & కో. 86, సైనప్పనాయక్ వీధి, మద్రాసు-3.

56 ఆఖరుకు భీమా సంస్థ లెక్కలు

ఇంకా తయారు కాలేదు అని ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్ర 20: 1956 డిశెంబరులో అఖరయ్యే సంవత్సరానికి జీవిత భీమా సంస్థ పద్దులు ఇంకా తయారు కాలేదని ప్రభుత్వం చేసిన ప్రకటనపై రాజ్యసభలో ప్రతిపక్షాల నుండి ప్రశ్నలవర్షం కురిసింది. ఇంత ఆలస్యం కావడానికి సంజాయిషీ చెప్పాలని వీరు కోరారు.

ఆర్థికమంత్రి శ్రీ నెహ్రూ ఇలా తెలిపారు: "1956 డిసెంబరులో ఈ సంస్థ ఏర్పడింది. అనేక సంస్థలను సమన్వయం చేయవలసి ఉన్నందున మొదటి ఆరు నుండి ఎనిమిది నెలలవరకూ ఈ పని సరిపోయింది. ఈ విషయాన్ని చూసి, 1956 డిశెంబరుతో అఖరయ్యే సంవత్సరంలో ఈ సంస్థ ఎంత వ్యాపారం చేసిందీ కొద్ది రోజులలో చెప్పడానికి ప్రయత్నిస్తాను."

1956,57లలో ఈ సంస్థకు వచ్చిన ప్రీమియం మొత్తం, 57లో చేసిన వ్యాపారం మొదలైన వాటిని గురించి అనుబంధప్రశ్నలు వేశారు. ఈ ప్రశ్నలకు ఆర్థికశాఖ ఉపమంత్రి ఇలా జవాబు చెప్పారు:

"1957 లో సుమారు 278.68 కోట్ల వ్యాపారాన్ని ఈ సంస్థ చేసింది. తక్కిన విషయాలు 1956 జనవరి 1 నుండి 1957 డిశెంబరు 31 వరకూ లెక్కలు తేలాకకాని చెప్పడంసాధ్యం కాదు. 1957 సంవత్సరం లెక్కలు ఇంకా తయారుకాలేదన్న విషయం నిజమే. వివరాల పన్నిటినీ తెలిసికొని, ఆడిట్ చేయించవలసి ఉందని సంస్థ తెలిపింది. ఆడిట్ కాకుండా, లెక్కలు పూర్తికావు. ఇవి వచ్చేనెల మార్చి, లేదా ఏప్రిల్ ఆఖరుకు పూర్తి అౌతాయి."

కంపెనీలచట్టం, లేదా భీమా చట్టం ప్రకారం ఒక సంవత్సరం లెక్కలు 9 నెలల్లో పూర్తికావలసి ఉందని శ్రీఛాగ్లా అన్నారు. ఐతే చట్టంలో ఇలాంటి నిబంధన ఉన్నదని తమకు తెలియదనీ, కాని సంస్థ చట్టాన్ని ఉల్లంఘించలేదనీ శ్రీభగత్ అన్నారు.

ఛాగ్లా: లెక్కలు వ్రాయడంలో ఏమైనా దోషాలుఉన్నాయా అన్నది ముఖ్యం.

నెహ్రూ: దోషాలున్నట్లు నాకు తెలియదు. ఈ విషయమై దర్యాప్తు చేస్తాను.

ట్యునీషియా, అల్జీరియా హద్దుల్లో నిషిద్ధ ప్రాంతం

పారిస్, ఫిబ్రవరి 19: ట్యునీషియా, అల్జీరియా పరిహద్దు అంతటా నిషిద్ధ ప్రాంతాన్ని ఏర్పాటు చెయ్యాలని ఫ్రాన్సు నిర్ణయించిందని ఫ్రెంచిప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. ఐతే ఈ ప్రాంతానికి సంబంధించిన వివరాలుగాని, నిషేధం వర్తింపజేసే విధానంగాని తెలియజేయలేదు. ట్యునీషియాలోని బిజెర్తా నౌకాస్థావరంపై అడ్డొన ప్రశ్నకు సమాధానం ఇస్తూ, ఇది ఇప్పటిమాదిరిగానే ఇకముందుకూడా ఫ్రెంచి ఆధ్వర్యంలోనే ఉంటుందనీ, దీనిని అట్లాంటిక్ కూటమికి ఇవ్వడం గాని, కొలుకు ఇవ్వడం గాని జరగదని అన్నారు.

అల్జీరియాలో ఫ్రెంచి సైన్యాలను ఇంకా ఇప్పటి మాదిరిగానే ఉంచుతారన్నారు.

బిజెర్తా స్థావర ప్రతిపత్తిని ట్యునీషియా, ఫ్రాన్సులమధ్య జరిగే రాయబారాల ద్వారా మాత్రమే నిర్ణయించుకోవలసి ఉన్నదని ఫ్రెంచిప్రభుత్వానికి సన్నిహితమైన వరాలవారు అంటున్నారు. ఈ స్థావరంపై తమ ప్రస్తుత అధికారాలను ఏమీ తగ్గించుకోనేదీ లేదనీ పార్లమెంటులో మాట్లాడుతూ ఫ్రెంచి ప్రధాని గైలార్డ్ తెలిపారు. ఈ స్థావరాలు ఫ్రాన్సు అధీనంలోనే ఉంటాయని ప్రధాని విస్పష్టమైన ప్రకటన చెయకపోతే, ప్రభుత్వంలో తమ పార్టీ తరఫున మంత్రులుగా ఉన్న ముగురినీ ఉపసంహరించుకుంటామని ఫ్రెంచి కాన్సర్వేటివ్ పార్టీ నాయకులు తెలిపారు.

బ్రిటిష్, అమెరికాలకు ట్యునీషియా అధ్యక్షునిలేఖ

ట్యూనిస్, ఫిబ్రవరి 19: ఇక్కడి బ్రిటిష్, అమెరికా రాయబారులకు ట్యునీషియా అధ్యక్షుడు బోర్గిబా చేరొక లేఖను అందజేశారు. ఈ లేఖలోని విషయాలను అధికారులు వెల్లడించలేదు. కాని ఫ్రెంచిప్రభుత్వ చర్య ట్యునీషియాకు సవాల్‌గా ఉన్నదని ఈ లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ట్యునీషియాలోని ఫ్రెంచి సలహాదార్ల కార్యాలయాలను ఐదింటిని మూసివేయవలసిందని ట్యునీషియా ప్రభుత్వం ఉత్తర్వు చెసినా, తమ పదవులలోనే ఉండవలసిందని ఈ ఉద్యోగులకు ఫ్రెంచి ప్రభుత్వం ఉత్తర్వు చెసింది. ఇది తమ సార్వభౌమాధికారాన్ని కాదనడమేనని శ్రీ బోర్గిబా తెలిపారని అనుకుంటున్నారు.

అలయాల రక్షణ

భారత పాకిస్తానుల ఒప్పందం వివరాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: భారత పాకిస్తానులలోని అలయాల రక్షణకు నిర్వహించాల్సిన చర్యలు జరపడానికి ఈ ఉభయ దేశాలు అంగీకరించినవి. వాటిని ఈ రోజున లోక్‌సభలో వివరించారు. పశ్చిమ పాకిస్తానులో హిందూ సిక్కు దేవాలయాల పటికలు తయారుచేయడానికి వాటికి అనుబంధముగా ఉన్న భూముల రక్షణకు నియమించిన సంయుక్త సంఘం జనవరి 24, 25 తేదీలలో కరాచీలో సమావేశమై తాత్కాలికముగా కొన్ని నిర్ణయాలు జరిపినదని విదేశాంగ వ్యవహారాలశాఖా మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదిక్ అలీఖాన్ ఈ వేళ శ్రీ డి.సి.సి. కిర్మ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఆ నిర్ణయాలు ఇవి: రక్షణకు ప్రభుత్వము ప్రత్యేకమైన బాధ్యత వహించే ప్రధానమైన అలయాల సంఖ్య ఏడేకాకుండా 200 కు మించకూడదు. అయితే అలయాల పట్టికలు ఆమోదించే సమయములో ఈ సంఖ్య మార్పు చేయడానికి అవకాశం ఉంటుంది. పాకిస్తాన్‌లోని అలయాల పట్టిక తయారుచేసే బాధ్యత భారతదేశంపైన, భారతదేశంలోని అలయాల పట్టిక తయారుచేసే బాధ్యత పాకిస్తాన్‌పైన ఉంటుంది.

పశ్చిమ పాకిస్తాన్‌లో హిందువులు కాని సిక్కులు కాని లేకపోయినా హిందూ సిక్కు దేవాలయాలు అసంఖ్యాకంగా ఉన్నవని, రక్షణకుగాను వాటిలో ప్రధానమైనవి చరిత్రాత్మకమైనవి మాత్రమే కొన్ని ఎన్నుకొనడం మంచిదని కొందికక పునరావాస శాఖా మంత్రి శ్రీ ఎమ్. సి. ఛగ్లా చెప్పారు.

సంయుక్తసంఘం మరుసటి సమావేశం మార్చి 24, 25 తేదులలో జరుగుతుందని ప్రధాని శ్రీ నెహ్రూ చెప్పారు. అలయాలవల్ల లభించే ఆదాయంఅంతా ప్రత్యేకంగా ఒక పద్దులోఉంచి,వాటి రక్షణకు సరమ్ముతులకు దానిని ఉపయోగించడం గురించి, ఉభయ దేశాలలోని ప్రధానమైన అలయాల రక్షణకు సేవాదళాలను ఉపయోగించడం గురించి యాత్రికులకు ప్రత్యేకమైన సౌకర్యాలు కల్పించడం గురించి ఆ సమావేశంలో చర్చలు జరుగుతాయని కూడా శ్రీ నెహ్రూ చెప్పారు.

ప్రకృతి చరిత్ర సంఘాలకు సహాయం

వన్యమృగ సంరక్షణ మండలి సిఫార్సులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: ద్వితీయ ప్రణాళిక కాలంలో వన్యమృగ సంరక్షణ పథకాల విషయంలో విద్యాసంస్థలలోని ప్రకృతి చరిత్ర సంఘాలకు వన్యమృగ సంరక్షణ క్లబ్‌లకు ఆర్థిక సహాయం ఏర్పాటుచేయాలని వన్యమృగ సంరక్షణ మండలి రాష్ట్రాలకు సిఫార్సు చేసింది.

మైసూరు గవర్నరు మహారాజ జయచామరాజవడియార్ కేంద్ర మంత్రి పంజాబ్ రావుదేశ్ ముఖ్‌ల అధ్యక్షతక్రింద జరిగిన ఈ సమావేశంలో పైర్ల సంరక్షణకు ఇచ్చిన తుపాకులు దుర్వినియోగం కాకుండా చర్య తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వాలను కోరారు. పైర్లకు రక్షణ అవసరంలేని సమయాల్లో తుపాకులకు సీలు వేసి నిరుపయోగం చేయాలని సూచించారు.

చర్మాలకోసం మొసళ్ళ వేటను ప్రోత్సహించే చర్యలను తీసుకోకూడదని, పక్షుల ఆహారము తిండి అలవాట్లను గూర్చి శాస్త్రీయ పరిశోధన జరిపించాలనీ, నెమలిఈకలఎగుమతిపై నిషేధాన్ని తొలగించకూడదని కూడా మండలి సూచించింది.

కస్తూరిమృగం, చింకారా, నల్లచెవుల పిల్లి, కాశ్మీరు దుప్పిలాంటి అపూర్వ వన్యమృగాల సంరక్షణకు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలనికూడా మండలి కోరింది.

సెకండరీ పాఠశాలల్లో నిర్బంధంగా సంస్కృతం

ప్రత్యేక విశ్వవిద్యాలయాల స్థాపన: సంస్కృత సంఘం సిఫార్సులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: పొదుపు, ఎంతమంది విద్యార్థులు సంస్కృతం తీసుకొంటారు అనే వాదనలతో నిమిత్తం లేకుండా సెకండరీ పాఠశాల లన్నిటిలోను సంస్కృతాన్ని నిర్బంధంగా బోధించాలని సంస్కృత సంఘం సిఫార్సుచేసింది. పాఠశాలల్లో మూడు భాషలను బోధించే ప్రభుత్వ విధానానికి వీరు సవరణలు సూచించారు.

శ్రీ అమోలక్ చంద్ ప్రశ్నకు సమాధానంగా సంస్కృత సంఘం సిఫార్సుల సారాంశాన్ని రాజ్యసభకు నేడు విద్యాశాఖ ఉపమంత్రి డాక్టర్ శ్రీమాలి సమర్పించారు. ఈ సిఫార్సులను ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆయన తెలిపారు.

ఈ సంఘం ఇలా సిఫార్సుచేసింది: సెకండరీ పాఠశాలలలోని విద్యార్థులందరికీ మూడు భాషలు నేర్పాలి. (1) మాతృభాష (లేదా ప్రాంతీయ భాష); (2) ఇంగ్లీషు; (3) సంస్కృతం (లేదా కొన్ని ప్రత్యేక సందర్భాలలో సంస్కృతంతో సమానమైన మరొక ప్రాచీన భాష-అరబిక్, పెర్షియన్, ప్రాచీనతమిళం, లాటిన్, లేదా గ్రీక్).

ఆలిండియా సర్వీసులలో చేరదలచే కళాశాల విద్యార్థులకు హిందిని నేర్పాలి. లేక పాఠశాలలలో నే హిందీ చెప్పవలసి వస్తే - పైన మేము సూచించిన పైపథకాన్ని ఈవిధంగా సరిదిద్దాలి. ఇంగ్లీషు కు మారుగా హిందీని, లేక హిందీభాషా విద్యార్థులకు మరొక భారతీయ భాష-దక్షిణభారత దేశ భాషను మంచిది. నేర్పాలి. ఐతే హిందిని ఏవిధంగా ఏర్పాటుచేసినా, సంస్కృతానికి మారుగా హిందీని ప్రవేశపెట్టరాదు."

పాఠశాలలలో భాషాశోధన ఈవిధంగా ఉండాలని ఈ సంఘం తెలిపింది. (1) 1 నుండి 5 తరగతులవరకూ ఒక్క మాతృభాష మాత్రమే బోధించాలి. దీనితో సంస్కృతి సుభాషితాలు మొదలైనవి చెప్పవచ్చు కాని ఇది నిర్బంధం కాదు. వీటిని విద్యార్థులు ఇష్టంపై బోధించాలి. (2) ఆరవతరగతి: మాతృభాష, ఇంగ్లీషు, సంస్కృతసుభాషితాలు మొదలైనవి; (3) 7నుండి 11 వ తరగతి; తమ్మాభాష (పరిమితంగా), ఇంగ్లీషు. సంస్కృతం.

పాఠశాల దశిలోకిహిందిని నాలుగవ భాషగా బోధించాలనడం సమంజసం కాదని ఈసంఘం అభిప్రాయపడింది. మాతృభాష, సంస్కృతం ప్రాథమికగా కళాశాలల్లో హిందీనిబోధించడం వల్ల మంచిఫలితాలు కలుగుతాయని వీరు సూచించారు.

సంఘం సూచించిన మూడు భాషల విధానం—మాతృభాష, ఇంగ్లీషు, సంస్కృతం (లేదా, ప్రత్యామ్నాయ సూచన-మాతృభాష, హిందీ లేదా మరొక భారతీయభాష, సంస్కృతం) దశిలోని కొన్ని ప్రాంతాలలో అమలు చేయడం సాధ్యంకాదు. అందువల్ల రెండవ విధానంగా నాలుగుభాషలను బోధించే విధానాన్ని వీరు సూచించారు. మాతృభాష ఇంగ్లీషు, హిందీ (లేదా, హిందీభాషా విద్యార్థులకు మరొక భారతీయ భాష) సంస్కృతం.

మూడవ పద్ధతిగా ఈ సంఘం నాలుగు భాషలను-మాతృభాష, ఇంగ్లీషు, హిందీ, హిందీ లేదా మాతృభాషలతో (లేక రెండూకూడా) కలిపి సంస్కృతం నేర్పాలని సూచించింది. ఐతే ఈ సంపుటీకరణ విధానాన్ని కొన్ని పరిస్థితులలో మాత్రమే అమలు చేయాలి. (1) ఒక దశిలో మాతృభాష స్థానే ఈ సంపుటీకరణ బోధనను నిర్బంధంచేయాలి. (2) ఈ బోధన ఐదు సంవత్సరాలకు తక్కువగా ఉండకూడదు; (3) ప్రారంభంలో రెండు భాషలకూ సమానప్రాముఖ్యం ఇచ్చి, క్రమేణా సంస్కృతానికి ప్రాధాన్యం హెచ్చించాలి (4) ఈ సంపుటీకరణలోని ప్రతి భాషలోను వేరు వేరుగా ఉత్తీర్ణులు కావాలి.

విద్యార్థులకు ఎలాంటి భారం లేకుండా నాలుగుభాషలనూ బోధించవచ్చునని ఈ సంఘం అభిప్రాయపడింది. ఇందుకు కొన్ని విధానాలను అమలు చేయాలన్నారు. మాతృభాషా బోధనలోని దీర్ఘకాలాన్ని కొంతవరకు తగ్గించాలని బోధించే రెండు భాషలను ఒకేసారి ప్రారంభించరాదనీ, హిందీ ఇంగ్లీషుభాషలను విషయ క్రమ పాఠ్యాంశాలుగా కాక ప్రత్యేక నైపుణ్య పాఠ్యాంశాలుగా తీసికోవాలని ఈసంఘం సూచించింది.

సంస్కృత విశ్వవిద్యాలయాలు నెలకొల్పాలు

సంస్కృతి అభ్యుదయానికీ, ఉన్నతి విద్యాభ్యాసానికి సాంప్రదాయంగా వస్తున్న పాఠశాలా పద్ధతిని కొనసాగించాలనీ, వానిని ఇతర పాఠశాలలు, కళాశాలలవలెనే గుర్తించాలనీ ఈ సంఘం సిఫార్సుచేసింది. ఐతే సంస్కృతి భాషబోధనకు పాఠశాల విధానాన్నీ, విశ్వవిద్యాలయ విధానాన్నీ కలిపి, ఒక విధానంగా రూపొందించే సమయం ఇంకా రాలేదనీ, ఇప్పుడే ఆ ప్రయత్నం చేయడం సమంజసం కాదనీ వీరు భావించారు.

సాంప్రదాయంగా వస్తున్న సంస్కృత విద్యాప్రమాణాన్ని పెంపొందించేందుకు వీలుగా దేశంలోని వివిధ ప్రాంతాలలోను సంస్కృత విశ్వవిద్యాలయాలను నెలకొల్పాలని కూడా ఈ సంఘం సిఫార్సుచేసింది. ఐతే ప్రస్తుత నవీన విశ్వవిద్యాలయాలలోను,వీటి సంస్కృత విభాగాలలోను, సంస్కృత విశ్వవిద్యాలయాలు ఎలాంటి జోక్యం చేసికోరాదనీ ఈ సంఘం అభిప్రాయపడింది.

కృష్ణమాచారి ప్రకటనకు మున్షీ ఆశ్చర్యం

బొంబాయి, ఫిబ్రవరి 19:— శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న లోక్‌సభలో చేసిన ప్రకటన, తమను విభ్రాంతుణ్ణి చేసిందని శ్రీ కె. యమ్. మున్షీ చెప్పారు. శ్రీ హెచ్. యమ్. పటేల్‌కు న్యాయవాదిగా వ్యవహరిస్తున్నప్పుడే తమపై యీ నిందలు మోపఉండవలసిందని వీరన్నారు.

శ్రీ కృష్ణమాచారి పేర్కొన్న అనైతిక చర్యలు తమకు ముందున్న మంత్రిమండలిలో జరిగాయని, యీచర్యలు వ్యక్తిగతమైనవి గాని, ఉద్యోగ ధర్మనిర్వహణలో జరిగినవి కావని, శ్రీ కృష్ణమాచారి ప్రకటనకు సమాధానంగా శ్రీ మున్షీ తెలియజేశారు.

"నేను మంత్రిగా వచ్చిన తరువాత యీవ్యవహారాన్ని యావత్తూ పరిశీలించి ఒక ఉద్యోగిని బర్తరఫ్ చేశాను. శ్రీ రాజాధ్యక్షి అధ్యక్షులుగా ఒక విచారణ సంఘాన్ని వేసి, నివేదిక అందినదాకా, ఆయన ఉద్యోగులను శిక్షించటానికి చర్య తీసుకున్నాను.

"మానసికంగా ఎంతో పతితులమాతూ, శ్రీ కృష్ణమాచారి ఆప్రకటనచేసింది తేలికగా నేను గ్రహించుకోగలను. ఈ పతితులు మూలంగానే ఆయన నామీద ఈ ఆభాండాలు వేశారు. ఇవి పూర్తిగా అసంగతమైనవి. వాటిలో ఎంతమాత్రం సత్యం లేదు. అని" శ్రీ మున్షీ చెప్పారు.

లిబియాకు బ్రిటిష్ సైనికుల ప్రయాణం

నాసర్‌కు హెచ్చరికగా!

లండన్, ఫిబ్రవరి 19: సోమవారం నాడు బ్రిటనునుంచి లిబియాకు 6 బందలమందిని బ్రిటిషు సైనికులను విమానాలలో పంపించారు. స్వల్ప వ్యవధిలో విమానాల ద్వారా సైనికులను ఉరికించడంలో శీఘ్రత ఇచ్చెందుకని ఇది ఏర్పాటు చేశారు. అధ్యక్షుడు నాసర్ కొత్త చిన్న హెచ్చరికగా కూడా ఇది ఏర్పాటు చేశారని ఒక బ్రిటిషు వార్తాపత్రిక విలేఖరి అన్నాడు.

ఈ సైనికులందరు జాగ్రత్తగా ట్రిపోలీలో దిగారు. ఇక్కడినుండి ఒక తంతి వార్త పంపిస్తూ డెయిలీమెయిల్ విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు:

"అధ్యక్షుడు నాసర్ లిబియామీద కన్ను వేశాడని అందరికీ తెలిసిన విషయమే. ఈ విధమైన సైనిక శీఘ్రతవల త్వరితంగా లిబియాకు సైనికులను పంపించడానికి వీలుపడుతుంది. అధ్యక్షుడు నాసర్ లిబియాలో ఒక భాగంగాని, లిబియాగాని కబళించి వెయ్యకుండా ఈ విధమైన సైనికుల రవాణా అన్ని విధాలా బాగా ఉపయోగిస్తుంది.

"ఇది అధ్యక్షుడు నాసర్‌కు ఒక చిన్న హెచ్చరిక అయినా కావొచ్చు, ఈ విధంగా సైనికులను పంపించడం వల్ల ఆయన లిబియా విషయంలో బాగా జాగ్రత్తగా ఆలోచించవలసి ఉంటుంది." అన్నారాయన.

బొంబాయిబారిస్టర్‌కు ఖైదు, జరిమానా

కోర్టుధిక్కార నేరంపై

బొంబాయి, ఫిబ్రవరి 19: బొంబాయి హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ కె. టి. దేశాయ్, యన్. ఏ. మోదీలు కోర్టు ధిక్కారనేరానికి పి. జె. ప్రతాప్ అనే ఒక బారిస్టర్‌కు ఆరు నూ పాలు విడి ఖైదు, రెండువేల రూపాయలు జరిమానా విధించారు.

చట్టంక్రింద యింతకంటె యింకా పెద్దశిక్షకు అవకాశంలేదు. న్యాయమూర్తులకు వ్యతిరేకంగా బారిస్టర్ ప్రతాప్ చేసిన తీవ్రఆరోపణ, వీరు చూపిన ద్వేషము, పక్షాన్ని వ్రాయటంలో వ్యక్తంచేసిన నిర్లక్ష్యం, వీటి అన్నిటిదృష్ట్యా వీరికి యింతే పెద్దశిక్ష పడ్డది.

— పెనుమత్స మహాయోగిని —

మార్చి 5 వ తేదీ ఫాల్గుణ శుద్ధ పూర్ణిమనాడు దివ్య దర్శనము



కృతయుగాది నుండి మన భారతదేశం పెక్కుమంది మహాభక్తులకు మహాయోగినులకు నిలయమైంది. ఎంతోమంది మహాత్ములు, మహర్షులు అవతరించి యీ గడ్డను పునీతం చేశారు. ఆ దివ్యపురుషుల అనంత మహిమలు ఆ పుణ్యాత్ముల పవిత్ర లీలలు నేటికిని మనకు సాక్షాత్కరించి మన కర్తవ్యాన్ని ప్రబోధిస్తూనే ఉన్నాయ్. అట్టి మహిమాన్వితయే యీ మహాయోగిని.

ఆంధ్ర దేశములో కృష్ణామండలం మకుటాయమానమైనది. అందు గన్న వరంతాలూకా, పెనుమత్స గ్రామం ధనధాన్య సమృద్ధమై పేరెన్నికగన్నది. ఆ గ్రామంలో సామాన్యకర్షక కుటుంబంలో, కమ్మవంశంలో పుణ్యదంపతులైన శ్రీ చెరుకూరి బ్రహ్మయ్య, శ్రీ రామమ్మ గారల ప్రియపుత్రికగా జన్మించినది యీ సాధ్వీమణి. "పూవు పుట్టగనే పరిమళించు" నన్నట్లు బాల్యం నుండియే యీమె వినయ శౌశీల్యములతో భక్తి శ్రద్ధలతో సామాన్య విద్యాభ్యాసం చేసింది. ఆ కుగ్రామంలో యుక్తవయస్సురాగా తలిదండ్రులు ఈమెను సమీపంలో గల గండిగుంట గ్రామవాస్తవ్యులు వాడేళ్ళ కృష్ణయ్యగారి పుత్రులు సీతారామయ్యగారికిచ్చి వివాహం చేసిరి. దాంపత్య జీవితం కొలది కాలమైనా సరిలు సాగకముందే భర్త పరమపదించె. అప్పటి కామెకు 18 సం॥ ప్రాయం. పతి పరమపదించిన నాటినుండియే ఆమెలో మహా తేజశక్తి ఆవేశించి నట్లయింది. పూర్వజన్మవాసనలు ఒక్కసారి పెల్లుబికి నట్లయినవి. అనంత పరమాత్మ సాక్షాత్కరించినట్లే అయినది. ఏదో దివ్యాత్మ పవిత్రకర్తవ్యాన్ని బోధించినట్లయింది. ఇక నప్పటినుండి ఆ పుణ్యాత్మ భక్తిభావంతో రామకోటి వ్రాసింది. పుణ్యతీర్థాలు సేవించింది. మహాత్ములు, మహాయోగులు దర్శనం చేయడమన్నది. జ్ఞానజ్యోతి విద్యుత్ప్రవాహంలాగా ప్రవేశించింది ఆమెలో. కాని ఇంకను ఆమెకు తృప్తి కలుగలా. వెంటనే తల్లిదండ్రుల అనుమతితో దండిమూడి పూర్ణజోదారి దాసుగారివల్ల జ్ఞానోపదేశం పొంది అనంతరం 1946 లో ఏలూరువెళ్ళి శ్రీ కమ్మెల అప్పన్నగారివద్ద యోగవిద్య నభ్యసించింది. ధన్యాత్మ అయినది. అరిషడ్వర్గాలను జయించింది. ఇంద్రియాలను నిగ్రహించింది. సిద్ధి నొందినది.

నేటికి సుమారు 8 సంవత్సరాల నుండి ఆ తల్లికి ఆహారపానీయాలు లేవు. మలమూత్ర విసర్జనలు లేవు. యోగామృతమే ఆమె ఆహారం. దిగంబరి. కృశీభూత శరీర. అయినా బ్రహ్మతేజస్సులో, చందనపరిమళంతో ఆమె దివ్య స్వరూపం సాక్షాత్కరిస్తుంది. ఎట్టి అజ్ఞానియైనా, మరొక పాషండుడైనా ఆమెను నియ దివ్యసందర్శనం చేసినంతనే తన అహంకార మమకారాలను, అజ్ఞాన తిమిరాన్ని పరిత్యజించి ఆ దివ్యాత్మ మార్గిల్లి భక్తి ప్రపత్తులతో దివ్యాశీర్వాదాలు పట్టవలసిందే.

క్షేత్రములో ప్రతిశుక్రవారం, ప్రతి ఏకాదశి పర్వదినం. స్త్రీలు, బాలురు, వృద్ధులు, మహాభక్తులు ఎంతోమంది ఆయాదినములలో వెళ్ళి ఆ పుణ్యస్థల దర్శనం చేసుకొని మంగళప్రదమైన విభూతిని స్వీకరించి భవాని దర్శనమైనట్లు సంతృప్తితో భవనాలకు తిరిగి వస్తూవుంటారు. ఇంకను అధివ్యాధులకు లోనైనవారు, సంతానహీనులైనవారు, సంసారబాధలచే నిరంతరం శమమత మయ్యేవారు ఎంతోమంది ఆ మహాయోగిని దివ్యదర్శనం చేసుకొని ఆ ధన్యాత్మ అనంతమహత్తుచే కృతార్థులై పుణ్యం గట్టుకొంటున్నారు. ఆమె మహిమలు, అనంతములు, ఆమెలీలలు, నిరుపమానములు.

నేడు పెనుమత్స ఒక పుణ్యతీర్థమైంది. ఒక మహాయాత్రాస్థలమైంది. ఆ ప్రాంతం పుణ్యతపోభూమియై వర్ధిల్లింది. ఇనుకవేసినా రాలని ఆశేషజనంతో ఎప్పుడుచూచినా కిటకిటలాడిపోతూ భక్తిపారవశ్యంతో తన్మయత్వం చెందుతూ ఉంటుంది.

ఆ మహాయోగిని, ఆ పుణ్యాత్మ ఫాల్గుణ శుద్ధ పూర్ణిమనాడు ఒకరోజు మాత్రము (ర-3-1958) తన జ్యోతిర్మిలయము నుండి బయటకు వచ్చి ప్రజలకు దర్శనం ఇస్తుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆ మహా దివ్యదర్శనం చేసుకోండి.

7 వ వారం
ఆంధ్ర దేశమంతటా
అరుణా ఫిలిమ్స్ వారి
బొమ్మలపెళ్ళి
డైరెక్షన్: R.M.కృష్ణస్వామి
PARTHAN.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd, by S. Radha Krishna, at The Andhra Patrika Press. 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.